RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 29.02.2024 | సంపుటి : 10 సంచిక : 230 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ఓఆర్ఆర్ టోల్ టెండర్ల అవినీతిపై సర్కారు సీరియస్

సీబీఐ లేదా సమాన దర్యాప్తు సంస్థలతో చర్చించాలని నిర్ణయం

రీజినల్ రింగ్ రోడ్డు, ఔటర్‌లను కలిపేలా రేడియల్ రోడ్స్

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి): ఔటర్ రింగ్ రోడ్డు టోల్ టెండ ర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపా లని సీ ఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ విషయంలో ఎక్కువ ఆలస్యం చేయకుండా.. వీలైనంత వెంటనే పూర్తి వివరాలు సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలికి సూచించారు. సీబీఐ లేదా అదే స్థాయి దర్యాప్తు సంస్థకు రిపోర్ట్ ఇవ్వాలని సీఎం నిర్ణయిం చారు. బా ధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని యోచిస్తు న్నట్టు తెలిసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవా రం సచివా లయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవల ప్మెంట్‌పై హెచ్ఎండీఏ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, అభివృద్ధికి ప్రణా ళికలు రూపొందించాలని సీఎం సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండిఎ పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. వీటికి కు అనుసం ధానంగా.. రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. మాస్టర్ ప్లాన్-2050కి అనుగు ణంగా.. విజన్ డాక్యుమెంట్‌ను రూపొం దించాలని తెలిపారు. ఇదే సమయంలో.. అవుటర్ రింగ్

మిగతా 2లో..

బుధవారం సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్‌పై హెచ్ఎండీఏ అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో సీఎస్ శాంతికుమారి

మేడిగడ్డ చూసి రండి ప్రజలకు క్షమాపణలు చెప్పండి

ప్రాజెక్టు సందర్శనకు కేసీఆర్ కూడా వెళ్లాలి

కాళేశ్వరం రూపంలో రాష్ట్రంపై మోయలేని భారం మోపారు : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి):ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ సర్కారు భారీగా అవినీతికి పాల్పడిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. స్వతంత్ర భారతంలో ఇంత భారీ అవినీతి గతంలో ఎన్నడూ జరగలేదని దుయ్యబట్టారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ సర్కారు అవినీతిని కాగ్ ఎండగట్టిందని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిట ీ(ఎన్డీఎస్ఏ) కూడా వివరించిందన్నారు. బీఆర్ఎస్ నేతల మేడిగడ్డ పర్యటనను స్వాగతిస్తున్నామన్నారు. ఇంత భారీగా అవినీతి చేసి కూడా మేడిగడ్డ వెళ్తామంటున్నారని, బీఆర్ఎస్ నేతల పర్యటనకు సహకరించాలని అధికారులను ఆదేశించామని మంత్రి పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల తీరు ఉల్టా చోర్ సామెతను గుర్తు చేస్తోంది. కమీషన్ల కోసమే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కట్టాలని నిపుణుల కమిటీ గతంలో సూచించింది. కాళేశ్వరం పూర్తి చేయడానికి రూ.1.47 లక్షల కోట్లు కావాలని, మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టవద్దని నిపుణుల కమిటీ సూచించిందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.మేడిగడ్డ ఆనకట్ట పూర్తి కాకుండానే పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇచ్చారని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. "కాఫర్ డ్యాం తొలగించలేదు, అయినప్పటికీ డబ్బులు చెల్లించారు. నిర్మాణ సమయంలో ఎంత కాంక్రీట్ వాడాలి, ఏ సైజ్ బ్లాకులు వాడాలని కేసీఆర్ స్వయంగా చెప్పినట్లు మినట్స్‌లో స్పష్టం గా ఉంది. విజిలెన్స్ నివేదిక తర్వాత అన్ని విషయాలు బయట పెడతాం. ఎన్‌డీఎస్ఏ ఏమి చెబితే అది చేస్తాం. ఎల్ అండ్ టీ ఖర్చుతోనే మరమ్మత్తు లు చేయాలని నేను గతంలోనే వారికి స్పష్టంగా చెప్పాను. చట్ట ప్రకారమే మేము వెళ్తాం, ఎవరిపైనా మాకు ప్రతీకారం లేదు, అవసరం లేదు. నీటిపారుదల శాఖను పునర్వ్యవస్థీకరణ చేస్తాం. ఎస్సారెస్పీ రెండో దశ స్థిరీకరణ చేశామని బీఆర్ఎస్ చెప్పడం

మిగతా 2లో..

మోడీ తెలంగాణ పర్యటన ఖరారు

4,5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డిల్లో సభలు

హైదరాబాద్(జనంసాక్షి):ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు అయ్యింది. రెండ్రోజుల పాటు ఇక్కడ పర్యటిస్తారు. ఈ మేరకు

మిగతా 10లో..

ఐదుగురు ఐఏఎస్‌ల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో ఐదుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత ్తర్వులు జారీ చేసింది. మెదక్ కలెక్టర్‌గా రాహుల్ రాజ్,

మిగతా 2లో..

ఝార్ఖండ్‌లో ఘోర ప్రమాదం

ట్రాక్ దాటుతున్న వారిపైకి దూసుకెళ్లిన రైలు

ఇద్దరు దుర్మరణం.. పలువురికి తీవ్రగాయాలు

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

రాంచీ(జనంసాక్షి): ఝార్ఖండ్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. రైల్వే ట్రాక్ దాటుతున్న వ్యక్తులను విద్యాసాగర్-కసితార్ మధ్య ప్రయాణిస్తున్న అంగా ఎక్స్‌ప్రెస్ రైలు (12254) ఢీకొట్టింది.ఈ దుర్ఘటనలో ఇద్దరి మృతదేహాలను గుర్తించినట్లు అధికారులు వెల్ల డించారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. మృ తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు జంతారా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తెలిపారు. జార్ఖండ్ రాజధాని రాంచీకి 140 కిలోమీటర్ల దూరంలో కల్జారియా సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. అప్రమత్తమైన సిబ్బంది ఘటనాస్థలానికి వైద్య బృందాలను, అంబు లెన్స్‌లను తరలించారు. ఘటనా స్థపంలో సహాయక చర్యలు చేపట్టారు.

'కాళేశ్వరం'ను కాపాడుకుందాం

బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

సిరిసిల్ల(జనంసాక్షి):కాళేశ్వరం ప్రాజె క్ట్ పై కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను తి ప్పికొట్టాలని మాజీమంత్రి, బీఆరెస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీయార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జి ల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కాళే శ్వరం ప్రాజెక్ట్ వాస్తవస్తావాలపై రూపొం దించిన కరపత్రాన్ని సిరిసిల్లలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపీ ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్ ను కూల్చే కుట్ర పన్నుతోందని ఆరోపిం చారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లం ర్లను తొలగించి మరమ్మత్తులు చేసి ప్రాజెక్ట్ ను పునరుద్ధరణ చేపట్టాల్సిన ప్రభుత్వం అసత్య ఆరోపణలతో

మిగతా 2లో..

రాష్ట్రంలోనే మెండుగా ఉపాధి అవకాశాలు

విదేశీబాట పట్టి ఇబ్బందులు పడొద్దు

గల్ఫ్ బాధితులకు కేటీఆర్ పరామర్శ

సిరిసిల్ల(జనంసాక్షి):ఏళ్లపాటు దు బాయ్ జైళ్లలో శిక్ష అనుభవించి వి డుదలై స్వస్థలాలకు చేరిన రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరు గ్రామస్థులు

మిగతా 2లో..

త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): పదవులు, అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులే చరిత్రలో నిలిచిపోతా యని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను క్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీల తోపాటు ఇతర హామీలను కూడా నెరవేరుస్తామన్నారు. అలాగే త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు పం పిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ధరణిలో సవరణలు చేసి ఎలాంటి సమస్యలు లేకుండా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఖమ్మంలోని పాలేరు నియో జకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్తో కలిసి లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి/షాదీముబారక్ చెక్కులను తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఆ తర్వాత మ హమ్మదాపురంలో రూ.5 కోట్లతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్

మిగతా 10లో..

గాజాలో ఆకలికేకలు

ఆహారం కోసం సరఫరా ట్రక్కులపై ప్రజల దాడులు

రఫా(జనంసాక్షి):ఇజ్రాయెల్- హమా స్ యుద్ధం కారణంగా గాజాలో పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి. అక్కడి ప్రజ లు ఆహారం కోసం సహాయక సామగ్రిని తరలిస్తున్న ఐక్యరాజ్యసమితి ట్రక్కులపై దా డులకు పాల్పడుతున్నట్లు సిబ్బంది తెలి పారు. గాజాలో సుమారు 2.3 మిలియన్ల మంది ప్రజలు తీవ్ర ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు యూన్ తరపున మానవతా సాయం అందిస్తున్న అధికారి ఒకరు వెల్లడించారు. ఉత్తర గాజాలో రెండేళ్ల వయసు పిల్లల్లో ప్రతీ ఆరుగురిలో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారనితెలిపారు."ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా గాజాలో పిల్లలను పోష కాహార లోపం వెంటాడుతోంది. ముఖ్యంగా

మిగతా 2లో..

ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

చెన్నై(జనంసాక్షి): తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో ఇస్రో లాంచ్ ప్యాడ్ కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారంనాడు శంకుస్థాపన చేశా రు. అయితే, అనూహ్యంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం కోసం డీఎంకే ప్రభుత్వం ఇచ్చిన 'ఇస్రో' యాడ్ తీవ్ర దుమారం రేపింది. ప్రధాని మోదీ సహా, బీజేపీ నేతలు డీఎంకేను తప్పుపట్టగా, తూత్తుకుడి ఎంపీ కనిమొళి సొంత పార్టీని సమర్థించారు.ఇస్రో సెకెండ్ ల్యాంచ్ ప్యాడ్ శంకుస్థాపన సందర్భంగా తమిళనాడు పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్థానిక పత్రికలకు ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి మోదీ, తమిళనాడు సీఎం స్టాలిన్, ఇతర డీఎంకే నేతలతో పాటు చైనా జాతీయ జెండాతో ఉన్న రాకెట్ కనిపించడంతో దుమారం రేగింది. దీనిపై బీజేపీ చీఫ్ అన్నామలై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే

మిగతా 2లో..

భూ కబ్జాలు, నకిలీ డాక్యుమెంట్ల తయారీ

ముగ్గురు బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ హవా..

10 స్థానాలు కైవసం చేసుకున్న కాషాయపార్టీ

కాంగ్రెస్‌కు 3, సమాజ్ వాదిపార్టీకి 2 స్థానాలు

క్రాస్ ఓటింగ్‌తో ఖంగుతిన్న ప్రతిపక్షాలు

కర్నాటక విధానసౌధలో పాక్ అనుకూల నినాదాలు

నిజమని తేలితే చర్యలు: సిఎం సిద్దరామయ్య

కవిత కేసు విచారణ 13కు వాయిదా

మరోసారి తెరపైకి మైనింగ్ కేసు..

అఖిలేశ్ యాదవ్‌కు సీబీఐ నోటీసులు

బీజెపీలోకి ఇద్దరు ఎంపీలు

కాషాయ కండువా కప్పుకోనున్న

పోతుగంటి రాములు, బీబీపాటిల్

పై వార్తలు 2లో

ఎంతటివారైనా ఈడీ ముందు హాజరుకావాల్సిందే:సుప్రీం

కీలక ఆదేశాలు జారీచేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి):మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సమన్లు పొందిన వ్యక్తులు కొన సాగుతున్న దర్యాప్తుకు సహకరించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు హాజరుకావాల్సిందేనని సుప్రీంకోర్టు మంగళ వారం పేర్కొంది. తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలపై ఆరోఅ ణలను ఎదుర్కొంటున్న కలెక్టర్లను ఈడీ నుం చి కాపాడటానికి చేసిన ప్రయత్నాన్ని సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేసిన సుప్రీం కోర్టు.. "సమన్‌లను గౌరవించడం, ప్రతిస్పం దించడం అవసరం" అని పేర్కొంది. అక్రమ ఇసుక తవ్వకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న కలెక్టర్లను విచారణ చేయకుండా ఈడీని నిషేధించింది మద్రాస్

మిగతా 2లో..

భాజపా కుట్రలు ఫలించవు

ఐదేళ్లు వరకూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుంది

రాజీనామా వార్తలపై హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు

శిమ్లా(జనంసాక్షి): రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్‌తో హిమాచల్ ప్రదేశ్‌లో ఆ పార్టీ అభ్యర్థి ఓటమి నేపథ్యంలో తలెత్తిన రాజకీయ సంక్షోభంపై ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు స్పందించారు.భాజపా చేస్తోన్న ఏ కుట్రలూ ఫలించవని.. ఐదేళ్లు పూర్తయ్యేవరకు రాష్ట్రంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

మిగతా 2లో..

JANAMSAKSHI DAILY

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
29.02.2024

భూ కబ్జాలు, నకిలీ డాక్యుమెంట్ల తయారీ

భూ కబ్జాలు, నకిలీ డాక్యుమెంట్ల తయారీ ముగ్గురు బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి) : తాజాగా బుధవారం భూ కబ్జాలు, నకిలీ డాక్యుమెంట్ల తయారీకి పాల్పడ్డ మరో ముగ్గురు బీఆర్ఎస్ నాయకులను ఎకనామిక్స్ అఫెన్సెస్ వింగ్ (ఈఓడబ్ల్యూ) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కిసాన్ నగర్ కు చెందిన కార్పొరేటర్ ఎడ్ల సరిత భర్త అశోక్, తీగలగుట్టపల్లికి చెందిన కార్పొరేటర్ తుల రాజేశ్వరి భర్త తుల బాలయ్య, కార్పొరేటర్ కాశెట్టి లావణ్య భర్త శ్రీనివాస్ లను పోలీసులు అరెస్టు చేసి విచారణ చేపడుతున్నారు. అరెపల్లి రెవెన్యూ గ్రామంలోని తీగలగుట్టపల్లి గ్రామం పంచాయితీ పరిధిలో సర్వేనెం. 240/ఏ లో డాక్యుమెంటు నెం.2657/96 వివిధ ప్రాంతా లకు చెందిన 27 మంది మూల అరుణాదేవి భర్త ప్రభాకర్ రెడ్డి ద్వారా ఒక్కొక్కరూ 200 గజాలు కొనుగోలు చేసి నివాసం వుంటు న్నారు. కార్పొరేటర్ ఎడ్ల సరిత భర్త అశోక్, తీగలగుట్టపల్లికి చెందిన కార్పొరేటర్ తుల రాజేశ్వరి భర్త తుల బాలయ్య, కార్పొరేటర్ కాశెట్టి లావణ్య భర్త శ్రీనివాస్ లకు వీరి భూమి పై కన్ను పడింది, ఒక్కో ప్లాటుకు రూ.3లక్షలు ఇవ్వాలని బెదింపులకు గురిచేశారు. ఇది ఒకటే కాకుండా మరి కొంతమందిని బెదిరింపులకు గురి చేస్తూ కబ్జాలకు పాల్పడినట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిని అరెస్టు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.

రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ హవా..

- 10 స్థానాలు కైవసం

- కాంగ్రెస్‌కు 3, సమాజ్ వాదిపార్టీకి 2 స్థానాలు

- క్రాస్ ఓటింగ్‌తో ఖంగుతిన్న ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశవ్యాప్తంగా 15 స్థానాలకు మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ 10 స్థానాలను కైవసం చేసుకుంది. మిగిలిన ఐదింటిలో కాంగ్రెస్‌కు 3, సమాజ్ వాదిపార్టీకి 2 స్థానాలు లభించాయి. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగి ఫలితాలు తారుమారు అయ్యాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్ కౌంటింగ్ ప్రక్రియలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇక్కడి ఫలితం టై కావడంతో ఎన్నికల అధికారులు డ్రా తీశారు. ఈ డ్రాలో బీజేపీ అభ్యర్థిని విజయం వరించడంతో కాంగ్రెస్ ఖంగుతింది. ఈ ఓటమి ఆపార్టీ అధికార పీఠానికి ఎసరు పెట్టే అవకాశం లేకపోలేదు. ఇక యూపీలో 10 స్థానాలకుగాను 8 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగా సమాజ్ వాదీ పార్టీ 2 స్థానాలలో విజయం సాధించింది. ఇక్కడ కూడా క్రాస్ ఓటింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. కర్ణాటక మినహా, యూపీ, హిమాచల్‌ప్రదేశ్‌లలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పెద్దెత్తున జరిగింది. బీజేపీ ఎత్తుగడల ముందు సమాజ్‌వాదిపార్టీ,కాంగ్రెస్‌లు బోల్తా పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేసిందన్న ఓటమి పాలైన పార్టీలు దుమ్మెత్తిపోశాయి. సీఆర్పీఎఫ్ బలగాలతో తమ శాసన సభ్యులను బీజేపీ కిడ్నాప్ చేసి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిందని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు చేసిన ఆరోపణలతో క్రాస్ ఓటింగ్ ఏస్థాయిలో జరిగిందో అర్థమవుతోంది. పాలకపక్షమైన కాంగ్రెస్‌కు శాసనసభలో కావాల్సినంత బలమున్నప్పటికీ నిన్న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ చేశారు. వీరితో పాటు మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బీజేపీకి తోడుకావడంతో ఆ పార్టీ అభ్యర్థి గెలుపు సాధ్యమైంది. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్‌లకు చెరో 34 ఓట్లు రావడంతో డ్రా తీశారు. ఈ డ్రాలో బీజేపీ అభ్యర్థి హర్ష మహాజన్ విజయం సాధించడంతో ఉత్కంఠకు తెరపడింది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిపాలవ్వడంతో ఆ పార్టీపై రేపు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైనందున హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖవిందర్ సింగ్ సుఖు తక్షణం రాజీనామా చేయాలని మాజీ సీఎం, బీజేపీ నేత జైరాం ఠాకూర్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెజారిటీ కోల్పోయిందని ఆయన అన్నారు. తమపార్టీ బలం 25కు పెరిగిందని ఠాకూర్ ఈసందర్భంగా వెల్లడించారు.కాంగ్రెస్ పరాజయానికి సీఎం సుఖు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. ఇదిలావుండగా, కాంగ్రెస్ ఓటమితో బలంపుంజుకున్న బీజేపీ రేపు శాసనసభలో అవిశ్వాస తీర్మానం పెట్టే యోచనలో ఉంది. అదే జరిగితే కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాలలో ఒకదాన్ని కోల్పోయే పరిస్థితి దాపురించవచ్చు. మరికొద్ది నెలల్లో 56 మంది రాజ్యసభ సభ్యుల స్థానాలు ఖాళీ అవుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం వాటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో 41 స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 15 స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరిగాయి.కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ మూడు రాష్ట్రాలకు సంబంధించి జరిగిన ఈ ఎన్నికల్లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు పోలింగ్ పూర్తి కాగా, 5గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభించారు. కర్ణాటకలో తొలి ఫలితాలు వెల్లడయ్యాయి.అక్కడ కాంగ్రెస్ మూడు స్థానాల్లో విజయం సాధించగా, బీజేపీ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇక్కడ బీజేపీ పాచికలు పారలేదని, ప్రజాస్వామ్యమే గెలిచిందని కాంగ్రెస్ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎన్నికల ఫలితాల అనంతరం వ్యాఖ్యానించారు.

కార్చిచ్చుల్లో చిక్కుకొన్న టెక్సాస్

టెక్సాస్(జనంసాక్షి): అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం కార్చిచ్చుల్లో చిక్కుకొంది. ఎండిన గడ్డికి గాలి తోడవ్వటంతో మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. నివాసితులను ఖాళీ చేయమని అధికారులు ఆదేశించారు. టెక్సాస్ ఫారెస్ట్ సర్వీస్ ప్రకారం స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం మంటలు వ్యాపించాయి. ఈ మంటలు దాదాపు 200,000 ఎకరాలకు విస్ఫోటనం చెందాయి. తీవ్రమైన గాలులు, ఉష్ణోగ్రత, ఎండు గడ్డి ఈ మంటలకు ఆజ్యం పోశాయి. హెంఫిల్, రాబర్ట్స్ కౌంటీలలోని కొన్ని ప్రాంతాలలో మంటలు జనావాస ప్రాంతాలను ఆక్రమించాయి. దీంతో మంగళవారం మధ్యాహ్నం ప్రజలను అక్కడి నుంచి తరలించాలని ఆదేశించారు. గాలి దిశలు మారడంతో మంటలు కొత్త దిశలలో వ్యాపిస్తున్నాయి. దీంతో 11 మిలియన్ల మంది ప్రజలకు మంగళవారం రెడ్ ఫ్లాగ్ హెచ్చరికలు జారీ చేశారు. టెక్సాస్, ఓక్లహోమా అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులకు కేంద్రబిందువుగా మారాయి. ఫారెస్ట్ సర్వీస్ అధికారుల ప్రకారం.. దాదాపు 2,00,000 ఎకరాలు అంటే 780 కి.మీ అగ్నికి ఆహుతైపోయింది. చలి తీవ్రత నేపథ్యంలో బుధవారం మంటలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు.

వంగరలో బండి కాన్వాయ్‌పై దాడి

కోడిగుడ్లతో దాడి చేసిన దుండగులు

పివి స్వగ్రామంలోనే ఇంతదారుణం అని బండి విమర్శ

పివికి భారతరత్న ఇచ్చి మోడీ గౌరవించారని వెల్లడి

హన్మకొండ(జనంసాక్షి):భాజపా ఎంపీ బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరిగింది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో బుధవారం చోటుచేసుకుంది. ప్రజాహిత యాత్రలో భాగంగా సంజయ్ అక్కడ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో వంగరలో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఇంటిని సందర్శించారు. అనంతరం ముల్కనూర్ బయల్దేరుతుండగా ఇద్దరు వ్యక్తులు కోడిగుడ్లు విసరడంతో అవి కాన్వాయ్‌లోని మీడియా వాహనంపై పడ్డాయి. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని భాజపా నేతలు ఆరోపించారు. పోలీసులకు ముందే సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు.

ఓఆర్ఆర్ టోల్ టెండర్ల అవినీతిపై సర్కారు సీరియస్

రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు రేడియల్ రోడ్లకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ - 2050కి అనుగుణంగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాలను ఓ యూనిట్ గా తీసుకుని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని.. రీజనల్ రింగ్ రోడ్డు పరిధి లోపల ఉన్న ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకు రావాలని చెప్పారు. హైదరాబాద్ ఈస్ట్ - వెస్ట్ అనే తారతమ్యాలు లేకుండా నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. కాగా, తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో వెల్లడించారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనువైన ప్రాంతమని.. ప్రపంచంతో పోటీ పడుతోందని చెప్పారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రీజనల్ రింగ్ రోడ్డును త్వరలోనే తీసుకు వస్తామని పేర్కొన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైల్ సదుపాయం కూడా కల్పిస్తామని అన్నారు. త్వరలో విజన్ - 2050 దిశగా తాము ముందుకు వెళుతున్నామని.. అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మహానగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ఇలా 3 భాగాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని వివరించారు.

రాష్ట్రంలోనే మెండుగా ఉపాధి అవకాశాలు

శివరాత్రి మల్లేశం, శివరాత్రి రవిల కుటుంబాలను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరామర్శించారు. గల్ఫ్ బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మట్లాడారు. లక్షల కుటుంబాలు రాష్ట్రం నుంచి వలస వెళ్లి గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్నారని, తెలంగాణలో అపార అవకాశాలు ఉండగా విదేశీ బాట పట్టి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు 18 సంవత్సరాల జైలు శిక్ష అనుభవించిన బాధితులే ఉదాహరణ అని అన్నారు.సిరిసిల్ల స్థానికుల ద్వారా జైల్లో శిక్ష అనుభవిస్తున్న విషయాన్ని తెలుసుకుని ఆ సమయంలో అధికారంలో లేకున్నా, నేపాల్ వరకు వెళ్లి 15 లక్షల రూపాయలు అందించామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ గుర్తు చేశారు. కానీ దుబాయ్ చట్టాల్లో మార్పుల వల్ల అప్పుడు వీరి విడుదల సాధ్యం కాలేదన్నారు. ఇంకా ఏడేళ్ల శిక్షాకాలం ఉన్నప్పటికీ అక్కడి ప్రభుత్వం ప్రస్తుతం విడుదల చేయడం సంతోషదాయకమని తెలిపారు. వీరికి తన వంతుగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. గల్ఫ్ బాధితుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్? సూచించారు. వివిధ రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలస వచ్చి చాలా మంది ఇక్కడ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని, రాష్ట్రంలోని యువకులు గల్ఫ్ బాట పట్టవద్దని, వెళ్లేవారు ఇక్కడే ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని సంతోషంగా ఉండాలని కేటీఆర్ అన్నారు.దశాబ్దాలుగా ఇక్కడి నుంచి లక్షల సంఖ్యలో సోదరులు తమ భార్య, పిల్లలను విడిచిపెట్టి గల్ఫ్ దేశాల్లో, ఆ ఏడారిలో మెరు గైన అవకాశాలు వెతుక్కుంటూ అక్కడ పని చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా, ముఖ్యంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇవాళ తెలంగాణలో వ్యవసాయం, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. ఆ క్రమంలో అక్కడ ఇబ్బందుల పడుతున్న సోదరులకు, ఇవాళ సిరిసిల్ల గల్ఫ్‌బాధితులే గొప్ప ఉదాహరణ అని అన్నారుకాగా మరోవైపు ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకు మేడిగడ్డ బ్యారేజీకు వెళ్తామని ఈ నెల 27న తెలంగాణ భవన్‌లో కేటీఆర్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు చూపెడతామని చెప్పారు. మార్చి 1వ తేదీ నుంచి బీఆర్ఎస్ చలో మేడిగడ్డ కార్యక్రమం ఉంటుందని,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తొలి రోజు కాళేశ్వరం వెళ్తామని, విడతల వారీగా ప్రాజెక్టును సమగ్రంగా సందర్శిస్తామని తెలిపారు.'

'కాళేశ్వరం'ను కాపాడుకుందాం

బీఆరెస్‌ను బదనామ్ చేసే కుట్ర పన్నుతోందాన్నారు. ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రాజెక్ట్ గా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్ట్ లో ఏర్పడిన చిన్న చిన్న సాంకేతిక లోపాలను భూతద్దాంలో చూపిస్తూ ప్రాజెక్ట్ ప్రతిష్టను మంటగలుపుతోందని విమర్శించారు. రైతుల నోట్లో మట్టిగొట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై నిజానిజాలను ప్రజలకు వివరించేందుకు మార్చి ఒకటిన చలో కాళేశ్వరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మంథని బీఆరెస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పెద్దపల్లి జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై వాస్తావస్తావాలను వివరిస్తూ రూపొందించిన ఈ కరపత్రాన్ని చదివితే పూర్తిగా అవగతమవుతుందని తెలిపారు.సిరిసిల్ల జిల్లాపరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ - రాఘవరెడ్డి, సిరిసిల్లా జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆరెస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,బీఆరెస్ రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, టౌన్ ప్రెసిడెంట్ కాపురవేన భాస్కర్, కాట అనిల్ తదితరులు ఉన్నారు.

ఎంతటివారైనా ఈడీ ముందు హాజరుకావాల్సిందే

హైకోర్టు. దీంతో ఆ ఉత్తర్వులను తోసిపుచ్చిన అత్యున్నత న్యాయస్థానం కలెక్టర్లుఈడీ నిర్దేశించిన తేదీలలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. "పీఎంఎల్ఎలోని సెక్షన్ 50 కింద ఈడీ సమన్లు జారీ చేసింది. చట్టం, ఈడీ విచారణ లేదా విచారణ సమయంలో వారి హాజరు అవసరమని భావిస్తే, సంబంధిత అధికారి ఎవరైనా.. ఆ వ్యక్తిని పిలిపించే అధికారం ఉందని స్పష్టంగా తెలియజేస్తుంది. జిల్లా కలెక్టర్లు, సమన్లు జారీ చేయబడిన వ్యక్తులు ఈ సమన్‌లను గౌరవించడం, వాటికి ప్రతిస్పందించడం తప్పనిసరి" అని న్యాయమూర్తులు బేలా ఎం త్రివేది, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఈడి వంటి ఫెడరల్ ఏజెన్సీల సహాయంతో రాజకీయ ప్రత్యర్థులను కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతృత్వంలోని రాష్ట్రాలు ఆరోపిస్తున్న తరుణంలో కోర్టు ఈ ఆదేశం ఇవ్వడం గమనార్హం. సోమవారం, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించడానికి ఏడవ సారి ఈడీ సమన్లను దాటవేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఒక ప్రకటనలో, ఈ విషయం సబ్ జుడీస్ అయినందున కేజ్రీవాల్ ఈడీ ముందు హాజరుకావడం లేదని పేర్కొంది. సమన్లను ధిక్కరించినందుకు కేజ్రీవాల్‌పై ఈడీ ఢిల్లీ కోర్టులో ఫిర్యాదు చేసింది. కేసు విచారణ జరిగే మార్చి 16 వరకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకాకుండా కేజ్రీవాల్‌కు కోర్టు మినహాయింపు ఇచ్చింది.

తెలంగాణలో ఐదుగురు ఐపిఎస్‌ల బదిలీ

ఆదిలాబాద్ కలెక్టర్‌గా రాజర్షి, కుమురంభీమ్ ఆసిఫాబాద్ కలెక్టర్‌గా స్నేహ శబరీశ్, హైదరాబాద్ అదనపు కలెక్టర్‌గా హేమంత కేశవ పాటిల్‌ను బదిలీ చేసింది.జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బి.హెచ్.సహదేవ్‌రావును నియమించింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 32 డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పర్సా రాంబాబు హనుమకొండ అదనపు కలెక్టర్‌గా ఎ.వెంక ట్‌రెడ్డి సూర్యాపేట అదనపు కలెక్టర్‌గా బీఎస్ లత ములుగు అదనపు కలెక్టర్‌గా సీహెచ్ మహేందర్ భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్‌గా డి.వేణుగో పాల్ బదిలీ

మేడిగడ్డ చూసి రండి ప్రజలకు క్షమాపణలు చెప్పండి

పూర్తిగా అబద్ధం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను కర్ణాటక వెళ్లి వేసవి తాగునీటి అవసరాల కోసం నీరు విడుదల చేయాలని కోరతామని" మంత్రి ఉత్తమ్ తెలిపారు.కాళేశ్వరంపై రూపాయి పెట్టుబడి పెడితే 52 పైసలే వస్తుందని కాగ్ చెప్పింది. ప్రాజెక్టు లాభదాయకత కాకపోయినా కమీషన్ల కోసమే కట్టారు. కాళేశ్వరం రూపంలో రాష్ట్రంపై మోయలేని భారం మోపారు. ప్రాజెక్టుపై బీఆర్ఎస్ సలహాలు హాస్యాస్పదం. ప్రాజెక్టులను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అప్పగించాలని నిర్ణయించాం అని తెలిపారు.

గాజాలో ఆకలికేకలు

ఉత్తర గాజాలో పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. అత్యవసర సహాయం కింద పంపిన పది ట్రక్కుల్లో కొన్నింటిపై ఆహారం కోసం దాడులు జరిగాయి. తనిఖీల పేరుతో మరో రెండు రోజులు ఆలస్యంగా వాటి గమ్యస్థానాలకు చేరాయి. అక్కడి వారి ఆకలి బాధ మా సిబ్బందిని తీవ్ర ఆందోళనకు, నిరాశకు గురి చేసింది. ప్రజావ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నం కావడంతో ఆహార పంపిణీ సవాలుగా మారింది" అని ప్రపంచ ఆహార కార్యక్రమం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్ల్ స్కౌ తెలిపారు. మరోవైపు హమాస్ చేతిలో బందీలుగా ఉన్నవారిని విడిపించాలని ఇజ్రాయెల్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. వారిని విడుదల చేయాలని కోరుతూ బందీల కుటుంబసభ్యులు దక్షిణ ఇజ్రాయెల్ నుంచి జెరూసలేం వరకు నాలుగు రోజుల పాదయాత్ర చేపట్టారు. ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం ఖతార్ వేదికగా చర్చలు జరుగుతున్నాయి. త్వరలో మిగిలినవారు విడుదల అయ్యేందుకు ఇరువర్గాలు ఒప్పందం చేసుకునే అవకాశం ఉందని అమెరికా తెలిపింది.

ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

నిబద్ధత, దేశ సౌరభౌమత్వం విస్మరణను ఇది తలపిస్తోందని, గత తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు డీఎంకే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం అధికార డీఎంకేపై నిప్పులు చెరిగారు. డీఎంకే పనిచేయకపోవడమే కాకుండా తప్పుడు క్రెడిట్ ఆపాదించుకుంటోందని, కేంద్రం పథకాలపై వాళ్ల స్టిక్కర్లు అంటించుకున్నారని, ఇస్రో లాంచ్‌ప్యాడ్‌పై చైనా స్టిక్కర్ అంటించి క్రెడిట్ వారికి ఆపాదిస్తున్నారని విమర్శించారు. అంతరిక్ష రంగంలో భారతదేశ ప్రగతిని అంగీకరించేందుకు వాళ్లు (డీఎంకే) సిద్ధంగా లేదన్నారు. అంతరిక్ష రంగంలో భారత విజయాలను ప్రపంచానికి చాటేందుకు ఇష్టపడటం లేదని, మన శాస్త్రవేత్తలను, మన అంతరిక్ష కేంద్రాన్ని కూడా విమర్శిస్తున్నారని తప్పుపట్టారు. వాళ్లు చేసిన తప్పుదాలకు శిక్ష విధించే సరైన సమయం ఇదేనని అన్నారు. చైనా రాకెట్ యాడ్‌పై మోదీ వ్యాఖ్యలను డీఎంకే ఎంపీ కె.కనిమొళి తిప్పికొట్టారు. యాడ్ ఫోటోలో ఆర్ట్ వర్క్ చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలిదని అన్నారు. చైనాను శత్రుదేశంగా భారత్ ప్రకటించినట్టు తాను అనుకోవడం లేదని చెప్పారు. 'మన ప్రధాని చైనా ప్రధానిని ఆహ్వానించాను. కలిసి మహాబలిపురం వెళ్లారు. నిజాన్ని ఒప్పుకోవడానికి మీరు (ప్రధాని) సిద్ధంగా లేనందునే సమస్యను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మీరు చేస్తున్నారు' అని కనిమొళి వ్యాఖ్యానించారు.

బీజేపీలో చేరనున్న ఇద్దరు ఎంపీలు

హైదరాబాద్(జనంసాక్షి): లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరగా తాజాగా ఇద్దరు ఎంపీలు బీజెపీలో చేరడానికి రెడీ అయ్యారు. నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ కాషాయ కండువా కప్పుకోనున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ గత కొద్ది రోజులుగా పార్టీపై అసంతృప్తిగా ఉన్నారు. పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న ఆయన తాజాగా కాషాయ కండువా కప్పుకోనున్నట్లు ప్రకటించారు. గురువారం బీజేపలో చేరనున్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ బీ ఫామ్ పై పోటీ చేసిన పోతుగంటి రాములు.. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిపై 1,89,748 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అటు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కూడా పార్టీ అధిష్టానంపై గర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన బీజేపీ గూటికి చేరనున్నట్లు సమాచారం. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన బీబీ పాటిల్ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావుపై 6,229 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

భాజపా కుట్రలు ఫలించవు

తాజా పరిస్థితులతో ఆయన సీఎం పదవికి రాజీనామా చేసినట్లు వచ్చిన వార్తలపైనా స్పందించారు. "కాంగ్రెస్ అధిష్ఠానం నన్నుగానీ, మరెవరినీ గానీ రాజీనామా చేయమని కోరలేదు. అలాంటిదేమీ జరగలేదు. ఇదంతా ఇక్కడి భాజపా నేతలు చేస్తున్న పనే. వారికి సొంత మనుషులపై నమ్మకం లేదు. సీఆర్‌పీఎఫ్, హరియాణా పోలీసుల్ని మోహరించారు. హెలికాప్టర్ కూడా వినియోగించారు" అన్నారు.హిమాచల్‌లో ఒక రాజ్యసభ స్థానానికి మంగళవారం ఎన్నిక జరగ్గా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ వల్ల అక్కడ భాజపా అభ్యర్థి విజయంతో కాంగ్రెస్‌కు తీవ్ర భంగపాటు ఎదురైంది. ఈనేపథ్యంలో నెలకొన్న పరిణామాలతో అక్కడ ప్రభుత్వం పతనమవుతుందంటూ ఊహాగానాలు చెలరేగడంపై సీఎం సుఖు మాట్లాడారు. "ఒక్క విషయం మాత్రం చెప్పదలచుకున్నా.. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు, ఎమ్మెల్యేలు మావెంటే ఉన్నారు.. ఐదేళ్ల పాటు మా ప్రభుత్వాన్ని కొనసాగించగలమని కచ్చితంగా చెప్పగలను" అని చెప్పారు. అయితే, ఈ పరిస్థితులు తలెత్తడంలో ఆపరేషన్ కమలం పాత్రే ఎక్కువగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పుపై దాడిని తాము అనుమతించబోమన్నారు.

ప్రజాతీర్పును అణచివేసేందుకు ప్రయత్నాలు: ప్రియాంక

దిల్లీ: ధన బలం, కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగంతో ప్రజల తీర్పును తుంగలోకి తొక్కి, హిమాచల్ ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం సృష్టించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబావుటా ఎగురవేశారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితిపై ప్రియాంక స్పందించారు."హిమాచల్ ప్రదేశ్ ప్రజలు తమ ఓటుహక్కు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. కానీ, అధికార దుర్వినియోగంతో వారి తీర్పును అణచివేసేందుకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం యత్నిస్తోంది. 25 మంది ఎమ్మెల్యేలు ఉన్న పార్టీ.. 43మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్న ప్రభుత్వాన్ని

కాంగ్రెస్ రైతుల పక్షపాతి కాదు

● బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్

ఆర్మూర్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ రైతుల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మోడీని, నిజామాబాద్ లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజలు ప్రధాని మోడీ పట్ల చూపిస్తున్న ఆదరాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఏ మేరకు ప్రభావాన్ని చూపెట్టాలో శాసనసభ ఎన్నికలలో ప్రభావం కనబరచకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈసారి జరిగే లోక్ సభ ఎన్నికలలో బిజెపికి భారీ మెజార్టీ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ప్రజల ఆదరణ తగ్గుతుందన్నారు. రాబోయే రోజుల్లో నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాని మోడీ దేశంలో మూతపడ్డ 66 చక్కర ఫ్యాక్టరీలను తిరిగి ప్రారంభించారన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయక వివక్ష చూపడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేస్తారని చెప్పారు. కొడంగల్ కు నిధులు మంజూరు చేసినట్లు ఆర్మూర్ కు నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేసే దీక్షకు బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. గురువారం బోధన్ లో జరిగే ముగింపు సమావేశంలో కేంద్రమంత్రి నితీష్ గడ్కరి పాల్గొంటారని వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, యాత్ర ఇన్చార్జి రామనాథ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, నియోజకవర్గ కన్వీనర్ పాలెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

బెంగాళీ నామశూద్రులకు
ఎస్సీ హోదా ఇవ్వండి

● బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

● జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ కు వినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : బెంగాళీ నుంచి వలస వచ్చి స్థిరపడిన నామ శూద్రులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ ను కోరారు. బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం పలువురు బెంగాళీలతో కలిసి హైదరాబాద్ లోని జాతీయ ఎస్సీ కమీషన్ ప్రాంతీయ కార్యాలయం డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ 1971లో బంగ్లాదేశ్ నుండి బెంగాళీలు శరణార్థులుగా వచ్చి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని స్థిరపడిన వేలాది మంది నామశూద్ర కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో నామశూద్రులను ఎస్సీలుగా గుర్తించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా నామశూద్రులను ఎస్సీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ ను కోరారు.సుదీర్ఘకాలంగా బెంగాలీలు ఎస్సీ హోదా కోసం పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న చండాల కులస్తులనే నామశూద్రులుగా పిలుస్తున్నారని అన్నారు. గతంలో వీరికి ఎస్సీ కులంగా పరిగణించి ఎస్సీ హోదాలో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా నామ శూద్రులను ఎస్సీల్లో చెర్చేలా కమీషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

బీజేపీకి ఒంటరిగా 370 సీట్లు పక్కా

● తెలంగాణాలోని 17 సీట్లు బీజేపీకే..

● మూడోసారి మోడీనే ప్రధానమంత్రి

● భారతీయ జనతా పార్టీ ఉమెన్ పాలసీస్ రీసెర్చ్ ఇన్చార్జ్ కరుణా గోపాల్ వర్తకవి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయమని, వరుసగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని భారతీయ జనతా పార్టీ ఉమెన్ పాలసీస్ రీసెర్చ్ ఇన్చార్జ్ కరుణా గోపాల్ వర్తకవి తెలిపారు. బీజేపీకి ఒంటరిగా 370 సీట్లు వస్తాయన్నారు. ఎన్డీఏకు 400 లోక్‌సభ స్థానాలు దాటుతాయన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణాలో మొత్తం 17 సీట్లు గెలుస్తామన్నారు. మోడీకి గ్యారెంటీ – పీఎం విక్షిత్ భారత్ విజన్, ఇప్పటివరకు చేసిన అభివృద్ధి, రెండు లోక్‌సభ ఎన్నికలు జాతీయ ఆకాంక్షలతో నడిచే భిన్నమైన ఓటింగ్ విధానాన్ని అనుసరిసరించడం, బీఆర్ఎస్ పాత్ర సున్నాగా మారడం, కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్యే పోటీ ఉండటం, రాహుల్ వర్సెస్ మోదీ మధ్యనే పోటీ ఉంటుందన్నారు. బీజేపీకి చెందిన 17 మంది ఆశావహులు మోదీజీ ప్రభను ప్రతిబింబిస్తారని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలు 80 రోజులైనా నెరవేర్చలేదన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం చూసినట్లుగానే ఇటీవల ప్రకటించిన మరో రెండు హామీలు కూడా విఫలం కానున్నాయన్నారు. తమ సీనియర్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వీ క్రాస్ ఓటింగ్ కారణంగా హిమాచల్ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో ఓడిపోయారన్నారు. ఈ ప్రభావం కాంగ్రెస్పై ఉంటుందన్నారు. పదేళ్లలో మోదీ పనితీరు తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్‌ని తలపించిందన్నారు.

శ్వేతాప్రసాద్‌కు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : తెలంగాణకు చెందిన ప్రముఖ కర్ణాటక సంగీత కళాకారిణి శ్వేతాప్రసాద్‌కు ప్రతిష్టాత్మకమైన 2022 సంవత్సరానికి ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు లభించింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ 2022, 2023 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను మంగళవారం న్యూఢిల్లీలో ప్రకటించింది. సంగీత విభాగంలో తెలంగాణ నుండి శ్వేతాప్రసాద్‌కు కర్ణాటక మ్యూజిక్‌లో ఈ అవార్డు ప్రకటించారు. శ్వేతాప్రసాద్ ప్రపంచ వ్యాప్తంగా మూడు దశాబ్దాలుగా రెండు వేలకు పైగా గాత్ర ప్రదర్శలను నిర్వహించారు. అన్నమాచార్య కృతులు, త్యాగరాజ కీర్తనలకు సంబంధించి ఆమె పలు ప్రదర్శనలు ఇచ్చారు. కర్ణాటక గాత్ర కచేరీలే కాకుండా దేశ విదేశాలలో భరతనాట్యం, ఆంధ్రనాట్యం, కూచిపూడి విభాగాలలో ప్రముఖ నాట్యకళాకారులకు ఆమె గాత్ర సహకారం అందించడంతో పాటు పలు నృత్య ప్రదర్శనలకు స్వరకల్పన కూడా చేశారు. అమెరికా, చైనా మలేషియా, టర్కీ, సిరియా, వియత్నాం దేశాలలలో భారత సాంస్కృతిక మండలి తరపున పలు కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పెండింగ్ జీతాలను చెల్లించండి

● మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : గతేడాది డిసెంబర్ నెలకు సంబంధించి 10,632 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు, జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి 12,660 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ట్విట్టర్‌లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులకు 3 నెలల నుండి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట ఛార్జీలు, కోడిగుడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని కోరారు.

నూతన ఆలయ నిర్మాణాలకు భూమిపూజ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : వేములవాడ అర్బన్ మండలంలోని కొడుముంజ ఆర్ అండ్ ఆర్ కాలనీలో బుధవారము బిసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు రేణుక ఎల్లమ్మ, మల్లికార్జున స్వామి నూతన ఆలయ నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కదిరి రాజు గౌడ్ కాంగ్రెస్ నాయకులు పిల్లి కనకయ్య, ఎర్రం రాజు, శ్రీనివాసరావు, లతోపాటు అర్బన్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘ సభ్యులు, మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఖమ్మం ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

● ఆర్ఎం చొరవతో స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్

ఖమ్మం, ఫిబ్రవరి 28,(జనం సాక్షి) : ఖమ్మం రీజియన్ పరిధిలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు రీజినల్ మేనేజర్ సీహెచ్. వెంకన్న శుభవార్త చెప్పారు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ను విడుదల చేస్తూ శుక్రవారం రోజు ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆర్టీసీ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. వాస్తవానికి గత ఏడాది జూలై చివరినాటికే ఈ ఇంక్రిమెంట్ ఉద్యోగులకు కలపాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల ఆలస్యమైంది. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ ఇంక్రిమెంట్ ను ఆర్టిసి ఉద్యోగులకు కలుపుతారు. అయితే గత ఆర్ఎం హయాంలో ఈ ఇంక్రిమెంట్ కలపాల్సి ఉండగా, వాయిదా పడింది. నాటి నుండి రీజియన్ లోని ఉద్యోగులు ఈ స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఆర్ఎం గా బాధ్యతలు చేపట్టిన వెంకన్న దృష్టికి ఈ సమస్య వచ్చింది. వెంటనే ఉద్యోగులకు సానుకూలంగా స్పందించిన ఆయన ఇంక్రిమెంట్ ను కలుపుతూ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఫలితంగా ఖమ్మం రీజియన్ పరిధిలోని ఆరు డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు (డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు) 143 మందికి ఇంక్రిమెంట్ కలవనుంది. ముషీరాబాద్, కాచిగూడ, గోదావరిఖని డిపోల్లో ఖమ్మం రీజియన్ నుంచి డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ముగ్గురికి ఈ ఇంక్రిమెంటును కలిపారు.

మార్చి 2న విప్లవోద్యమంపై నిషేధానికి, యూఏపీఏ కేసులకు, ఎన్ఐఏ దాడులకు వ్యతిరేకంగా సదస్సు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : మార్చి 8 న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా అజ్ఞాత మహిళా అమరుల స్మృతిలో మార్చి 2న విప్లవోద్యమంపై నిషేధానికి, యూఏపీఏ కేసులకు, ఎన్ఐఏ దాడులకు వ్యతిరేకంగా సదస్సు నిర్వహిస్తున్నట్లు అమరుల బంధుమిత్రుల సంఘం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. వరంగల్‌లోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న ఈ సదస్సులో విప్లవోద్యమంలో సాహిత్యం అంశంపై సాహిత్య విమర్శకురాలు ప్రొఫెసర్ కాత్యాయినీ, వియ్యుక్త ఎడిటర్ బి.అనూరాధ, విప్లవ రాజకీయాలపై నిషేధం ప్రజాస్వామ్య వ్యతిరేకం అంశం మీద ఎంబీఎంఎస్ శాంత అధ్యక్షతన సీపీఐ న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర్లు, వీక్షణం ఎడిటర్ ఎన్‌వేణుగోపాల్, విరసం పాణి మాట్లాడనున్నారు. తెలంగాణ ప్రజాస్వామ్య పునరుద్ధరణ, ప్రజా భద్రతా చట్టం రద్దు, యూఏపీఏ కేసుల ఎత్తివేత అంశంపై రచయిత్రి ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్, విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ ప్రసంగించనున్నట్టు ప్రకటనలో పేర్కొంది.

జాతర నిర్వహణతో మంచి అనుభవం

● మీడియా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు

● రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 28(జనంసాక్షి) : జాతర నిర్వహణతో మంచి అనుభవం వచ్చిందని, లోటుపాట్లను సరిచేసుకుని వచ్చే జాతరను దిగ్విజయంగా నిర్వహిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుదవారం బండారుపల్లి గిరిజన భవన్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మీడియా ప్రతినిధుల కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జాతర కోసం ఈ ప్రాంత బిడ్డలుగా శ్రీ సమ్మక్క సారమ్మ వనదేవతల కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలియజేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. జాతర నిర్వహణ, నిరంతరం బయట ప్రపంచానికి తెలియజేసిన పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అమ్మవాళ్ళ దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మొదటిసారిగా జాతర నిర్ణయాధికారంతో నిర్వహించడం జరిగిందని దీని ద్వారా ఎంతో అనుభవం వచ్చిందని అన్నారు. జాతరలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేశారని, ప్రతి ఒక్కరి అనుభవాల అనుసారం పుస్తక రూపంలో పొందుపరిచి లోపాలను పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు.

తీగలాగితే డొంక కదిలే...

● అక్రమార్కుడి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న 'జనంసాక్షి' కథనం



బిచ్కుంద, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : బిచ్కుంద మండలంలో గల వక్ఫ్ బోర్డు ఆస్తులపైనే గాకుండా మండలంలోని శాంతాపూర్ గ్రామంలో సదరు మండల మైనారిటీ కోఆప్షన్ కొన్ని ఎకరాల వక్ఫ్ బోర్డు భూములు దర్జాగా కబ్జాకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. వక్ఫ్ బోర్డు ఆస్తులకు తానే యజమాని అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడని, మండలంలోని వాజిద్నగర్ గ్రామంలో దర్గా నిర్మాణ పేరుతో ఐదు లక్షల రూపాయలు వృధా చేసాడని ఆ గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆగకుండా శాంతాపూర్ గ్రామంలో సైతం వక్ఫ్ బోర్డు కొన్ని ఎకరాల భూములపై రాజ్యమేలుతున్నట్లు, మరో నాలుగు ఎకరాల భూమిని తన ఆధీనంలో చేసుకోవడానికి సిద్ధపడ్డాడని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ 1993లో ఏర్పడింది. రాష్ట్రంలోని మైనారిటీల సామాజిక ఆర్థికాభివృద్ధి, విద్యాపరమైన పురోగతి ఈ శాఖ ప్రధాన లక్ష్యం. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులకు రక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అయితే అక్రమార్కుడు అప్రమత్తత అవుతున్నట్లు తెలిసింది. అధికారుల విచారణ ప్రారంభం కాకముందే అన్ని విధాల పరిస్థితులను చక్కబెట్టుకునే పనిలో పడినట్లు తెలుస్తోంది. శాంతాపూర్ గ్రామంలో గల విలువైన వక్ఫ్ బోర్డు భూముల తన పేరుపై మార్చుకునేందుకు బిచ్కుంద తహసిల్దార్ పై రాజకీయ ఒత్తిడిలు చేస్తున్నారని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృదు స్వభావం గల మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పేరును సైతం వాడుకుంటున్నాడని సొంత పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సదరు మాజీ ఎమ్మెల్యేకు అచ్చొచ్చి కలిసొచ్చిన క్యాంప్ ఆఫీస్ గా ముద్రపడిన సదరు అక్రమార్కుడిదే నివాసం ఉండడంతో అధికారులు సైతం సదరు అక్రమార్కుడి మాటలకు నమ్మి మరీ ఒత్తిడికి తలొగ్గుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అంతేగాకుండా వాస్తవాలు జనాలకు వార్తా రూపంలో తెలియజేస్తున్న సదరు జనంసాక్షి విలేకరిపై రాజకీయ నాయకులతో బేరసారాలు ప్రలోభాలకు గురి చేసేలా ఒత్తిడి పెడుతున్నాడు. అంతే కాకుండా సదరు ఆ కోఆప్షన్ పోలీసుల నుండి కూడా ఒత్తిడి పెడుతున్నాడని కొందరు విలేకరులు వాపోతున్నారు. ఇక రెవెన్యూ రాష్ట్ర స్థాయి గాని, జిల్లా స్థాయి గాని, వక్ఫ్ బోర్డు రాష్ట్రస్థాయి అధికారులు సత్వరమే రంగంలోకి దిగి పూర్తిస్థాయిలో విచారణ చేపడితే నిజానిజాలు వెలుగులోకి వస్తాయని శాంతాపూర్ గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు కోరుతున్నారు.

మంథని సిడిపిఓ పద్మశ్రీ సరెండర్

● కలెక్టర్ ఆదేశాలు జారీ

● 'జనంసాక్షి' వరుస కథనాలకు స్పందన!

మంథని, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని సిడిపిఓ పద్మశ్రీ ని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలు జారీ చేశారు. స్వరూప అనే ఐసిడిఎస్ సూపర్వైజర్ విధులకు హాజరు కాకుండా జీతం చేసి డబ్బులు చెల్లించారని ఫిర్యాదు లతో పాటు క్రింది స్థాయి ఉద్యోగులను, అంగన్వాడి సూపర్ వైజర్లను, అంగన్వాడి టీచర్లను, ఆయాలను పలు ఇబ్బందులకు గురి చేయడం, అవినీతి, అక్రమాల ఆరోపణ నేపథ్యంలో ఇటీవల పెద్దపల్లి డిడబ్ల్యుఓ తో పాటు ఆర్ జె డి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ సిడిపిఓ పద్మశ్రీని సరెండర్ చేయడం పట్ల మంథని డివిజన్ వ్యాప్తంగా సర్వత్ర హర్షం వ్యక్తమౌతోంది.

10వ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

● జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్

గోదావరిఖని, ఫిబ్రవరి 28 (జనం సాక్షి): పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, ప్రత్యేక అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ రామగుండంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల స్కూళ్లను పర్యటించి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సన్నద్ధతను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధమైనందుకు వారికి కల్పిస్తున్న వసతులు, విద్యార్థుల చదువు తదితర అంశాలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో వంద శాతం రిజల్ట్స్ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సాధించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని ప్రధాన ఉపాధ్యాయులకు, సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దని, ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వంటగది, స్టాక్ రూమ్, ఆహార పదార్థాలను తనిఖీ చేసి, విద్యార్థులకు రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు, వార్డెన్ లకు సూచించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు, వార్డెన్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, ఉర్దూ గ్రేడ్ టు ఆఫీసర్, సూపరింటెండెంట్ ఫర్హానాజ్, సయ్యద్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన ప్లాట్లపై వాలిన రాబందులు

● న్యాయం చేయాలంటూ వీధిన పడ్డ వెంకటరమణ కాలనీవాసులు

● అధికారులు రాజకీయ నాయకుల అండతో రెచ్చిపోతున్న అక్రమార్కులు

● న్యాయం చేయాలంటూ మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు

అమీన్‌పూర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కొనుగోలు చేసిన ప్లాట్లను ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్లాట్ ఓనర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమీన్‌పూర్ మండలం వెంకటరమణ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి బాధితులతో కలిసి మాట్లాడుతూ... కాలనీలోని సర్వేనెంబర్ 152 153 లో 1985లో మధ్యతరగతి ఉద్యోగులు 144 మంది ప్లాట్లను కొనుగోలు చేశారని తెలిపారు. అదేవిధంగా సర్వేనెంబర్ 152 లోని 5 ఎకరాల 22 గుంటలు, 153 లోని 9 ఎకరాల 25 గుంటల భూములతో కలిపి 15 ఎకరాల 7 గుంటలతో వెంకటరమణ కాలనీ హుడా లేఅవుట్ లో బాధితులు ప్లాట్లను కొనుగోలు చేశారనీ తెలిపారు. కొనుగోలు చేసిన ప్లాట్లను గోల్డెన్ కి మిరాకి సంస్థ నాలుగు ఎకరాలు, చక్రపురి కాలనీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి ఎకరానికి పైగా మొత్తం ఐదు ఎకరాల వరకు ఇస్టారాజ్యంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు పోసి కొనుగోలు చేసిన ప్లాట్లను అక్రమంగా కబ్జా చేయడంపై బాధితులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. ఈ వ్యవహారంపై తమకు న్యాయం చేయాలంటూ హెచ్ఎండిఏ,రేరా ,పోలీస్ శాఖలతో పాటు మరో 12 శాఖల అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఫలితం లేదని వాపోయారు. ఈ వ్యవహారంలో రాజకీయ నాయకుల హస్తం ఉందని ప్లాట్లను తమకు కాకుండా కబ్జా చేయాలని చూస్తున్నారని మీడియా ముందు తమ బాధను వాపోయారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని కాలనీవాసులు స్పష్టం చేశారు.

మొక్కుబడి వ్యవస్థలో విప్లవాత్మక మార్పులెలా సాధ్యం!

ఈ వ్యవస్థలో మార్పుల కోసం విభిన్న రంగాలలో అనేకమంది తమ శక్తి వంచన లేకుండా కృషిచేసి అసువులు బాసిన విషయాలను మనం చరిత్రలోకి వెళితే గమనించవచ్చు. వాళ్లు ఏం ఆశించి ఆ పని చేశారో ఒక్కసారి చెప్పగలరా? బాధ్యత విస్మరించి సామాజిక చింతనకు దూరంగా స్వార్థ చింతనతో జీవించే అర్హత మనకు లేదు అని ప్రతి వ్యక్తి తెలుసుకోవాలి. విద్యావంతులై ఉండి కూడా కనీస బాధ్యత నిర్వహించని లక్షలాది మంది తమ కోసమే బ్రతుకుతున్న వారిని గమనిస్తే నిరక్షరాస్యు లకు వీరికి తేడా ఏమిటో సమీక్షించుకోవాలి.

అక్షరాస్యులై అంతకుమించి విద్యావంతులై ఉండి కూడా ఉత్తమ సాహిత్యాన్ని గ్రంథాలను చదవడానికి, పరిశీలనాత్మక అధ్యయనం చేయడానికి ఏ మాత్రం ఇష్టపడకుండా కాలయాపన చేస్తున్న వారిని కోట్లాదిమందిని గమనించవచ్చు. ప్రకృతి పరిశీలన ద్వారా ప్రసంగాలను వినడం ద్వారా సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి ఎంతో అవకాశం ఉంటుంది . తద్వారా సముపార్జించిన జ్ఞానంతో తమ తమ బాధ్యతలు కర్తవ్యాలను నిర్వహించడానికి, అచేతనులైన వారిని చైతన్యం చేయడానికి, సమయోచితంగా వ్యవహరించడానికి అవకాశం ఉంటుంది. హక్కులకై పోరాడాలన్న బాధ్యతలకు నిలబడాలన్న మనిషి పదునైన జ్ఞానాన్ని అలవరచుకొని పరిశీలన శక్తిని పెంపొందించుకున్నప్పుడు మాత్రమే మనిషి సంఘజీవి అనే మాటకు అర్థం ఉంటుంది . తమ ప్రతిభతో, పరిశీలనా శక్తితో , అనేకమంది బుద్ధి జీవులు సృజనాత్మక శక్తితో విస్తృతమైన జ్ఞాన సంపదనకు మనకు అందించినారు . వివిధ రూపాలలో నిక్షిప్తం చేయబడిన అపార జ్ఞాన నిలువలను సమయస్ఫూర్తిగా ఆకలింపు చేసుకొని తిరిగి ఈ సమాజానికే వెచ్చించవలసిన బాధ్యత ప్రతి వ్యక్తి,ముఖ్యంగా విద్యావంతులైన ఉన్నది. చదువు లేని వాళ్ళు భాషా పరిజ్ఞానం అంతగా లేని వాళ్ళు ఈ విషయంలో కొంత వెనుకబడితే అర్థం ఉంది కానీ పట్టాలు పుచ్చుకొని, సంవత్సరాల తరబడి చదువులు చదివి, లక్షలాది రూపాయలు వెచ్చించి విద్యావంతులమని చెప్పుకునే వాళ్లు కూడా చదవడానికి వినడానికి బద్ధకిస్తే ఇక వ్యవస్థ ఎలా మారుతుంది ?అలా అయితే దుర్మార్గుల చె ర నుండి ఈ వ్యవస్థను విద్యావంతులు కాక రక్షించేది మరెవ్వరు? పేదలు శ్రామికులు కాయ కష్టం చేసుకుని బ్రతికే వాళ్ళు చిరు వ్యాపారులు శ్రమ జీవన సౌందర్య ఆరాధకులు నిరంతరం ఏదో ఒక రూపంలో ఉత్పత్తిలో భాగస్వాములై మనకు అన్నం పెట్టి ఆదుకుంటున్నారు. చదవలేక పోవచ్చు సాంకేతిక విషయాలను విన్నా అర్థం చేసుకోలేకపోవచ్చు కానీ చదువుకున్న వాళ్ళ కంటే గొప్పగా స్పందించే గుణం ఇప్పటికీ ఉన్నది అనడంలో అతిశయోక్తి లేదు.

స్వార్థ చింతనతో సేకరించడానికి విస్తృత పరచడానికి ఇష్టపడని వాళ్లంతా ఈ వ్యవస్థకు ద్రోహం చేసిన వాళ్లు గానే భావించాలి. వారికి బ్రతికే హక్కు ఎక్కడిది అని సమాజం నిలదీసే రోజు దగ్గరలోనే ఉన్నది. ఎందుకంటే ప్రజల చెమట ద్వారా లభించే ఉత్పత్తుల నుండే విద్యావంతులు ఉద్యోగులు పురుడుపోసుకున్నారని తెలుసుకుంటే మంచిది.మొక్కుబడిగా జీవిస్తే విప్లవాత్మక మార్పులు ఎలా సాధ్యం!అరిస్టాటిల్ మేరకు, ప్రతి వ్యక్తి సంఘజీవియే కనక సంఘ కట్టుబాట్లకు సామాజిక బాధ్యతకు కట్టుబడి ఉండవలసి ఉంటుంది. అలాంటప్పుడు అప్రకటిత సంఘ నియమావళి మేరకు,చైతన్యంగా సామాజిక బాధ్యతగా సమాజంలో జరుగుతున్న ప్రతి సంఘటనకు స్పందించవలసిన అవసరం ఉన్నది. అంతేకాకుండా తను సంపాదించిన జ్ఞానాన్ని తన పరిశీలన ఆలోచన శక్తిని కూడా సమాజ ఉద్ధరణ కోసం ప్రతి వ్యక్తి దారపోయాలి . ఈ రకమైన కృషి సేవ ఏదో కొద్ది మందికి మాత్రమే పరిమితం అని, తమకు ఏమి సంబంధం లేదని, అలాంటి మహానుభావులు కొద్ది మందే ఉంటారని అనుకోవడం ఆనవాయితీగా మారిపోయింది . ఈ భావనతోనే అనేకమంది తమ చైతన్యాన్ని నిర్వీర్యం చేస్తూ తమకేమీ సంబంధం లేనట్లు ఆలోచించడం వల్లనే ఈ వ్యవస్థ రోజురోజుకు నీరుగారి పోతుంటే చరిత్రలో గొప్ప వాళ్ళ పేర్లను మాత్రమే తలుచుకొని మనము వాళ్ల వారసులమంటే అంగీకరించేది ఎలా? అడపాదడపా ఆటుపోట్లూ సంభవించినప్పుడు పరిష్కరించడానికి చట్టం, న్యాయం, రాజ్యాంగం , పాలకులు, బుద్ధి జీవులు, మేధావులు ఉండనే ఉన్నారు. కుటుంబ సభ్యులు ఒక కుటుంబాన్ని ఏ రకంగా రక్షించుకుంటారో ఒక దేశంలోని ఒక ప్రాంతంలోని ప్రజలు భిన్న వర్గాలకు చెందిన నిపుణులు మేధావులు విద్యావంతులు జ్ఞానవంతులు, పాలకులు చట్టం పరిధిలో పనిచేసే యంత్రాంగం కూడా అదే రకమైన పాత్రను పోషించవలసిన అవసరం ఉన్నది. ఆ సందర్భంలో భిన్న రంగాలకు చెందిన వాళ్లు మరింత బాధ్యతాయుతంగా సేవా దృక్పథంతో పనిచేయడం ద్వారా ఈ వ్యవస్థను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుంది. ఆ స్పృహ, సోయి సామాజిక చింతన ప్రజల్లో పౌర సమాజంలో అలవాడాలన్నదే మనందరి ఆకాంక్ష. మెరుగైన సమాజం మన అంతిమ లక్ష్యమైనప్పుడు సామాజిక బాధ్యత విస్మరిస్తే ఎలా?

ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే అభిప్రాయం తోని,పనిచేస్తే ఆ కుటుంబం బాగుపడుతుంది. అభివృద్ధికి ఆటంకం కలిగించినా, సామాజిక చింతనకు వ్యతిరేకంగా ఒకరినొకరు దూషించుకున్నా , ఒకరి మంచితనాన్ని మరొకరు ప్రోత్సహించకపోయినా ఆ కుటుంబం వీధిపాలవుతుంది. అదే పద్ధతిలో దేశాన్ని ప్రామాణికంగా తీసుకున్నప్పుడు భిన్న మనస్తత్వాలు ఉంటే ఉండవచ్చు కానీ భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ జీవన నినాదంగా ప్రకటించబడిన నేపథ్యంలో అంతిమ లక్ష్యం దేశాభివృద్ధి, సుస్థిరత, మరింత మెరుగైన సమాజాన్ని చేరుకోవడమే అని అందరం గుర్తించాలి. పాలకులు, పెట్టుబడి దారులు, కొంతమంది సంపన్న వర్గాలు, భూస్వాములు తమ వర్గ ప్రయోజనం కోసం మాత్రమే పనిచేసే వాళ్లు లేకపోలేదు. అదే సందర్భంలో ఈ దేశ సంపద ప్రజలందరి సొత్తు అని నినదించి పాలకులను పెట్టుబడి దారులను ఆలోచింపజేసి గుర్తింప చేయడానికి అనేక పోరాటాలు చరిత్రలో కొనసాగినాయి. ఇప్పటికి కొనసాగుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు ఉద్యమాలు ప్రజా పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయి . " తన కడుపు నిండితే దేశంలో దరిద్రమే లేనట్లు, తన ఇంటిలోని అందరికీ ఉద్యోగాలు ఉంటే దేశంలో నిరుద్యోగమే లేనట్లు భావించే స్వార్థపరులు బుద్ధిహీనులు సంఘద్రోహులు ఈ వ్యవస్థలో ఉన్నంతకాలం మెరుగైన సమాజాన్ని చేరుకోవడానికి మరిన్ని ఆటంకాలను అధిగమించవలసి వస్తుంది." .సమానత్వం, స్వేచ్ఛ, సాంఘిక న్యాయం, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, ఉద్యోగ అవకాశాలు , అసమానతలు అంతరాలు దోపిడీ, పీడన వంచన లేనటువంటి మెరుగైన వ్యవస్థ కోసం కొనసాగుతున్న పోరాటంలో మనం భాగస్వాములం కావడం ద్వారా మన బాధ్యతలను మరింత గుర్తించి దీర్ఘకాలికంగానైనా ఆ అంతిమ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రధానం . "వ్యక్తిగా జీవిస్తూనే వ్యవస్థ కోసం పని చేద్దాం" అనే నినాదాన్నీ విశ్వవ్యాప్తం చేద్దాం యువత నవతరం సబ్బండ వర్గాలు మానవతా విలువల, పునాదిగా పనిచేసి తోటి మనిషిని మనిషిగా చూడగలిగే కొత్తవ్యవస్థకు అంకురార్పణ చేసుకుందాం. అక్కడ అసమానతలు అంతరాలు అసలే ఉండవు సంపన్నులు పీడించే వాళ్లకు స్థానం ఉండదు. ఆ సోయి స్పృహ గనక మనకు లేకుంటే మనిషిగా బ్రతికే హక్కు లేదని తెలుసుకుంటే మరీ మంచిది.

సామాజిక బాధ్యత అనేది ఒక నైతిక సిద్ధాంతం, దీనిలో వ్యక్తులు తమ పౌర కర్తవ్యాన్ని నెరవేర్చడానికి బాధ్యత వహిస్తారు ఒక వ్యక్తి యొక్క చర్యలు మొత్తం సమాజానికి ప్రయోజనం చేకూర్చాలి. ఈ విధంగా, ఆర్థిక వృద్ధి, ప్రజల సంక్షేమం , పర్యావరణం మధ్య సమతుల్యత ఉండాలి. ఈ సమతౌల్యాన్ని కొనసాగించినట్లయితే, సామాజిక బాధ్యత నెరవేరుతుంది. సమాజంలో అంతర్లీనంగా ఉన్న నైతిక విలువలు తప్పు తప్పుల మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తాయి. ఈ విధంగా, సామాజిక న్యాయం (చాలా మంది) "కుడి"లో ఉంటుందని విశ్వసిస్తారు, కానీ చాలా తరచుగా ఈ "న్యాయత్వం" ఉండదు. వ్యక్తికి మాత్రమే కాకుండా సమాజానికి మేలు చేసే విధంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉంది.సామాజిక న్యాయం పర్యావరణ న్యాయం అంతర్గతంగా ఒకదానితో ఒకటి ఎలా అనుసంధానించబడి ఉన్నాయో తెలుసుకోండి. సామాజిక బాధ్యత , నీతి ఎప్పుడు వర్తిస్తాయి!సామాజిక బాధ్యత , నీతి సిద్ధాంతం వ్యక్తిగత , సమూహ సామర్థ్యాలలో వర్తిస్తుంది. ఇది రోజువారీ చర్యలు , నిర్ణయాలలో చేర్చబడాలి, ముఖ్యంగా ఇతర వ్యక్తులు/లేదా పర్యావరణంపై ప్రభావం చూపేవి. పెద్ద సమూహ సామర్థ్యంలో, చెప్పబడిన సమూహంలో అలాగే మరొక సమూహం లేదా వ్యక్తితో పరస్పర చర్యల సమయంలో సామాజిక బాధ్యత మరియు నీతి నియమావళి వర్తించబడుతుంది.వ్యాపారాలు తమ కంపెనీ వాతావరణానికి అనుగుణంగా సామాజిక బాధ్యత వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఒక సంస్థలో సామాజిక బాధ్యత నిర్వహించబడితే, ఉద్యోగులు , పర్యావరణం కంపెనీ ఆర్థిక శాస్త్రానికి సమానంగా ఉంటాయి. ఒక సంస్థలో సామాజిక బాధ్యతను నిర్వహించడం వల్ల సమాజం సమగ్రత పర్యావరణం రక్షించబడతాయి.

డాక్టర్ రక్కిరెడ్డి ఆబిరెడ్డి
పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్
కాకతీయ విశ్వవిద్యాలయం

పంకజ్ దూర్ హోగయే!

సూపర్ హిట్ బాలీవుడ్ చిత్రం 'నామ్ 'లోని అందరిని కంట తడి పెట్టించే 'చిట్ఠీ ఆయీ హై చిట్ఠీ ఆయీ హై! అనే పాట పాడిన ఆ భారత దేశం గర్వించదగ్గ గాయకుడు, గజల్ కళాకారుడు, రచయిత పంకజ్ ఉదాస్ గానం, గజల్ విన్న వారు ఎవ్వరు కూడ ఆయన ఇక లేరు, క్యాన్సర్ ఆయనను కబలించింది అంటే విని జీర్ణించుకోలేరు!

1951 లో ఇప్పటి గుజరాత్ లో మే 17 న జన్మించిన పంకజ్ ఉదాస్ తన 72 వ ఏట ముంబై లో మరణించాడు. భార్య ఇద్దరు కూతుర్లు ఉన్న పంకజ్ ఉదాస్ సోదరులు మన్హర్ ఉదాస్, నిర్మల్ ఉదాస్ లు కూడ గాయకులే!పంకజ్ ఉదాస్ గజల్స్ ప్రపంచంలో ఏదో ఒక మూల వినిపిస్తూనే ఉంటాయి. ఏక్ తరఫ్ తేరా ఘర్, ఏక్ తరఫ్ మేరాఘర్,(ఒక వైపు నీ ఇల్లు, మరో వైపు నా ఇల్లు)ఏ జిందగీ హమే, దే కుచ్ తో దే మషోహరా!(జీవితమా మాకు ఏదో ఒక సూచన చెయ్యి) దిల్ దేతా హై రోరో, మొహబ్బత్ ఇనాయత్, తుంనే రక్ తో లీ, చుపానా భీ, అంఖే మేరీ ఏక్ ఏక్ హెూజాయే, తేరే బినా జీనా, లోగ్ బర్సొ జుద,చాంద్ జైసా రంగ్ హై తేరా, మత్ కర్ ఇత్న గురూర్, జియే తో జియే కైసే.. బిన్ ఆప్ కే, ఔర్ భలా క్యా మాంగూ, ఖుదా కరే మొహబ్బత్ లాంటి ఎన్నో గజల్స్, పాటలు పాడారు మన పంకజ్ ఉదాస్!2006 లో కలాకార్ అవార్డు,1994 లో రేడియో లోటస్ అవార్డు,1985 లో సైగల్ అవార్డు, 'ఇన్ సెర్చ్ ఆఫ్ మీర్ 'ఆల్బమ్ కోసం లండన్ లో సన్మానం, ఎంటివి అవార్డు, ఇంకా ఎన్నో అవార్డు లు రివార్డ్ లు పొందిన పంకజ్ ఉదాస్ 2006 పద్మశ్రీ ను కూడ పొందారు. పంకజ్ 'హస్రత్' ఘజల్ ఆల్బమ్ బెస్ట్ ఘజల్ అవార్డు పొందింది. 1980 లో వచ్చిన ఆయన మొదటి 'ఆహట్ ' ఘజల్స్ ఆల్బమ్ తర్వాత హిందీ సినిమా రంగంలో ఆయనకు డిమాండ్ పెరిగింది. 1981 లో నాయబ్ ఆల్బమ్,1986 లో ఆఫ్రీన్ అయనకు ఘజల్స్, ప్లే బ్యాక్ సింగర్ గా నిల బెట్టింది. వొకల్స్, గూటర్, పియానో, హార్మోనియం, తబ్లా లాంటి ఎన్నో మ్యూజిక్,ఇన్స్ట్రుమెంట్స్ కళల్లో పంకజ్ నేర్పరిగా పేర్కొనే వారు! దేశ విదేశాల్లో పంకజ్ ఉదాస్ కార్యక్రమాలు, దేశ విదేశాల్లో ప్రాచుర్యం చెందాయి. ఆయన నోట వెలువడిన ఘజల్ 'హువి మెహెంగి షరాబ్ తో తోడి!తోడి! పియాకరో!అంటూ ఎక్కువ పెద్ద పెద్ద బార్ లలో, రెస్టారెంట్ లలో వినిపించేది! మద్యం ప్రియులు ఈ ఘజల్ ను వింటూ సిప్ చేస్తూ ఎంజాయ్ చేస్తూ ఉంటారు. మొత్తానికి మన దేశానికీ చెందిన అత్యంత నైపుణ్యం గల గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ భౌతికంగా మన ముందు లేకపోయినా, ఆయన గొంతు మాత్రం ఎక్కడో ఒక కాడ వినిపిస్తూనే ఉంటుంది! పంకజ్ ఉదాస్ ఘజల్ కి దునియామే, అభి జిందా హై! పంకజ్ జీ కో మేరా సలాం!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

డబ్ల్యూటీవో నుండి భారత్ వైదొలగాలి!

నేడు ఐరోపాలో అనేక దేశాల రైతులు విభిన్న రూపాలలో ప్రతిఘటనా పోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ.టీ.ఓ) ధనిక దేశాలకు కొమ్ము కాస్తూ కార్పొరేట్ల వాణిజ్య ప్రయోజనాలను పెద్దపీట వేస్తున్న తరుణంలో ముఖ్యంగా భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పంటలకు కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రైతాంగం ప్రాణాలు పణంగా పెట్టి ఉద్యమిస్తూనే ఉంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు రైతుల ప్రయోజనాలను హరించే విధంగా ఉండడం గమనార్హం. వ్యవసాయ సబ్సిడీలకు సంబంధించి 2008 లో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేటికినీ కొనసాగుతుండడం గమనార్హం. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడంతో ముఖ్యంగా మరోసారి గత రెండు వారాలుగా పంజాబ్ – హర్యానా సరిహద్దుల్లోని రైతులు నిరవధిక ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. పంట ధరల గ్యారెంటీలపై పరిమితులు విధించడం తద్వారా రైతుల సంక్షేమం మరియు పురోగతికి అడ్డుగా ఉన్న 'ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ.టీ.ఓ) ఒప్పందాల నుంచి భారతదేశం వైదొలగాలి (క్విట్ డబ్ల్యూటీవో)' అని రైతులు ప్రధానంగా పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నారు.

ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ.టీ. ఓ) 13 వ మంత్రిత్వ స్థాయి సమావేశాలు అబూదాబి (యు. ఏ. ఇ) లో ఈ నెల 26 నాడు ప్రారంభమై 29 వరకు కొనసాగనున్నాయి. ఈ సమావేశాలు ప్రారంభమైన 26 వ తేదీని 'క్విట్ డబ్ల్యూ.టీ.ఓ డే' గాను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) ప్రకటించడం గమనార్హం. ఈ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) పిలుపు మేరకు రైతులు ఈ నెల 26 నాడు దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ట్రాక్టర్ పరేడ్లు నిర్వహించి డబ్ల్యూ.టీ.ఓ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ముఖ్యంగా పంజాబ్ సరిహద్దులోని గ్రామాలలో మరియు శంభు మరియు ఖనౌరి వద్ద రైతులు తమ ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించారు. డబ్ల్యూ.టీ.ఓ దిష్టి బొమ్మతో పాటు కేంద్ర

మరియు హర్యానా ప్రభుత్వాల దిష్టిబొమ్మలకు శవయాత్రని నిర్వహించి ప్రధాన రోడ్ల కూడళ్లలో దహనం చేసి 'క్విట్ డబ్ల్యూ.టీ.ఓ' డిమాండ్ తో పెద్ద ఎత్తున నిరసనలు చేయడం చారిత్రక పోరాటంగా నిలిచింది.

ప్రభుత్వం ఒకపక్క వ్యవసాయంరంగంలో బడా కంపెనీలను ప్రోత్సహిస్తూనే మరోపక్క రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ధనిక దోపిడీదారుల లాభార్జన కోసం కపట నాటకాలు ఆడడాన్ని రైతాంగం ఏమాత్రం క్షమించదు. వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెడుతూ దేశంలోని బడా కార్పొరేట్లకు అప్పగించే దిశగా కేంద్ర ప్రభుత్వం కుటిల పన్నాగాలకు పాల్పడడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం అర్థరహితం. దేశంలో వ్యవసాయ రంగానికి మరియు ప్రజా పంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు తగ్గించటం మరియు విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల సుంకాలను తగ్గించడం మొదలైన విషమ షరతులు వ్యవసాయ రంగాన్ని తిరోగమన దిశలో పయనింపజేస్తాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. భారత దేశ ప్రజల అవసరాలకు తగిన వ్యవసాయ ఉత్పత్తుల పండించకుండా పశ్చిమ దేశాలు అడ్డుకుంటున్న పశ్చిమ దేశాలు అడ్డుకుంటున్నాయి అనే విమర్శలు తరచుగా వినిపిస్తున్నాయి. సంపన్న దేశాలు 'అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయ సబ్సిడీలు తగ్గించాలి' అని గగ్గోలు పెట్టడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి వ్యవసాయ రంగంలో సబ్సిడీలు తగ్గించడం మూలంగా ఆయా శ్రామిక ప్రజల జీవితాలు మరింత దుర్భర స్థితులలోకి నెట్టివేయబడడం విచారకరం. కేంద్ర బడ్జెట్లోను ప్రజా పంపిణీ వ్యవస్థకు సగం కేటాయింపులు తగ్గించడం మూలంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. అబుదాబిలో జరుగుతున్న డబ్ల్యూ.టీ.ఓ సదస్సులో భారత ప్రభుత్వం సంపన్న దేశాల షరతులను అంగీకరించకపోవడమే మంచిది. కాని భారత ప్రభుత్వం సంపన్న దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి వారి షరతులను శిరసావహించేందుకు సిద్ధపడడం విచారకరం. ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశంలో సంపన్న దేశాలు తెచ్చే ఒత్తిళ్లకు భారతదేశం తలొగ్గకుండా డబ్ల్యూ.టీ.ఓ ఒప్పందాల నుండి వ్యవసాయ రంగాన్ని బయటకు తీసుకువచ్చే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. దేశంలోని సంపన్న దేశాల అధినేతలు మరియు కార్పొరేట్ శక్తులు కలిసి అంతిమంగా భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యవసాయ రంగాలను సర్వనాశనం చేయనుండడాన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరముంది అలా ప్రతిఘటించని పక్షంలో డబ్ల్యూటీవోతో భారతదేశం చేసుకోనున్న ఒప్పందాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడడం ఖాయం అని చెప్పవచ్చు. అందువల్ల ఆయా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐక్యంగా వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే డబ్ల్యూ టీఓ విషమ షరతులను ఐక్యంగా త్రిప్పికొట్టాలి. అంతిమంగా రైతాంగాన్ని దెబ్బతీసే ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూ.టీ.ఓ) నుండి భారతదేశం వైదొలగి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జేజేసీపీ బాబూరావు
రీసెర్చ్ స్కాలర్,
9493319690

ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ -57

ఎన్ని మేధో మధనాలకు మదింపుగా నిలబడిందో
ఎన్ని కలలకు /కళలకు ప్రాణం పోసిందో
ఎన్ని గళాలకు ఆయువునిచ్చిందో
ఎన్ని ఉద్యమాలకు అంకురార్పణ చేసిందో
ఎన్ని వేదనలకు వేదికగా జీవం పోసిందో
ఎంతమంది యువ నాయకులకు పురుడు పోసిందో
ఎన్ని పరిశోధనలకు ప్రామాణికత కల్పించిందో
ఎన్ని సంఘర్షణలను సంఘటితం / సమన్వయం చేసిందో
ఎన్ని ఆత్మీయ సమ్మేళనాలకు ఆతిథ్యం ఇచ్చిందో
ఎన్ని జ్ఞాపకాలను పదులపరుచుకుందో

"ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 57"...
చెదరని జ్ఞాపకం చెరగని సంతకం..
ఓ చరిత్ర మరో చరిత్రకు సాక్ష్యం రూమ్ నెంబర్ 57...!

(ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో రూమ్ నెంబర్ 57 లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగిన సందర్భంగా)

డాక్టర్.మహమ్మద్ హసన్
సహాయ ఆచార్యులు
సెల్ :9908059234.

ముందడుగు

ఒక అడుగు
మూడు అడుగులు
కుంటి కులాసం
వైకుంఠ నివాసం
కాయాన్నిస్థిరంగా
నిలువ నీయదు
రెండు అడుగులు
ప్రగతి బాటకు
ముందడుగే

రేడియమ్
9291527757

కాలం కరిగి పోతుంది... ఆయుష్షు తగ్గిపోతుంది

ముంచుకొస్తున్న ముప్పు,మృత్యు కౌగిట్లో
బంధివైపోతున్నావు...
నిదురోతున్న కన్ను తెరవడేమో.. పయనం
అయినవాడు తిరిగి రాడేమో...
కన్నుల ముందరే మటుమాయం...
యమకింకరులు, గోతికాడ నక్కల్లా ఎదురు
చూస్తున్నారు...
పిట్టల్లా రాలుతున్న జనం... కుటుంబాలలో
తీరని శోకం..
నిన్నటి కళకళలాడె ముత్తైదువు మోము నేడు
తెల్లబోయింది
నుదుటి ఎర్రని కుంకుమను విభూది
చెరిపేసింది.
నల్లని సిగలోని తెల్లని పువ్వులని
నూలు చీర కొంగుతో కప్పేసింది.
మూణ్ణాళ్ల ముచ్చట కాదు..
మూడు క్షణాల ముచ్చటైంది..
పొరాణి ఆరక ముందే పాడెక్కుతుంది.
ఇల్లు చేరక ముందే కాలం చెల్లిపోతుంది..
కొరివి పెట్టాల్సినవాడె
నిప్పంటించమంటున్నాడు.
ముసలి ముతకనే కాదు,నడి కారునే
కాదు,యవ్వనుస్తులనే కాదు,చిన్నారుల పైన
..కాలం కాళకూట విషంజిమ్ముతుంది..
కనికరం లేకుండా కాటేస్తుంది..
మూర్దేల్లకో,ఆర్నేల్లకో ఊళ్ళో జాడ లేని
పాడె..
నేడు వాడ వాడలా వైకుంఠ రథ యాత్రై
సాగుతుంది.
దారంతా చీమలకు తరగని ఆహారంలా
బొంగు పేలాలు,
బుక్కాయి రంగులు.
రూపాయి బిళ్ళలు,
ఊదిబత్తి పోగలు...
చితి ఆరకముందే,కాడెత్తిపోయక ముందే
తోడు కాడె కట్టె సిద్ధమైయుంది...
బొడ్రాయి దగ్గర రోజు మారుతున్న వ్రేలాడే
అస్థ్రు నివాళి ప్లెక్సీ..
నిలబడి చూడకు..
చూస్తూ సాగిపో...
ఆగిపోయే వరకు..

అరుణ కిరణం చిత్తలూరి

ఇంటింటా ఇందిరమ్మ ఇం'ధనం'

సగటు జీవిని సర్కారు ఆవహించాలి. చిట్ట చివరి కుటుంబమే పరిపాలనకు గీటు రాయి కావాలి. సాధారణ వ్యక్తి దైనందిన జీవన కోణంలో విధాన నిర్ణయాలు ఉండాలి. మెజారిటీ గడపల్లో, కోట్లాది గుండెల్లో చెరగని ముద్ర పడాలి. వంద రోజులకు ముందే ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నది. బీదల భారాన్ని ఒక్కొక్కటిగా దించుతూ తన భుజాలపై మోస్తున్నది. తెలంగాణ సకల జనులకు సుఖశాంతుల కొనసాగింపే తాజా జోడీ పథకాల ఎంట్రీ. గృహజ్యోతిగా నామకరించిన ఫ్రీ కరెంటు. పేరుకు తగ్గట్టే గ్యాస్ బండంత ధరపై రాయితీ గృహలక్ష్మి. రూ.500కే గ్యాస్ సిలిండర్ స్కీం ప్రారంభంలోనే తెలంగాణలో 40 లక్షల వంటింట్ల బరువును సగానికి సగం తగ్గిస్తుంది. సుమారు 60 లక్షల ఇళ్ళల్లో 200 యూనిట్లలోపు విద్యుత్తుకు జీరో బిల్లుల అధ్యాయం మార్చితో మొదలు అవుతుంది. ఇంధనం/చమురు కిందకు వచ్చే ఈ రెండూ సగటు మనిషికి రంది బాపతువే. ఉద్దెర పద్దులుగా తావు లేనివే. టైంకు కరెంటు బిల్లు కట్టకుంటే నివాసంలో అంధకారమే. డబ్బు చెల్లించకపోతే గ్యాస్ బుడ్డి ఇంట్లోకి రానే రాదాయె. ఇజ్జత్ కు పాటుపడాల్సిందే. అత్యంత కష్టతరమైన ఇల్లు గడవడాన్ని ఇకపై ఇంటింటా సులభతరం చేసే ఇందిరమ్మ ఇం"ధనం" కాంగ్రెస్ రేవంత్ సర్కార్ పుణ్యమాని ప్రాప్తిస్తోంది.

మహిళలకు ఉచిత బస్సు సౌలభ్యం ఆల్రెడీ అనుభవంలో ఉంది. ఈ

మూడూ సాధారణ ప్రజల మూడ్ ను మనశ్శాంతిలో ఓలలాడించేవే. ఇంటి లోపల, బయటా ఖర్చుల మోతను మినిమైజ్ చేసేవే. పౌరులందరికీ ఈక్వల్ గా దక్కాల్సినవి విద్య, వైద్యం, రవాణా, తొలి రెంటికే పరిమితమై, కేసీఆర్ చేయని మూడోది ఎఫెక్టివ్ గా టచ్ చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏలుబడిపై నాలో ఈర్ష్య కలుగుతోంది! తన నేతృత్వంలో కాంగ్రెస్ సర్కారు కొలువు దీరగానే ఇమ్మీడియట్ గా అమల్లోకి తెచ్చారు. ఇప్పటికే 18 కోట్ల మంది తెలంగాణ ఆడబిడ్డలు (ఒక్కొక్కరు ఒకసారికి మించి చేసే ప్రయాణాల లెక్క)కు ఉచిత రవాణా సదుపాయం దక్కి రాష్ట్రంలో పాపులర్ స్కీం అయింది. సరిపడా బస్సులు వంటి పథకం బాలారిష్టాల సవాలు అధిగమించాల్సి ఉంది. మహిళల జీవన ప్రమాణాలకు ఊతమిచ్చే ఉచిత బస్సు సౌకర్యాన్ని కర్ణాటకలో స్టడీ మీదట ఎన్నికల్లోగానే కేసీఆర్ కంపల్సరీ అమలు చేస్తారనుకున్న. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఫలవంతం చేసిన గొప్ప పేరు కేస

దేవాలయ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- ప్రభుత్వ భూములను ఆక్రమించిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- ఎమ్మార్వో నాగమణి

శంషాబాద్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)

దేవాలయ భూమి గోల్మాల్ జనం సాక్షి కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు మండల తహసిల్దార్ ఆదేశాల అనుసారం దేవాలయ భూములో 500 గజాలో ఫ్రీ కాస్ట్ ఇంటి నిర్మాణం చేపట్టి వాటిని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సారిక నిర్మాణాలను జెసిపి సహాయంతో నేలమట్టం చేశారు. ఎమ్మార్వో నాగమణి మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో, మరియు దేవాలయ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు పెడతామని హెచ్చరించారు. నిర్మాణం చేపట్టిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు.

తల్లి..కుమారుడు అనుమానాస్పద మృతి

మల్కాజిగిరి,ఫిబ్రవరి28(జనంసాక్షి)

తల్లి,కుమారుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మౌలాలిలోని ప్రగతి నగర్ కు చెందిన శ్రీధర్ గౌడ్(48) మంచినీటి వ్యాపారి ఇతనికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మనస్పర్ధల కారణంగా ఇద్దరు వేరువేరుగా ఉంటున్నారు.ఇద్దరు కుమారులతో కలిసి శ్రీధర్ గౌడ్ తల్లి విజయమ్మ (73)తో ఉంటున్నారు.కుమార్తెతో కలిసి భార్య పుట్టింటి దగ్గర ఉంటుంది.ఈ క్రమంలో బుధవారం ఉదయం శ్రీధర్ గౌడ్ ఉరివేసుకొని,విజయమ్మ నేలపై పడి వారు నివాసం ఉంటున్న ఇంటిలో విగత జీవులుగా పడి ఉన్నారు.ఇది గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించారు.భార్యాభర్తల మధ్య విడాకులకు సంబంధించిన కేసులో శ్రీధర్ గౌడ్ కోర్టుకు తిరుగుతున్నాడు. వచ్చేనెల విడాకులకు సంబంధించి తుది తీర్పు ఉందని స్థానికులు తెలిపారు. భార్యాభర్తల మధ్య జరిగిన కోర్టు కేసు, కుటుంబ కలహాలు ఆర్థిక లావాదేవీలతో వీరు ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని, పోలీసులు భావిస్తున్నారు.విజయమ్మ కిందపడి చనిపోయింది.ఈమె ఎలా మృతి చెందిందని అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని, కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు.

దమ్మాయిగూడ మున్సిపల్ వార్షిక బడ్జెట్ 23 కోట్ల 35 లక్షలు

మున్సిపల్ బడ్జెట్ ప్రవేశపెట్టిన చైర్ పర్సన్ ప్రణీత గౌడ్

కీసర, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పట్టణానికి కృషి కృషి చేస్తామని ధమాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించడం కౌన్సిల్ సమావేశంలో 2024-25 అంచనా బడ్జెట్ 23 కోట్ల 35 లక్షల 02 వేలతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఇందులో ప్రధానంగా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులు, వివిధ గ్రాంటుల రూపంలో వచ్చే నిధులను కలుపుకొని 2024%--%25 సంవత్సరానికి బడ్జెట్‌ను రూపొందించారు. వీటిలో ప్రధానంగా పార్కులు, వైకుంఠధామాల అభివృద్ధి నిర్వహణ, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత మార్కెట్ అభివృద్ధి నిర్మాణం నిర్వాహణ వంటి పనులకు నిధులు కేటాయించి వినియోగించనున్నట్లు బడ్జెట్‌లో తెలిపారు. బడ్జెట్లో ఆమోదించిన విషయాలు ఆదాయం రూ. 2335.02 ప్రారంభ నిల్వ రూ.52.77వ్యయం రూ.2276.71 పన్నుల ద్వారా రూపాయలు 820.00 (8 కోట్ల 20లక్షలు) ఇంటి నిర్మాణ అనుమతులు, వ్యాపార సంస్థల లైసెన్స్ ఫీజులు తదితర ద్వారా రూ.1372.25 (13 కోట్ల 72 లక్షల 25 వేలు), పట్టణ ప్రగతి, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.90(తొంభై లక్షలు), ప్రారంభ నిలువ రూపాయలు 52.77(52లక్షల 77 వేలు)కలిపి మొత్తం రూపాయలు 2335.02 (23 కోట్ల 35 లక్షల 2 వేలు). 2024-25 సంవత్సరమునకు ఆదాయం రానున్నట్లు అంచనా వేసినట్లు చైర్ పర్సన్ ప్రణీత గౌడ్ తెలిపారు. అదేవిధంగా హరితహారం బడ్జెట్ కొరకు 225.06 (2 కోట్ల 25 లక్షల 6వేలు) వేతనాలు రూ.485.00(4 కోట్ల 85 లక్షలు), అభివృద్ధి పనులకు రూ. 280.00(2కోట్ల 80 లక్షలు), బలహీన వర్గాల సంక్షేమం కొరకు 609.65 (6కోట్ల 9 లక్షల 65 వేలు) పరిపాలన ఇంజనీరింగ్ నిర్వహణకు రూ.423.00.(4కోట్ల 23

లక్షలు), పట్టణ ప్రగతి పనులు చేపట్టేందుకు రూ.254.00(2కోట్ల 54 లక్షలు) మొత్తం రూపాయలు 2276.71 (22కోట్ల 76 లక్షల 71వేలు). కేటాయిస్తూ వార్షిక అంచనా వ్యయం బడ్జెట్ రూపొందించినట్లు వివరించారు. ఈ సమావేశములో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులు, వివిధ గ్రాంటుల రూపంలో వచ్చే నిధులను కలుపుకొని 2024-25 సంవత్సరానికి బడ్జెట్‌ను రూపొందించారు. వీటిలో ప్రధానంగా మున్సిపల్ సొంత ఆదాయం నుంచి ఔట్‌సోర్సింగ్ సేవల ఉద్యోగుల జీతభత్యాలు, పారిశుద్ధ్య నిర్వాహణ ఖర్చులు, కరెంటు బిల్లులు, రుణవాయిదాల చెల్లింపులతో పాటు 10శాతం నిధులను హరితహారం పనులకు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మున్సిపల్ సొంత నిధుల నుంచి 1బై3 వంతు నిధులను మున్సిపాలిటీలోని అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనార్టీ వర్గాలు, అదేవిధంగా మురికి వాడలలో మౌళిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పార్కులు, వైకుంఠధామాల అభివృద్ధి నిర్వహణ, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత సంతల అభివృద్ధి మొదలగు అభివృద్ధి

పనులకు కేటాయిస్తామని చైర్ పర్సన్ తెలిపారు.

అందుబాటులోకి అదనపు గది..

మున్సిపల్ కార్యాలయంలో అదనపు గది ని మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ బుధవారం కౌన్సిల్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అదనపు గది అందుబాటులో రావడంతో సౌకర్యాలు మెరుగు అవుతాయన్నారు. కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజమల్లయ్య, డిఈఈ చిరంజీవులు, మేనేజర్ ఏ.వెంకటేశం, కౌన్సిలర్లు భూక్యా నాను నాయక్, నాగాయిపల్లి సుజాత శ్రీనివాస్, కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్, కొత్త సురేఖ భాస్కర్ గౌడ్, వరగంటి వెంకటేష్, మాదిరెడ్డి పావని రెడ్డి, సంపంన్ బోల్ స్వప్న హరిగౌడ్, గోగుల సరిత వెంకటేష్, ముప్ప శ్రీలత రామారావు, డాక్టర్ గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ యాదగిరి గౌడ్, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, రామారం శ్రీహరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు వడియాల రజిని వినయ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్ సాయిలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి కుటుంబాలకు అండగా నిలబడతా

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28(జనం సాక్షి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పద్మశాలి కుటుంబాలకు, దర్జీ (టైలర్) వృత్తిదారులకు ఎల్లవేళలా తన అన్నదండలు ఉంటాయని, వారి సంక్షేమమే తన ప్రధాన కర్తవ్యం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 28, బుధవారం టైలర్స్ డేను పురస్కరించుకొని చందానగర్ టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో భారీగా ఏర్పాటుచేసిన 'టైలర్స్ డే' కార్యక్రమానికి చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తోకలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చందానగర్ పరిధిలోని టైలర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టైలర్స్(దర్జీలు) జీవన విధానం చాలా సాదాసీదాగా ఉంటుందని, వారి కష్టానికి తగిన ఫలితం ఎప్పుడూ లభించదు కాబట్టి వారు నిరుపేద వర్గాలుగానే కొనసాగుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కొన్ని వందల దర్జీ కుటుంబాలు ఉన్నాయని, వారంతా పేదరికంలో మగ్గుతూ అనేక కష్టాలను అనుభవిస్తున్నారని, తప్పకుండా వారి సంక్షేమం

కోసం కృషి చేస్తానని అన్నారు. శేరిలింగంపల్లిలోని పద్మశాలి కుటుంబాల వివరాలను సేకరించి స్వయం శక్తితో వారు ఎదిగేలా సహాయ సహకారాలు అందిస్తూనే మరోవైపు వారికి ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రోత్సాహాన్ని ఎల్లవేళలా అందిస్తానని టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ టైలర్స్, పద్మశాలి కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి ఉండడం చాలా సంతోషంగా ఉందని, వారికి అన్నివిధాల సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమానికి టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్, వైస్ ప్రెసిడెంట్ నరసింహ, జనరల్ సెక్రెటరీ డి. దస్తగిరి, ట్రెజరర్ పీవీ రాజు, సెక్రెటరీ వి. రాంబాబు, ఆర్గనైజర్ జి అప్పారావు, మాజీ ప్రెసిడెంట్ వల్లి, వెంకటేష్, ప్రసాద్ రాజు, నాగేశ్వరరావు, సత్యనారాయణ రావు, నాందేవ్ తదితరులు హాజరయ్యారు.

మణికొండలో నూతన పాఠశాల ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)

మణికొండ మున్సిపాలిటీలోని ఓ ప్రవేట్ పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరై ప్రారంభించారు. ఆయన రాకతో సాదరంగా ఆహ్వానించి ఘన స్వాగతం పలికిన రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పద్మారావు, నాయకులు నరేశ్, జితేంద్ర, తాజుద్దీన్, వేణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భట్టి విక్రమార్కకు స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ పద్మారావు తన వార్డులోని సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

మియాపూర్ డివిజన్ పరిధిలో దోమల బెడదను నివారించండి

మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :

మియాపూర్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ అంతంత మాత్రంగానే ఉందని, తద్వారా దోమల బెడద విపరీతంగా ప్రభావం చూపిస్తున్నందున వెంటనే సమస్య నివారణకు చర్యలు చేపట్టాలని డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ పరిధి పటేల్ చెరువులో ఎంటమాలజీ సిబ్బంది చేపట్టిన గుర్రపుడేక్క లోలగింపు పనులను జిహెచ్ఎంసి, ఎంటమాలజీ అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ కార్మికుల కొరత వల్ల పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారిందని, అపరిశుభ్ర పరిసరాలు ఉన్నందున స్థానికంగా దోమల బెడద ఎక్కవకగాఉందని అన్నారు. ఇదే విషయమై డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు, ప్రతినిధులు సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి పటేల్ చెరువులో గుర్రపు డేక్క తొలగింపు పనులను నిర్వహింపజేయడం జరిగిందన్నారు. గుర్రపు డెక్క తలగింపును చేపట్టేలా జిహెచ్ఎంసి, ఎంటమాలజీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి చెరువు వద్ద పనులను పరిశీలించడం జరిగిందన్నారు. పటేల్ చెరువుతోపాటు డివిజన్ పరిధిలోని పలు చెరువులలో త్వరలోనే గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు, వ్యర్థాల తొలగింపు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి చెరువులలో గుర్రపుడెక్క తోలగింగిపు పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ గణేష్, స్థానిక నాయకులు ఉమకిషన్, విజయ్, సుప్రజా, జంగం మల్లేష్, శివ ముదిరాజ్, పాండు బోయ, నరేష్ నాయక్, ఉపేందర్ రెడ్డి, సయ్యద్ యూనుస్, మహమ్మద్ హైమధ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు ఆంక్షలు

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :

మంగళవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆయా కేంద్రాల వద్ద కఠినమైన పోలీసు ఆంక్షలు అమలులో ఉంటాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. ప్రజల సంరక్షణ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకై పోలీసు వ్యవస్థకు రాజ్యాంగం కల్పించిన వెసులుబాటులో భాగంగా శాంతియుత జీవితాన్ని గడిపే హక్కు ప్రజలకు ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వ్యవస్థ తమకున్న ప్రత్యేక అధికారాలను వినియోగించడం జరుగుతుందన్నారు. ప్రజా రవాణా, స్వేచ్ఛాయుతమైన ప్రజల హక్కులను కాపాడేందుకు సైబరాబాద్ పోలీసులు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటారని... ఇందులో భాగంగానే ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న సదుద్దేశంతో 144 వ సెక్షన్ ను అమలులో ఉంచడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలకు కనీసం 200 మీటర్ల దూరం వరకు కనీసం ఐదుగురికి మించి సంచరించడానికి వీలులేదని అలాంటివారు చట్టపరిధిలోకి వచ్చి శిక్షార్హులవుతారని సిపి సూచించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుండి వచ్చే నెల(మార్చి) 19వ తేదీ వరకు సదరు నిబంధనలు అమలులో ఉంటాయని సిపి తెలియజేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నంతకాలం పోలీసు అధికారులు, మిలిటరీ సిబ్బంది, హెంగార్డ్స్, విద్యాశాఖ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ తమ విధులను నిరాటంకంగా నిర్వర్తిస్తూనే ఉంటారని సిపి తెలిపారు.

నిరంతర నీటి సరఫరాపై మేయర్ సమీక్ష

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నీటి సరఫరాలో జాప్యం లేకుండా నిరంతరం సరఫరా జరుగాలని మేయర్ బి. మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం వెస్ట్ఎండ్ కాలనీలోని హెచ్ఎండబ్ల్యూహెచ్ఎస్ కార్యాలయంలో మేయర్ జలమండలి అధికారులతో, వాటర్ లైన్ మన్లతో సమీక్షా సమవేశం నిర్వహించి మాట్లాడుతూ వాటర్ లైన్లతో,మెయిన్ లైన్ సిబ్బంది తో వారి సమస్యలు ఏ రిజర్వాయర్ కి నీరు అందడం లేదనీ, సిబ్బందితో చర్చించిపై అధికారులతో సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు.మెయిన్ లైన్ నుండి వచ్చే నీరు గోల్డెన్ హైడ్, పిడిపి, పిల్లర్ నంబర్ 102 నుండి వచ్చే నీరు తగ్గడం, నీరు సకాలంలో అందడం లేదని దీని వలన ఇబ్బంది అని తెలుసుకున్న మేయర్ ఈ సమస్య గురించి ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్ళి వెంబడే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా టెక్నికల్ అధికారి ఏళ్ళమయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్,రాములు ,జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి స్థానానికి ఉప ఎన్నిక మార్చి 28న నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసిఐ) సోమవారం షెడ్యూల్ విడుదల చేసినందున తక్షణం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు. బుధవారం మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజక వర్గ ఉప ఎన్నిక సంబందించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ పాటించాలని కోరారు. ఉప ఎన్నిక షెడ్యూల్, నామినేషన్ ఫారం గురించి జిల్లా కలెక్టర్ రాజకీయపార్టీల ప్రతినిధులకు వివరించారు. ఉప ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 4వ తేదిన ఎన్నికల సంఘం విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదలతో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి పరిధిలోని మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్, వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఎన్నికల కోడ్ తక్షణం అమలులోకి వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 4 వ తేదిన నోటిఫికేషన్ జారీ, నామినేషన్ లకు తుది గడువు మార్చి 11, మార్చి 12న నామినేషన్‌ల పరిశీలన, నామినేషన్‌ల

ఉపసంహరణకు మార్చి 14 తుది గడువు, మార్చి 28 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, ఏప్రిల్ 4తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆయన తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైక్ అనుమతులు,వాహన అనుమతులు సంబంధిత జిల్లా కలెక్టర్‌ల నుండి పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఎండి. ఇద్రిస్, బిజెపి పార్టీ నుండి రాజేందర్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ అఖిల ప్రసన్న, ఎన్నికల డి.టి.జాఫర్ పాల్గొన్నారు.

జర్నలిస్టు కృష్ణ మోహన్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పురు మున్సిపల్ పరిధిలోని సిద్దయ్యపల్లి లో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో గత తెలంగాణ ప్రభుత్వంలో జర్నలిస్టు కోటా క్రింద జర్నలిస్ట్ కృష్ణ మోహన్‌కు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్‌ను అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఆహ్వానం మేరకు బుధవారం నూతన గృహప్రవేశం పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మా జీవితంలో ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్న మాకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసినందుకు జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించండి

అల్వాల్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దేశ అభివృద్ధి కోసం ఆలోచించి బిజెపికి ఓటు వేసి అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉన్నదని అల్వాల్ సర్కిల్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయపడ్డారు. అల్వాల్ పట్టణ కేంద్రంలోని పంజాబీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలు మరోసారి మోసపోయి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓటు వెయ్యొద్దని కార్యకర్తలు అందరూ ఏకతాటిపై ఉండి అభ్యర్థిని గెలిపించుకోవాలని మూకుమ్మడిగా అభిప్రాయ పడ్డారు. నాయకుల మధ్య బేధాలు లేకుండా చూసుకోవాలని ఒక క్రోర్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని దానికి కావలసిన నాయకుల పేర్లు ఇవ్వాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గం మల్లికార్జున గౌడ్, శేఖర్ డివిజన్ల ప్రెసిడెంట్లు రవి కిరణ్ ,అజయ్ సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్, నిమ్మ కృష్ణారెడ్డి, బన్సీలాల్ లక్ష్మణ్, వినయ్, శంకర్, గోపి ,మాణిక్య రెడ్డి, అజిత్ సాయి, ఆనంద్, మహేందర్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జున యాదవ్, రామ్ సింగ్, రాజు, నాగరాజు, మహిళా నాయకురాలు ప్రతిభ, సుజాత, కరుణశ్రీ, పద్మిని, అరుణ, అనురాధ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది (జనం సాక్షి):

ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం వెంటనే అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన నష్టపరిహారం కొంత ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ సిబ్బంది వేరే పనులు, ఎన్నికల విధులలో ఉండటం వల్ల జ్యాప్యం జరిగిందని, ఇకపై రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లింపు విషయంలో సిబ్బంది దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా 26 ఎస్సీ ఎస్టీ కేసులలో 13 కేసులకు సంబంధించిన వారి బ్యాంకు అకౌంట్ వివరాలు లేకపోవడంతో నష్టపరిహారం అందలేదని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు ఎక్కువగా మద్దూర్,కోస్గి మండలాల్లో ఎక్కువగా ఉంటున్నాయని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు గతంలో ఆ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేవని, ఆ సమస్యను గుర్తించి పాఠశాలల్లోనే రెవెన్యూ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అక్కడే కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని, ఇప్పటిదాకా జిల్లాలో దాదాపు 2500 మంది విద్యార్థులకు ఏటా ఉపకార వేతనాలు అందుతున్నాయని ఆయన చెప్పారు.ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత మళ్లీ ఒకసారి జిల్లాలోని 8 నుంచి 10 వ తరగతి చదివే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఆయా పాఠశాలల్లోనే కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ సంక్షేమ అధికారి కన్యాకుమారి, రెవిన్యూ, విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అక్కడే కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలనే ఆలోచన మన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష దే అని సంక్షేమ అధికారి కన్యాకుమారి సమావేశంలో తెలిపి కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్ళే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.20 లక్షల ఉపకార వేతనం ఇవ్వడం జరుగుతుందని, ఒక విద్యార్థికి రూ.20 లక్షల ఉపకార వేతనం మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కమిటీ సభ్యులు డిఎస్పీ నల్లపు లింగయ్య, డిసి ఆర్బీ డిఎస్పీ మహేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హరినాథ్ రెడ్డి, డిటిఓ యాదగిరి, డీఈవో అబ్దుల్ ఘని, డిఆర్డిఏ రాజేశ్వరి, ఆరోగ్యశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సునీత పాల్గొన్నారు.

విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలు పెంచేది సైన్స్

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి)

విద్యార్థుల ఆలోచనా విధానాలను పెంపొందించి ప్రపంచంలో మేధావులుగా తీర్చిదిద్ది వారి ఆలోచనలు ఒక సృజనాత్మక ఆలోచనలు పెంపొందించే విధంగా చేసేదే సైన్స్ అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రంలోని కేరళ హై స్కూల్ లో సైన్స్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై సైన్స్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ విజ్ఞానాన్ని పొందే విధంగా ఉపాధ్యాయులు తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మీరా మేడం, ప్రిన్సిపాల్ జార్జ్ జోసఫ్, ఉపాధ్యాయు బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 28 (జనం సాక్షి)

వనపర్తి జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు, ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని ప్రశ్నించారు. స్పందించిన అధికారి ఈరోజు జిల్లావ్యాప్తంగా జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 6940 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 6627 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని, 313 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి. మద్దిలేటి కలెక్టర్ వెంట ఉన్నారు.

బిజెపి మోర్చాలను పటిష్టం చేయాలి

- పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

బిజెపి వివిధ మోర్చాలను పటిష్టం చేయాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా పని చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రథంగ్ పాండు అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో వివిధ మోర్చాల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రథంగ్ పాండురెడ్డి మాట్లాడుతూ బిజెపి ఓబీసీ, మహిళా, గిరిజన, దళిత ,యువ మోర్చా లు పార్టీ పటిష్టతకు నిబద్ధతతో పని చేయాలని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత 10ఏళ్లలో రైతులు,మహిళలు, బాలికలు,యువత,వృద్దులు ఇలా అనేక వర్గాలకు ప్రత్యేక పతకాలు అమలు చేస్తూ అభివృద్ధికి కృషి చేసిందన్నారు. అంతే కాకుండా దేశ ప్రతిష్ట ప్రపంచ దేశాల సరసన చేర్చారని అన్నారు. ప్రతి కార్యకర్త మళ్ళీ నరేంద్ర మోడీ ప్రధానిని చేసేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాకార్యదర్శులు శ్రీరామ్, శివ కుమార్ ,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు పాండు నాయక్‌లను శాలువాలతో రతంగ్ పాండు రెడ్డి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాకార్యదర్శి రఘు రామయ్య గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గోవర్ధన్ గౌడ్, నారాయణపేట నియోజక వర్గ కన్వీనర్ జి కే.నర్సింహులు, ధన్వాడ మండల అధ్యక్షుడు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన మహబూబ్ నగర్ టీయూడబ్ల్యూజే ఐజేయు నేతలు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర నూతన ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాస్ రెడ్డిని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన విరహత్ అలీలను బుధవారం మహబూబ్ నగర్ జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు దండు దతేందర్, ప్రధాన కార్యదర్శి బి.జి రామాంజనేయులు, టీయూడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జెమిని శేఖర్, యూనియన్ సీనియర్ నేతలు జగదీష్ గౌడ్ ,వార్తా వేదిక ఎడిటర్ చంద్రశేఖర్ గౌడ్ , యూనియన్ జిల్లా సీనియర్ నేత అహ్మద్ పాషలు వారికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించారు.

చదువుతోపాటు మేదస్సును పెంచుకోవాలి

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రషీద్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

చదువుతోపాటు మేదస్సును పెంచుకోవాలి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఎ.రషీద్ అన్నారు. నారాయణపేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాలురలో వైజ్ఞానిక ప్రదర్శన (శాస్త్రీయ ప్రదర్శన) నిర్వహించగా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నారాయణపేట ఎం. ఎ.రషీద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నారాయణ్‌పేట్ రషీద్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక యుగంలో ప్రపంచం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ ఆధునిక కాలంలో సైన్స్ అండ్ టెక్నాలజీలో పురోగతి సాధిస్తేనే సమాజం పురోగమిస్తుందన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిని పాఠశాల ప్రిన్సిపాల్ ఖవాజా మెహబూబ్ ఖాన్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ కాజీం హుస్సేన్, సిబ్బంది మహమ్మద్ అలీం, నారాయణ, ఫైజ్ అహ్మద్, శివ కుమార్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా రాణించాలి

జిల్లా విద్యాధికారి రాధాకిషన్

శివ్వంపేట ఫిబ్రవరి 28 జనంసాక్షి:

విద్యార్థులు రాబోయే పదో తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకొని చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. బుధవారం ఆయన జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పెద్దగొట్టిముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గూడూర్ కస్తూర్బా బాలికల పాఠశాల ను సందర్శించి ఆయా పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన సైన్స్ ప్రదర్శనలు తిలకించారు. శివంపేట పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఆ తర్వాత కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ ధినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకో వాలని మూఢనమ్మకాలను నమ్మకూడదని ఆధునిక యుగంలో సైన్స్‌పై అభిరుచి ఉంచుకొని, ఉన్నత స్థానంలో చేరుకోనీ సుఖమైన జీవితం గడపాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మనిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి, మండల విద్యాధికారి బుచ్చా నాయక్, ప్రత్యేక అధికారి మంజుల రాధిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని చండి జిల్లా పరషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ సైన్స్ పరికరాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఇంఛార్జి హెచ్ఎం దయానంద్ రెడ్డి, సైన్స్ టీచర్ విజయేందర్ రెడ్డి, టీచర్స్ సంతోష్ కుమార్, అరుణ, రోజ్ మేరీ, వామనశర్మ లతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

25 లక్షలతో సీసీ రోడ్లకు భూమి పూజ

గద్వాల నడిగడ్డ ,ఫిబ్రవరి 28 జనం సాక్షి:

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామములో ఏఐసిసి సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే ఎస్. ఏ. సంపత్ కుమార్ సహకారంతో..అభివృద్ధి పనుల్లో భాగంగా రామాపురం గ్రామానికి 25 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం చేసుకోవడానికి నిధులను మంజూరు చేశారు. ఎస్సీ బీసీ హాస్టల్ నుండి ఎస్సి బిసి కాలనీలో బుధవారం సీసీ రోడ్ పనులను ప్రారంభం చేసిన రామాపురం గ్రామ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జగన్ గౌడ్ కార్యకర్తలు. అభివృద్ధి పనులను మరిన్ని మా గ్రామానికి అందించాలని గ్రామస్తులు కోరారు. అలాగే సంపత్ కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు రామకృష్ణారెడ్డి, ఏఈ లక్ష్మీ కాంత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ వల్లి, వజీర్ సుల్తాన్, రాముడు, బజారి, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఉప ఎన్నికలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలి

వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి28 (జనంసాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ కోరారు. బుధవారం సాయంత్రము కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లు, ఓటరు జాబితా పై చర్చించారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఫిబ్రవరి, 26న ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. మార్చి, 4న నోటిఫికేషన్ విడుదల అవుతుందని 11వ తేది వరకు నామినేషన్లు వేయవచ్చు అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున నామినేషన్లు, ఉపసంహరణ మహబూబ్ నగర్‌లోనే ఉంటుందని తెలిపారు. 12నా నామినేషన్ల పరిశీలన, మార్చి 14న ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మార్చి, 28వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపిటిసి లు, జడ్పీటిసి లు, కౌన్సిలర్లు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇందులో ఓటర్లు గ ఉంటారని తెలిపారు. ఓటరు జాబితా ఇవ్వడం జరుగుతుందనీ, ఎవరిదైనా ఓటరు జాబితాలో పేర్లు లేకున్నా, మార్పు చేర్పులు ఉన్నా ఫారం 17 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీల తరపున టిఆర్ఎస్ నుండి సయ్యద్ జమీల్ ఎంఐఎం నుండి ఎంఏ రహీం బిజెపి నుండి దాసోజు ప్రవీణ్, సిపిఎం నుండి మండ్లరాజు టిడిపి నుండి డి. బాలరాజు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి నందిమల్ల త్రినాథ్ ఎస్, వేనా చారి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్ బీసీలకే కేటాయించాలి

తెలంగాణ వాల్మీకి బోయల జేఏసీ

మక్తల్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి)

బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్ బీసీలకే కేటాయించాలని తెలంగాణ వాల్మీకి బోయల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ బి వైన్దింగ్ రాములు, కో కన్వీనర్లు ఎర్ర నరసింహ బోయ హజరారయ్యారు. ఈ సందర్భంగా మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మంది వాల్మీకి బోయల జనాభాలో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం 7 అసెంబ్లీ స్థానాల్లో 3 లక్షల 25 వేల జనాభా కలిగి ఉన్నాము. కావున వాల్మీకి బోయలకు భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంపి స్థానం బీసీలకు కేటాయించాలని అన్నారు. బీసీలలో మొదటి ప్రాధాన్యత వాల్మీకి బోయలకు ఇవ్వాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాల్మీకి బోయాలను గుర్తించి ఈ మధ్యకాలంలో రాజ్యసభ సభ్యునిగా బాలయోగి ఉమేష్ నాథ్ గురూజీ ఎన్నిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రం మరికల్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బోయ నర్సింలు, బోయ చిన్న రాములు, కె సతీష్ కుమార్, శ్రీనివాసులు, కన్మనూర్ నరసింహ, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీని సన్మానించిన టియూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు సంఘాల నేతలు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ డీఎస్పీగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును బుధవారం మహబూబ్నగర్ జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు దండు దతేందర్, ప్రధాన కార్యదర్శి బి జి రామాంజనేయులు, టీయూడబ్ల్యుజేఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జెమిని శేఖర్, టియుడబ్ల్యూజే సీనియర్ నేతలు జగదీష్ గౌడ్, వార్తా వేదిక ఎడిటర్ చంద్రశేఖర్ గౌడ్, యూనియన్ జిల్లా సీనియర్ నేత అహ్మద్ పాషలు కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

దళారులను నమ్మి రైతులు ఎవరు మోసపోవద్దు సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

తొగుట ఫిబ్రవరి 28 జనం సాక్షి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే రాష్ట్రవ్యాప్తంగా పొద్దుతిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో తొగుట మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని రెండు మూడు రోజులలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు ఎవరు మోసపోవద్దని ప్రభుత్వం క్వింటాకు ధర 6,760 రూపాయలకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, సీఈఓ గంగారెడ్డిలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఆశిష్ సాంగ్వన్

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 28, జనంసాక్షి:
ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధ వారం పట్టణంలోని ప్రభుత్వ బాల, బాలికల జూనియర్ కళాశాల లోని పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా బుధవారం మొదటి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 6999 మందికి గాను 6465 మంది హాజరయ్యారని, 534 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురామ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కావడంతో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు.పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహిం చడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యం గా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

జూనియర్ ఇంటర్ మొదటి పరీక్ష ప్రశాంతం

చెన్నూర్, ఫిబ్రవరి, 28 (జనంసాక్షి)
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థిని, విద్యార్థులకు మొదటి పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 235 మంది విద్యార్థిని, విద్యార్థుల గాను 221 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది. మిగతా 14 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను స్థానిక ఎమ్మార్వో మల్లికార్జున్, సీఐ రవీందర్, ఫ్లయింగ్ స్క్వాడ్ విజిత్ కుమార్ సందర్శనలో మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగియడం జరిగింది.

అదనపు కట్నం కోసం అత్త మామల పై కాల్పులు

భీమిని, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :
మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలో అర్ధరాత్రి కాల్పుల ఘటన జిల్లాలో కలకలం రేపింది. అదనపు కట్నం కోసం ఓ యువకుడు తన స్నేహితుడితో కలిసి అత్తమామల పై కాల్పులు జరిపిన సంఘటన కన్నెపల్లి మండలం సాలిగామ గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం సాలిగామ గ్రామానికి గ్రామానికి చెందిన గోరేటి శంకర్ లక్ష్మీ లపై అల్లుడు గోమాస నరేందర్ మంగళ రాత్రి పిస్టల్ తో ఒక రౌండ్ కాల్పులు జరిపాడు. ఈ సంఘటనలో అత్తమామలు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడు. కొద్ది నెలలుగా ఆస్తి కోసం అత్త మామ, అల్లుడి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో గోమాస నరేంద్ర తన భార్యను కొట్టి అదనపు కట్నం తేవాలని పుట్టింటికి పంపించారు. అంతటితో ఆగకుండా ఆస్తి కోసం గొడవ చేయడానికి కరీంనగర్ నుంచి గోమాస్ నరేందర్ తన స్నేహితుడు మహేష్ తో అత్తింటికి వచ్చాడు. అదనపు కట్నం కోసం అత్తమామలతో గొడవకు దిగారు. ఏదో అఘాయిత్యానికి ఒడి కట్టడానికి వచ్చాడని గ్రహించిన అత్తమామలు ఇంటి వెనక తలుపులు వేసి అక్కడి నుంచి పారిపోయారు. దీంతో కోపోద్రిక్తుడైన నరేందర్ తన దగ్గర ఉన్న పిస్టోల్ తో నేలపై రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. అక్కడి నుంచి తన స్నేహితుడితో కలిసి పారిపోయాడు. ఈ ఘటనలో రెండు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంఘటన స్థలాన్ని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సందర్శించారు.

నిందితుడికి తుపాకీ ఎక్కడిది..
ఆస్తి కోసం అత్త మామల పై కాల్పులు జరిపిన నిందితుడు నరేందర్‌కు తుపాకీ ఎక్కడదని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కరీంనగర్ నివాసం ఉంటున్న గోమాత నరేందర్ అత్తమామలతో కొంతకాలంగా అదనపు కట్నం కోసం గొడవ చేస్తున్నారు. ఇదే క్రమంలో రూ.10 లక్షల అదనపు కట్నం తీసుకురావాలని భార్యను కొట్టి కన్నేపల్లికి పంపించాడు. తుపాకితో బెదిరించి డబ్బులు గుంజాలనే ఉద్దేశమా లేక హత్య చేయాలని పథకం ప్రకారం వచ్చాడా అనే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏదేమైనా అదనపు కట్నం కోసం అత్తమామలను హత్య చేయడానికి నిందితుడు తుపాకీని వినియోగించడం పై పోలీసులు విచారణ చేపట్టారు. అదనపు కట్నం కోసం అత్తమామలపై అల్లుడు తుపాకితో కాల్పులకు దిగడం సంచలనంగా మారింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాలప్రతినిధి,ఫిబ్రవరి 28,(జనంసాక్షి) : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల వార్షిక పరీక్ష లలో భాగంగా జిల్లాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్న గర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శైలజతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, సిబ్బందిని నియమిం చడం జరిగిందని తెలిపారు. పరీక్ష లలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశిం చారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగు తుందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. ద్వారా సమయానుకూలంగా బస్సులు నడిపిం చడం జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రా లలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరం తర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 6 వేల 63 మంది జనరల్, 1 వేయి 132 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా మొదటి రోజున 5 వేల 672 మంది జనరల్, 1 వేయి 39 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అనంతరం డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్తో కలిసి మిమ్స్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

స్వీప్ ఆధ్వర్యంలో బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన ర్యాలీ

నర్సంపేట (ఫిబ్రవరి 28) జనంసాక్షి : జిల్లా స్వీప్ (సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం) ఆధ్వర్యంలో యువత ఓటు హక్కు ను వినియోగించుకోవాలని కోరుతూ బుధవారం నర్సంపేట బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీనీ స్వీప్ జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో నోడల్ అధికారి మాట్లాడుతూ 18 సం.నిండి ఓటు హక్కు నమోదు చేసుకున్న యువత ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఈ వి ఎం ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానం పట్ల యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఓటరు చైతన్య రథాలను ఏర్పాటు చేసి అవగాహన కలిగిస్తునామని, ఉత్తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం లో ఓటు ప్రముఖ పాత్ర వహిస్తుందని, ఓటు హక్కు వినియోగాన్ని బాధ్యత గా భావించాలని ఆమే అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి సారయ్య, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాలను అస్మికంగా పరిశీలన .. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): వరంగల్ నగరం లోని పోచమ్మ మైదాన్ ఎస్ ఆర్ కళాశాల, కృష్ణకాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన దృష్ట్యా ఆయా కళాశాలలలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.నిఘా నేత్రాల ఏర్పాటును, పనితీరు, పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.పరీక్ష జరుగుతున్న తీరు, విద్యార్థుల హాజరు వివరాలు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్లు, కళాశాల ప్రిన్సిపాళ్లు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని పరీక్ష గదులను పరిశీలించి పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన ఫర్నిచర్, త్రాగునీరు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ఆర్ ఐ జలపతి, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :
ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రి రిజిస్టర్లు, బయోమెట్రిక్ అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారితో స్నేహపూర్వకంగా మెదలాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ విధులలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో చేపట్టే అన్ని సేవలను అందించాలని, జిల్లాలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అనుకూలంగా అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ఈ – ఔషధ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళల వివరాలను నమోదు చేయాలని, గర్భిణులకు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని, ఆసుపత్రులలోనే ప్రసవం చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు భరోసా "సఖి కేంద్రం"

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :
బాలికలు, యువతులు, మహిళల రక్షణకు భరోసాగా సఖి కేంద్రం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా బాలికలు, యువతులు, మహిళలకు రక్షణ కల్పించి, పోలీసు, వైద్య ఆరోగ్య, న్యాయ శాఖల సమన్వయంతో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లైంగిక వేధింపులు, గృహహింసకు గురైన మహిళలకు ఆశ్రయం కల్పించడంతో పాటు సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా మహిళలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. బాలికలు, యువతులకు సమాజంలో ఎదురయ్యే వేధింపులపై తగు నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏలకవ్య ఆశ్రమాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాల బాలల పరిరక్షణ అధికారి ఆనంద్, సఖి కేంద్రం పరిపాలన అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా విశిష్ట సేవలు

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :
తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ను ఆకస్మికంగా తనిఖీ చేసి హబ్లో జరిగే పరీక్షలు, రేడియాలజీలో జరిగే ఎక్స్రే, మామోగ్రం సేవలు, సిబ్బంది వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు హబ్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు / కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు / ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రాలు / ప్రభుత్వ ఆసుపత్రులు /మాతా శిశు కేంద్రం / బస్తీ దవాఖానాల ద్వారా 28 రకాల వైద్య పరీక్షలకు సంబంధించి 29 వేల 858 మంది నుండి 52 వేల 45 రక్త నమూనాలు సేకరించి 93 వేల 261 పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య సేవల నిమిత్తం హక్కు వచ్చే రక్త నమూనాలను నిర్ణీత సమయంలోగా పరీక్షించి నివేదికను సంబంధిత ఆసుపత్రికి అందించాలని ఆదేశించారు. అనంతరం హబ్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ప్రగతి నివేదికలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ హెడ్ డాఎఎ బి.సృజన, డా? ఎస్. షాలిని, మేనేజర్ నామాల వెంకటేష్, రేడియోగ్రాఫర్ వి.ప్రసూనలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.రమేష్, డి.ఈ.ఓ. జి.వివేక్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్, టెక్నాలజీ దేశ పురోగతికి దోహదపడుతుంది

- పర్యావరణ, అటవీ, టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్
- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- పింగిలి కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :
సైన్స్, టెక్నాలజీ అనేది దేశ పురోగతికి ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర పర్యావరణ, అటవీ, టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. వాణిప్రసాద్ అన్నారు.బుధవారం హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యావరణ, అటవీ, టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. వాణిప్రసాద్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ,అటవీ,టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎ. వాణి ప్రసాద్ మాట్లాడుతూ జీవన విధానంలో సైన్స్ ఒక భాగమని అన్నారు. ఏదైనా ఒక విషయాన్ని లోతుగా తెలుసుకునేందుకు సైన్స్ అనేది తోడ్పడుతుందన్నారు. సైన్స్, టెక్నాలజీలోదేశంమరింతముందుకెళ్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైన్స్, టెక్నాలజీకి అధిక ప్రాధాన్యత నిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సైన్స్, టెక్నాలజీని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పర్యావరణం పట్ల విద్యార్థులు ఆలోచింపజేసే విధంగా బాధ్యతలను గుర్తు చేశారని నాటిక, పాటలు పాడిన విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలో వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

–ఆలోచింపజేసి... ఆకట్టుకున్న విద్యార్థులు
ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని శ్రీగౌరీ స్వాగత నృత్యం చేసి ఆకట్టుకున్నారు. గీసుకొండ కేజీబీవి విద్యార్థినులు ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణంతో పాటు మానవాళి, జంతుజాలానికి కలుగుతున్న ముప్పును తెలియజేస్తూ ప్రదర్శించిన నాటిక అందరిని ఆలోచింపజేసేలా ఎంతగానో ఆకట్టుకుంది. ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ విద్యార్థినులు కాలుష్యంతో కలుగుతున్న దుష్పరిణామాలు తెలియజేస్తూ పాట పాడి అలరించారు. దేవురుప్పుల జడ్పీ పాఠశాల విద్యార్థులు మేడారం జాతర నిర్వహణపై వివిధ శాఖలతో సమూనా సమీక్షా సమావేశం నిర్వహించి ఆకట్టుకున్నారు. నారాయణపేట జిల్లా కు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని బుజ్జమ్మ ప్లాస్టిక్ ను వాడొద్దు అంటూ పాడిన గీతం ఆకట్టుకుంది.
ఈ సందర్భంగా సైన్స్ కు సంబంధించిన పలు ప్రాజెక్ట్ లను విద్యార్థినులు ప్రదర్శించారు. ప్రాజెక్టుల ప్రయోజనాలను విద్యార్థినులను ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాస, తదితర అంశాల్లో పోటీలను నిర్వహించగా వరంగల్, పెద్దపల్లి, ఆదిలాబాద్, నిజామాబాదు, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నారాయణపేట, నాగర్ కర్నూల్, కరీంనగర్, ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, తదితర జిల్లా లకి చెందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ సెక్రటరీ వాణిప్రసాద్, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రటరీ మారుపాక నగేష్, ప్రభుత్వ పింగిళి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో పాటు వివిధ కళాశాలలు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

–రీజినల్ సైన్స్ సెంటర్ ను సందర్శించిన వాణి ప్రసాద్
హనుమకొండ హంటర్ రోడ్డు జూ పార్క్ సమీపంలోని రీజనల్ సైన్స్ సెంటర్ ను రాష్ట్ర పర్యావరణ, అటవీ, టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. రీజినల్ సైన్స్ సెంటర్ లోని ఇన్నోవేషన్ ల్యాబ్ , రీసెర్చ్ సెంటర్, సైన్స్ గ్యాలరీని పరిశీలించగా వాటి వివరాలను సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్ రెడ్డి, తదితరులు వివరించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
29 ఫిబ్రవరి 2024

అమ్మానాన్నే ఆదర్శం

తొలి ప్రయత్నంతోనే గ్రూప్ 1 కు ఎంపిక

పనిచేసిన ప్రతిచోట తనదైన మార్క్

ఇదీ ఖమ్మం ప్రాంతీయ రవాణా శాఖ అధికారి అఫ్రీన్ సిద్ధిఖీ నేపథ్యం

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): ఇంట్లో తల్లిదండ్రులు చదువుకున్నవారైతే ఆ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తారు.. ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పిల్లలకు తెలియకుండా వాటిని చక్కబెట్టుకుని వారిని ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తారు.. తమలాగే తమ పిల్లలు సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని నిత్యం ఆకాంక్షిస్తుంటారు.. దాన్ని ఆచరణలో సాధ్యం చూపించే వారు అరుదుగానే కనిపిస్తుంటారు.. అలాంటి అరుదైన కుటుంబాల్లో ఒకరు ఖమ్మం ప్రాంతీయ రవాణా శాఖ అధికారి అఫ్రీన్ సిద్ధిఖీ కుటుంబం.. ఆమె తల్లిదండ్రులు ఈ సమాజానికి వసుదైక కుటుంబాన్ని అందించారు..

ఖమ్మం జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి అఫ్రీన్ సిద్ధిఖీ స్వస్థలం హన్మకొండ ..ఈమె తల్లిదండ్రులు మహమ్మద్ సాదిక్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి. తల్లి గృహిణి. ఈమె సైతం ఉన్నత విద్యావంతురాలు. వీరికి ఇద్దరు పిల్లలు. తల్లిదండ్రులు ఇద్దరు ఉన్నత విద్యావంతులు కావడంతో తమ పిల్లలను సైతం ఉన్నత విద్యావంతులను చేయాలని సంకల్పించారు. సిద్ధిఖీ అక్క ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించింది. సిద్ధిఖీ ఫార్మా కాలజీలో మాస్టర్స్ చేశారు. అటు తర్వాత గ్రూప్ 1 కోసం సన్నద్ధ మయ్యారు. ఎటువంటి కోచింగ్ తీసుకోకుండానే సొంతంగా పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అయ్యేవారు. అందుకు ఆమెకు తల్లి దండ్రులు ఎంతో అండగా నిలిచి ప్రోత్సహించేవారు. ఈ క్రమం లో 2018లో తొలి ప్రయత్నంలోనే గ్రూప్ 1 ఆఫీసర్ గా ఎంపిక య్యారు. మొట్టమొదటి పోస్టింగ్ పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. తర్వాత వరంగల్ జిల్లాలో పోస్టింగ్ పొంది మూడు సంవత్సరాల పాటు పని చేశారు. అక్కడి నుండి ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ అధికారిగా బదిలీపై వచ్చారు.

పాలనపై తన మార్క్

అఫ్రీన్ సిద్ధిఖీ తొలి నుండి ఎక్కడ పనిచేసినా నీతి నిజాయితీతో పని చేయడమే కాకుండా, ముక్కు సూటి ఆఫీసర్ గా పేరు తెచ్చుకున్నారు. బాధ్యతలు తీసుకున్న కొద్ది రోజుల్లోనే కార్యాలయ పాలనపై పట్టు బిగించేవారు. ఆమె గతంలో పనిచేసిన జిల్లాల్లో నిజాయితీ గల ఆఫీసర్ గా పేరుపొందారు అంటే ఆమె ఎలాంటివారో ఇట్టే అర్థం అవుతుంది. జిల్లా ఏదైనా తనదైన శైలిలో పనిచేసుకుంటూ పోవడమే తనకు తెలిసిన విద్య అని ఆమె చెబుతుంటారు. వరంగల్ జిల్లాలో పనిచేసే సమయంలో ఆమె తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖలో అందరి దృష్టిని ఆకర్షించాయి.

ఖమ్మంలో నూతన సంస్కరణలకు శ్రీకారం

అఫ్రీన్ సిద్ధిఖీ జిల్లా అధికారిగా బాధ్యతలు తీసుకున్న 15 రోజుల్లోనే నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. వాస్తవంగా ఆమె చేసే పనులు డ్యూటీ చార్టులో భాగం అయినప్పటికీ గతంలో ఇలాంటి వాతావరణం కార్యాలయంలో కనిపించలేదు. కార్యాల యానికి వచ్చే దస్త్రాలను తానే స్వయంగా పరిశీలిస్తున్నారు. ఎలాంటి అనుమానాలు వచ్చిన తక్షణమే వాటిని సంబంధిత ఉద్యోగులతో చర్చించి పరిష్కారం చూపుతున్నారు. మధ్యాహ్న భోజనం సైతం కార్యాలయంలోనే ముగించుకొని తక్షణమే విధుల్లోకి వెళ్ళటం ఆమె ప్రత్యేకత. మధ్యాహ్నం తర్వాత కార్యాలయం లో ఒక ఉద్యోగిని ప్రత్యేకంగా ఉంచి వివిధ పనుల కోసం కార్యాలయానికి వస్తున్న వాహనదారులకు అందించే సేవల విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీంతో కార్యాలయం నుంచి అందే సేవలు గతం కంటే మెరుగ్గా వాహనదారులకు అందుతున్నాయి. ఈమె పాలన ప్రారంభమైన 15 రోజుల్లోనే కిందిస్థాయి ఉద్యోగులు పూర్తిగా తమ పనితీరును మార్చుకున్నారు. ఏజెంట్లు కార్యాలయంలోకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

రవాణా శాఖ సేవలన్నీ పారదర్శకమే... అఫ్రీన్ సిద్ధిఖీ, ఖమ్మం ప్రాంతీయ రవాణా శాఖ అధికారి

రవాణా శాఖ అందించే అన్ని సేవలు పారదర్శకంగా కొనసాగుతాయి. దీనికోసం వాహనదారులు ఏజెంట్లను గాని, దళారులను గానీ ఆశ్రయించాల్సిన అవసరం లేదు. అన్ని డాక్యుమెంట్లు సరిగా ఉంటే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఎలాంటి సందేహాలు వచ్చినా మధ్యాహ్నం తర్వాత కార్యాలయానికి నేరుగా వచ్చి వాటిని నివృత్తి చేసుకోవచ్చు. వాహనదారులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు.

ఘనంగా అమరజీవి డాక్టర్ బోడేపూడి శ్రీకాంత్ జయంతి

- డాక్టర్ బోడేపూడి శ్రీకాంత్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం
- ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):

అందరికీ సుపరిచితుడు, పేద ప్రజల డాక్టర్ గా పేరొందిన చిన్న పిల్లల వైద్యులు అమరజీవి బోడెపూడి శ్రీకాంత్ 55వ జయంతి వేడుకల సందర్భంగా నగరంలోని బాలాజీ నగర్ నిఖిల్ హాస్పిటల్ వద్ద భారీ వైద్య శిబిరాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వాళు ళ మాట్లాడుతూ బోడెపుడి శ్రీకాంత్ ప్రజా వైద్యుడిగా అనేక సేవలు జిల్లాలో ప్రజలతో పాటు జిల్లా పరిసర ప్రాంత ప్రజానికానికి చాలా దగ్గర వాడని వారన్నారు. వారు అనారోగ్య కారణం చేత మనందరికీ దూరమైనప్పటికీ ఇంకా మన మధ్య ఉన్నట్టుగా ఉందని వారు పేర్కొన్నారు. వారు యావత్ కుటుంబం మొదటి నుంచి పేదల కోసం ఈ పని చేసిందని వారు కొనియాడారు. కుటుంబ సభ్యులతో కలిసి బోడపూడి శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తల సేమియా బాధిత పిల్లల కోసం 121 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోడెపుడి శ్రీకాంత్ సతీమణి మాధురి, కుమారుడు శశాంక్, కుమార్తె వినీల మరియు ప్రముఖ వైద్యులు సి. భారవి, యాలమాచలి రవీంద్ర నాథ్, కురపాటి ప్రదీప్, అసాధారణ, సుమంత్, సురేష్ బాబు, పరుచూరి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కమర్త మురళి, సాద రమేష్ రెడ్డి, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్,బండి రమేష్, ఎస్. నవీన్ రెడ్డి, జబ్బార్, తిరుపతి రావు, శశాంక్ మిత్రులు యల్లంపల్లి సందీప్, తమ్మినేని సంఘ మిత్ర, తమ్మినేని శివ, సాకేత్, యువజన, విద్యార్థి సంఘ నాయకులు బషీరుద్దిన్, చింతల రమేష్, ప్రవీణ్తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

ఆర్ఎం చొరవతో స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ - ఉత్తర్వులు జారీచేసిన ఆర్ఎం వెంకన్న

ఖమ్మం, ఫిబ్రవరి 28,(జనంసాక్షి) :

ఖమ్మం రీజియన్ పరిధిలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు రీజినల్ మేనేజర్ సీహెచ్. వెంకన్న శుభవార్త చెప్పారు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ను విడుదల చేస్తూ శుక్రవారం రోజు ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆర్టీసీ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. వాస్తవానికి గత ఏడాది జూలై చివరినాటికే ఈ ఇంక్రిమెంట్ ఉద్యోగులకు కలపాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల ఆలస్యమైంది. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ ఇంక్రిమెంట్ ను అర్టిసి ఉద్యోగులకు కలుపుతారు. అయితే గత ఆర్ఎం హయాంలో ఈ ఇంక్రిమెంట్ కలపాల్సి ఉండగా, వాయిదా పడింది. నాటి నుండి రీజియన్ లోని ఉద్యోగులు ఈ స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఆర్ఎం గా బాధ్యతలు చేపట్టిన వెంకన్న దృష్టికి ఈ సమస్య వచ్చింది. వెంటనే ఉద్యోగులకు సానుకూలంగా స్పందించిన ఆయన ఇంక్రిమెంట్ ను కలుపుతూ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఫలితంగా ఖమ్మం రీజియన్ పరిధిలోని ఆరు డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు (డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికులు) 143 మందికి ఇంక్రిమెంట్ కలవనుంది.

లి ఇంక్రిమెంట్ పొందినవారు డిపోల వారీగా

ఖమ్మం - 44
మధిర - 15
సత్తుపల్లి - 32
భద్రాచలం - 14
మణుగూరు - 11
కొత్తగూడెం - 21

లి ముషీరాబాద్, కాచిగూడ, గోదావరిఖని డిపోల్లో ఖమ్మం రీజియన్ నుంచి డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ముగ్గురికి ఈ ఇంక్రిమెంటును కలిపారు.

కుక్కల దాడిలో 120 గొర్రెల మృత్యువాత

ప్రభుత్వం ఆదుకోనీ నష్టపరిహారం చెల్లించాలని బాధితుడి వేడుకోలు

తుంగతుర్తి ఫిబ్రవరి 28 (జనంసాక్షి):

కుక్కల దాడిలో 120 గొర్రెలు మృతి చెందిన విషాద సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలో తూర్పు గూడెం గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకున్నది గ్రామానికి చెందిన. బాధితుడు దా యం రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది సంవత్సరాలుగా గ్రామ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మామిడి తోటలో రక్షణగా ఇనుప కంచే ఏర్పాటు చేసుకొని అందులో గొర్రెల షెడ్ ఏర్పాటు చేసుకుని 300 పైగా గొర్రెలను పెంపకం చేస్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం సాయంత్రం గొర్రెలను షెడ్ల లో తొలి ,రాత్రి పది గంటలకు పని వారు ఉండి ఇంటికి వెళ్లి పోయారని తెలిపారు. అర్ధరాత్రి వీధి కుక్కలు గొర్రెలు చుట్టూ ఉన్న షెడ్ ఫెన్సింగ్ వైర్ కింద నుంచి మట్టిని తో డి ద్వారం చేసుకొని గొర్రెల షెడ్డులోనికి ప్రవేశించాయని అవి ఒక్కసారిగా గొర్రెలపై దాడి చేసి తమ ఇష్టాను రీతిగా 120 గొర్రెలను కరచి చంపి వాటి రక్తం త్రాగాయని తెలిపారు.. మరో 20 గొర్రెలను కరువగా తీవ్ర గాయాలు కావడంతో అవి చావు బతుకు మధ్యన కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. బుధవారం ఉదయం పని వారు షెడ్ లోకి వెళ్లి చూడగా గొర్రెలు చనిపోయి ఉండడం అందులో కొన్ని కుక్కలు గొర్రెల రక్తం తాగుతూ కనబడడం తో వాటిని పట్టుకోడానికి ప్రయత్నం చేశారని కానీ అవి తప్పించుకున్నట్లు తెలిపారు. సంఘటన స్థలానికి వెటర్నరీ అధికారులు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇంత పెద్ద సంఖ్యలో గొర్రెలు చనిపోవడంతో చుట్టుపక్క గ్రామాల వాళ్ళు షెడ్ దగ్గరకు వెళ్లి కన్నీరు పెడుతున్నారు. తాను గొర్రెల మృతితో 15 లక్షల పైగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తనను ఆదుకోని నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు ఇదిలా ఉండగా గత ఆదివారం రాత్రి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మేడిదల సోమల్లు కి చెందిన 18 గొర్రెలపై వీధి కుక్కలు దాడి చేసి చంపేశాయి దీంతో అతనికి రెండు లక్షల నష్టం వాటిల్లింది.

తొలిరోజు ప్రశాంతంగా

ఇంటర్ వార్షిక పరీక్షలు..

తుంగతుర్తి ఫిబ్రవరి 28 (జనంసాక్షి): మండల కేంద్రం లో నేడు ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఒక్క నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష సెంటర్లకు చేరుకొని నోటీస్ బోర్డులపై. తమ హాల్ టికెట్ నెంబర్ చూసుకొని తమకు కేటాయించిన గదులలోకి వెళ్లారు. గిరిజన గురుకుల పాఠశాలలో 196 మంది విద్యార్థులకు 181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 15 మంది విద్యార్థులు గేర్ హాజరు అయ్యారు . ప్రభుత్వ జూనియర్ కళాశాలలో259 మందికి. 247 పరీక్షకు హాజరు కాగా 12 మంది గైరాజరయ్యారు. ఈ వేరకు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా అధికారులు సెట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి ప్రశాంతంగా నిర్వహించారు.

సాధారణ ప్రసవాలను పెంచే దిశగా

ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలి

వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజీ డాక్టర్లతో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సమీక్ష

ఖమ్మం జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో సాధారణ ప్రసవాల పెంపుపై వైద్యా ధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజీ డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ ప్రసవాల శాతం పెంచేలా ప్రణాళికా బద్ధ చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 56 ప్రయివేటు ఆసుపత్రుల్లో 2023 సంవత్సరంలో 10,024 ప్రసవాలు జరగగా, ఇందులో 7,748 (77.29%) సి సెక్షన్ ఆపరేషన్తో జరగగా, 2315 (23.09%) మాత్రమే సాధారణ ప్రసవాలు జరిగాయి. ప్రయివేటు ఆసుపత్రు ల్లో 80 శాతం వరకు సి సెక్షన్ ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు జరుగుతున్నట్లు, ప్రత్యేక కార్యాచరణతో సాధారణ ప్రసవాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ దిశగా ప్రయివేటు ఆసుపత్రులకు ఎదురవుతున్న సమస్యలపై దృష్టి పెట్టి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టి, సాధారణ ప్రసవాలు చేపట్టేలా, ప్రభుత్వ యంత్రాంగం తరపున వారికి సహక రించాలన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంపొందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ ఆసుపత్రిలో సైతం సాధారణ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అధికంగా సీజెరియన్ ఆపరేషన్ నిర్వహించడాన్ని సమర్దించమని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పసి పిల్లల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రసవించిన తర్వాత మొదటి గంట సమయంలో అందించే ముర్రె పాలు కీలక పాత్ర పోషిస్తాయని, అధికంగా సీజెరియన్ ఆపరేషన్ జరగడం వల్ల కేవలం 36 శాతం పిల్లలకు మాత్రమే ముర్రే పాలు అందుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవం చేసే అవకాశం ఉన్నప్పటికీ చిన్న చిన్న కారణాలు చూపుతూ సిజేరియన్ ఆపరేషన్ల వైపు వెళు తున్నారని, వీటిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి సీజెరియన్ ఆపరేషన్ సంబంధించి సమగ్ర వివరాలు, నివేదిక సమర్పించాలని, ప్రతి నివేదికను ఆడిట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గర్భం దాల్చింది మొదలు పరీక్షల కొరకు వైద్యుల పర్యవేక్షణలో వుంటారని, ఎప్పటి కప్పుడు వారి ఆరోగ్య స్థితిని పరీక్షిస్తూ, సాధారణ ప్రసవం ప్రయోజనాలు, సి సెక్షన్ ఆపరేషన్ల వల్ల కలిగే అనర్థాలపై గర్భిణీకి, గర్భిణీ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో గర్భిణిల వివరాలు వైద్య శాఖ దగ్గర వుంటాయని, వాటి ప్రకారం చెకప్ ఏ రోజున చేయాల్సివుంది, చేయించుకున్నారా లేదా అనేది ప్రతి గర్భిణీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇడిడి ప్రకారం ప్రతి రోజు ఎంతమంది వున్నారు, వారి ఆరోగ్య పరిస్థితిని గమనించాలని, సరైన సమయంలో ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. 12 ఆసుపత్రు లలో ఎక్కువగా సిజేరియన్ కాన్పులు జరగడం గమనించిడం జరిగినదని, దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆసుపత్రుల యాజమాన్యాలను కలెక్టర్ తెలిపారు. సాధారణ ప్రసవాల శాతం పెరగని ఆస్పత్రులపై తగు చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా?సుబ్బారావు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్, ఆర్.ఎం.ఓ రాంబాబు, డా?బాబు రత్నాకర్, ఢా?రాధిక, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజిస్టులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పై సమీక్ష సమావేశం: ఎమ్మెల్యే సామెల్

తిరుమలగిరి ఫిబ్రవరి 28 జనంసాక్షి:

తుంగతుర్తి నియోజకవర్గంలో గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ బుధవారం నాడు ఆయన నివాసంలో మిషన్ భగీరథ ఏఈ డిఇ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు తుంగతుర్తి నియోజకవర్గంలోని 297 గ్రామపంచాయతీ మరియు ఆవాస గ్రామాలలో మైనర్ రిపేర్ వాటర్ సప్లై కి ఒక కోటి 70 లక్షలు సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారని ఇట్టి డబ్బులను అధికారులు గ్రామాలలో ప్రజలకు తాగునీటికి ఖర్చు చేయాలని సూచించారు గ్రామాలలో వేసవికాలం సమీపిస్తున్న సందర్భంగా మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు గ్రామాలలో మంచినీటి సమస్య ఎదురైతే అధికారులు బాధ్యత వహించాలని ఆయన సూచించారు నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా చూడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు అరుణ్ కుమార్ వై శ్రీనివాసరావు డి ఈ లు రజినిధర్ గుండురావు ఏ ఇ లు అసిస్టెంట్ ఏలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

సూర్యాపేటకు చెందిన సీనియర్ ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించారు. బుధవారం హైదరాబాదు లోని రవీంద్రభారతిలో జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16వ స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా జర్నలిజం విభాగం లో పిహెచ్ డిపట్టా, గోల్డ్ మెడల్ అందు కున్నారు. తెలుగు న్యూస్ చానల్స్ లో ఉదయం ప్రసారమయ్యే రాజకీయ చర్చలు - ఒక అధ్యయనం అనే అంశంపై బంటు కృష్ణ పరిశోధన పూర్తి చేశారు. 2016-17 సంవత్సరానికి గాను పిహెచ్డీ, జర్నలిజం విభాగంలో యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో కృష్ణను గోల్డ్ మెడల్ వరించింది. యూనివర్సిటీ వీసీ తంగేడ కిషన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్ కుమార్, గైడ్ కడియాల సుధీర్ కుమార్, అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.తాను సాధిం చిన ఈ ఘనతను జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సమీకరించు బోధించు, పోరాడు అన్న భారత రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు అంకితమిస్తున్నట్టు చెప్పారు. మానవత్వపు పరిమళాలు విరాజిల్లే సమానత్వ జీవితం కోసం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి కృషి చేయాలని, కేవలం విద్య ద్వారానే అన్ని సాధ్యమవుతాయని అన్నారు.గత 30 సంవత్సరాలుగా వివిధ పత్రికలలో పలు హోదాలలో పని చేశారు.టీయూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. జర్నలిజంలో బంగారు పతకం సాధించిన కృష్ణను తోటి జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు అభినందించారు.

కోదాడ ఎంపీపీగా మల్లెల రాణి ఎన్నిక

కోదాడ రూరల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):

కోదాడ ఎంపీపీగా చింత కవిత రాజీనామా చేయడంతో కొంతకాలం ఇన్చార్జ్ ఎంపీపీగా రెడ్లకుంట గ్రామానికి చెందిన ఎంపీటీసీ మల్లెల. రాణి నేటి వరకు కొనసాగారు. కాగా ఈరోజు జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆర్డీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడంతో ఎంపీపీగా మల్లెల.రాణి ని నియమిస్తూ ఆర్డిఓ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీపీ మల్లెల రాణి మాట్లాడుతూ తాను ఎంపీపీగా ఎన్నిక అయ్యేందుకు సహకరించిన మంత్రి. ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డికి, ఎంపీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులువారిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రామచంద్ర రావు,రావు,జడ్పీటీసీ కృష్ణకుమారి, ఎంపీటీసీలు సౌజన్య, బాలకృష్ణ,క్రాంతి కుమార్,హిమబిందు, సాదినేని. అప్పారావు, ఓరుగంటి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేటీఎం బాస్ విజయ్ శేఖర్ శర్మకు ఊరట!

ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు చెందిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్)పై ఆర్‌బీఐ ఆంక్షలు విధించింది. అయితే, ఆ ఆంక్షలు పేటీఎంపై ఏమాత్రం ప్రభావం చూపించడం లేదంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. గురుగావ్‌కు కేంద్రంగా బిజినెస్ కన్సల్టింగ్ అండ్ సర్వీస్ కంపెనీ డేటామ్ ఇంటెలిజెన్స్.. పీపీబీఎల్‌పై ఆర్‌బీఐ చర్యలు పేటీఎంపై ఎలాంటి ప్రతికూల ప్రభావాన్ని చూపలేకపోయాయని తెలిపింది. ఇప్పటికీ 59 శాతం మంది వ్యాపారస్తులు పేటీఎంనే వినియోగిస్తున్నట్లు స్పష్టం చేసింది. డేటామ్ ఇంటెలిజెన్స్ ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు 12 నగరాల్లో 2వేల మందిని సర్వే చేసింది. అందులో ఈ ఫలితాలు వచ్చినట్లు పేర్కొంది. అంతేకాదు ఈ సర్వేలో పీపీబీఎల్‌పై ఆర్‌బీఐ తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోబోతుందోనని తెలుసుకునేందుకు 21శాతం మంది వ్యాపారస్థులు ఎదురు చూస్తున్నారు. 13 శాతం మంది పేటీఎం నుంచి ఇతర పేమెంట్ అప్లికేషన్‌లను వినియోగించేందుకు సిద్ధమయ్యారు.

పేటీఎంకే మా మద్దతు

దీంతో పాటు 76 శాతం మంది నగదు చెల్లింపుల కోసం పేటీఎంను ఉపయోగించేందుకు మద్దతు పలుకుతుండగా 41 శాతం మంది ఫోన్‌పే, 33 శాతం మంది గూగుల్‌పే, 18 శాతం మంది భారత్ పేని ఉపయోగిస్తున్నారు. సర్వే చేసిన 58 శాతం వ్యాపారులకు పేటీఎంకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆ తర్వాత ఫోన్‌పేకి 23 శాతం, గూగుల్ పేకి 12 శాతం, మూడు శాతం భారత్‌పే వైపు మొగ్గు చూపుతున్నారు. పేటీఎంపై నమ్మకం.. కారణం అదే ఆర్‌బీఐ వరుస కఠిన నిర్ణయాలతో పేటీఎం భారీగా నష్టపోతుంది. అయినప్పటికీ ఆర్‌బీఐ ఆంక్షల తర్వాత పేటీఎం ప్రతినిధులు వ్యాపారస్థులతో వరుసగా భేటీ అవుతున్నారు. దీంతో వ్యాపారుల్లో పేటీఎంపై నమ్మకం కొనసాగడానికి కారణమని సర్వే నివేదిక హైలెట్ చేసింది.

పరిమితంగానే ప్రభావం

ఇక 71 శాతం మంది వ్యాపారులు పేటీఎం ప్రతినిధిని సంప్రదించిన తర్వాత చెల్లింపుల కోసం పేటీఎంని ఉపయోగించడం కొనసాగించాలనే నమ్మకంతో ఉన్నారు. కేవలం 11 శాతం మంది మాత్రమే పేటీఎంపై నమ్మకం సన్నగిల్లింది. మిగిలిన 14 శాతం మంది ఇప్పటికీ మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నారు' అని డేటామ్ ఇంటెలిజెన్స్ సర్వే తెలిపింది. దీన్ని బట్టి ఆర్‌బీఐ చర్యల ప్రభావం పేటీఎంపై పరిమితంగా ఉంది. నష్టాన్ని తగ్గించడానికి పేటీఎం వ్యాపారులతో మంతనాలు జరుపుతుండగా.. వ్యాపారులు సైతం ప్రత్యామ్నాయాలపై నిర్ణయం తీసుకునే ముందు వేచి చూసే ధోరణి కొనసాగుతుంది.

సునీల్ భారతీ మిట్టల్‌కు అరుదైన గౌరవం

- కింగ్ చార్లెస్ 3 చేతుల మీదుగా నైట్ హుడ్ పురస్కారం



ఢిల్లీ: భారతీ ఎంటర్ప్రైజెస్ వ్యవస్థాపకుడు సునీల్ భారతీ మిట్టల్ కు అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్ ప్రభుత్వం నుంచి ప్రతిష్టా త్మక పురస్కారం నైట్హుడ్ ఆయనను వరించింది. నైట్హుడ్ ఇచ్చి సునీల్ భారతీ మిట్టల్ను బ్రిటన్ ప్రభుత్వం సత్కరించింది. కింగ్ ఛార్లెస్ 3 చేతుల మీదుగా సునీల్ మిట్టల్ ఈ అవార్డును అందుకున్నారు. కింగ్ చార్లెస్ చేతుల మీదుగా నైట్ హుడ్ అవార్డు అందుకున్న తొలి భారతీయుడిగా సునీల్ భారతీ మిట్టల్ నిలిచారు.

నైట్ హుడ్ అందుకోవడంపై సునీల్ మిట్టల్

బ్రిటన్ ప్రభుత్వం పలు రంగాల్లో విశేష సేవలు అందించిన విదేశీ పౌరులను అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన నైట్ కమాండర్ ఆఫ్ మోస్ట్ ఎక్సెంట్ ఆర్డర్ ఆఫ్ బ్రిటిష్ అంపైర్ అవార్డుతో గౌరవిస్తుంది. నైట్ హుడ్ అందుకోవడంపై సునీల్ మిట్టల్ మాట్లాడుతూ.. తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. కింగ్ చార్లెస్ 3 నుంచి అత్యున్నత పురస్కారం అందుకోవడం తనకు దక్కిన గౌరవం అన్నారు. యూకే, భారత్ మధ్య ఎన్నో ఏళ్ల నుంచి గుడ్ రిలేషన్ ఉందన్నారు. భారత్, యూకే మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సునీల్ భారతీ మిట్టల్ అందుకున్న అవార్డులు, పురస్కారాలు సునీల్ మిట్టల్ సేవలు గుర్తించిన భారత ప్రభుత్వం 2007లో పద్మభూషణ్ తో సత్కరించింది. 2008లో జిఎస్ఎం అసోసియేషన్ చైర్మన్ అవార్డు, 2006లో ఆసియా వ్యాపారవేత్త ఆఫ్ ది ఇయర్ ఫార్చ్యూన్ మ్యాగజైన్, టెలికాం పర్సన్ ఆఫ్ ది ఇయర్ వాయిస్, డేటా మ్యాగజైన్ (ఇండియా), సిఇఓ ఆఫ్ ది ఇయర్, ఫ్రాస్ట్ మరియు సుల్లివన్ ఆసియా పసిఫిక్ ఐసిటి అవార్డులు అందుకున్నారు. 2005లో ఉత్తమ ఆసియా టెలికాం సిఇఓ టెలికాం అవార్డు వరించింది. ది ఆసియన్ అవార్డ్స్ లో ఫిలాంత్రోపిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సునీల్ భారతీ మిట్టల్ అందుకున్నారు.

మారుతీ సుజుకీ డీలర్లకు బ్యాంక్ రుణాలు

న్యూఢిల్లీ: వాహన తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా తాజాగా యూనియన్ బ్యాంక్‌తో ఒక అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా మారుతీ సుజుకీ డీలర్లకు యూనియన్ బ్యాంక్ రుణ సాయం చేస్తుంది. దేశవ్యాప్తంగా 4,000 పైచిలుకు మారుతీ విక్రయ శాలల్లో వాహనాల నిల్వకు కావాల్సిన నిధుల సమీకరణ అవకాశాలను ఈ భాగస్వామ్యం మెరుగుపరుస్తుందని సంస్థ మంగళవారం ప్రకటించింది. డీలర్ నెట్‌వర్క్‌ను పెంపొందించడంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు మారుతీ సుజుకీ ఇండియా మార్కెటింగ్, సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ తెలిపారు. 2008 నుంచి మారుతీ సుజుకీ, యూనియన్ బ్యాంక్ మధ్య బంధం కొనసాగుతోంది.

3,00,000 పైచిలుకు కస్టమర్లకు యూనియన్ బ్యాంక్ వాహన రుణం సమకూర్చింది.



పిండం వయసును నిర్ధారించే ఏఐ..

గర్భంలోని పిండం వయసును అత్యంత కచ్చితత్వంతో లెక్కించే ఒక కృత్రిమ మేధ (ఏఐ) పరికరాన్ని ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తలు తయారు చేశారు. ఇది నిర్దిష్టంగా భారతీయ అవసరాలకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఇది మూడు నెలలు పైబడిన పిండం వయసును లెక్కించడానికి సాయపడుతుంది. పరిశోధనలో ఫరీదాబాద్‌లోని ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (టీహెచ్ఎస్‌టీఐ) పరిశోధకులు కూడా భాగస్వాములయ్యారు. పిండం వయసును కచ్చితత్వంతో నిర్ధారించడం చాలా అవసరం. దానివల్ల గర్భిణికి సరైన సంర క్షణ అందించేందుకు ఉపయోగపడు తుంది. అలాగే కాన్పు తేదీని కూడా నిర్దిష్టంగా అంచనా వేయవచ్చు. తాజా ఏఐ పరికరానికి 'గర్భిణి-జీఏ2' అని పేరు పెట్టారు. భారతీయ జనాభా డేటాను ఉపయోగించి రూపొందిన తొలి ఏఐ సాధనం ఇదే కావడం విశేషం. ప్రస్తుతం పశ్చిమ దేశాల జనాభా కోసం రూపొందించిన ఒక సూత్రం ఆధారంగా పిండం వయసును లెక్కిస్తున్నారు. మూడు నెలలు నిండాక దీన్ని వర్తింపజేస్తే.. ఫలితంలో తప్పు రావొచ్చు. భారతీయ జనాభాలో పిండం ఎదుగుదలలో ఉన్న వైరుధ్యాలే ఇందుకు కారణం.

బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్‌లు

ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్‌లను నమోదు చేసింది. వరుసగా ఐదవ రోజు మళ్లీ పుంజుకొని రెండేళ్ల గరిష్ఠానికి చేరుకుంది. దీంతో బుధవారం ఒక్కో బిట్ కాయిన్ ధర 60వేల డాలర్ల మార్కుకు చేరుకుంది. ఫలితంగా ఈ ఫిబ్రవరి నెలలో బిట్‌కాయిన్ విలువ 39.7శాతం పెరిగినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి.

తాజా ట్రేడింగ్‌తో బిట్‌కాయిన్ 4.4శాతం వృద్ధిని సాధించింది. దీంతో డిసెంబర్ 2021లో అత్యధిక స్థాయిలో ఉన్న ఒక్కో బిట్ కాయిన్ విలువ 59,259వేల డాలర్లకు పైకి చేరుకుంది. అదే సమయంలో మరో ప్రముఖ క్రిప్టోకరెన్సీ ఈథర్ 2.2శాతం పెరిగి 3,320కి చేరుకుంది. ఇది రెండేళ్ల గరిష్ట స్థాయిని తాకింది. ఫిబ్రవరి 26న బిట్‌కాయిన్ రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలంలో గరిష్ట స్థాయికి చేరుకుని 57,000డాలర్లను దాటింది. కాయిన్ డెస్క్ ప్రకారం నవంబర్ 2021 తర్వాత తొలిసారిగా గణనీయంగా 57,000డాలర్ల మార్కును తాకింది. అయితే, మార్కెట్‌లో నెలకొన్న భయాలతో ఇది ఆ తర్వాత సుమారు 56,500 డాలర్లకు తగ్గింది. తాజాగా మరోసారి తిరిగి పుంజుకుని 60వేల డాలర్ల మార్క్‌ను దాటి రికార్డ్‌లు సృష్టించింది. క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ బిట్‌సేవ్ సీఈఓ జఖిల్ సురేష్ ప్రకారం.. ఎఫ్‌టీఎక్స్ సంఘటన తర్వాత నవంబర్ 2022లో బిట్‌కాయిన్ దాని కనిష్ట స్థాయిల నుండి 200 శాతానికి పైగా పెరిగినట్లు చెప్పారు.

బైజూస్ రూ.4,419 కోట్ల నిధుల మళ్లింపు

ప్రస్తుతం ఆర్థిక అనిశ్చితిని ఎదుర్కొంటూ బైజూస్ సంస్థ మూలధనం కోసం రైట్స్ ఇష్యూకు వెళ్తుండడం తెలిసిందే. అయితే బైజూస్ అమెరికాలోని ఒక రహస్య హెడ్జ్ ఫండ్‌లోకి 533 మిలియన్ డాలర్లు(దాదాపు రూ.4,419 కోట్లు) మళ్లించిందని ఆ సంస్థ ఇన్వెస్టర్లు ఆరోపించారు. సంస్థ ఇప్పటికే 200 మిలియన్ డాలర్లు రైట్స్ ఇష్యూ కోసం నమోదు చేసుకున్నందుకు దీనిపై స్టే ఇవ్వాలని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)ను కోరారు. ఇన్వెస్టర్ల విజ్ఞప్తిపై మూడు రోజుల్లోగా రాతపూర్వక సమాధానం ఇవ్వాలంటూ బైజూస్‌కు ఎన్‌సీఎల్‌టీ ఆదేశాలు జారీ చేసింది. దాంతో తీర్పును రిజర్వ్ చేసింది. రైట్స్ ఇష్యూ ద్వారా వచ్చిన నిధులను కంపెనీలోకి జొప్పించాలని ప్రమోటర్లు భావిస్తున్నారు. బుధవారంతో ఈ రైట్స్ ఇష్యూ ముగియనుంది. ఈ నేపథ్యంలో రైట్స్ ఇష్యూను కొనసాగించాలా వద్దా అనే అంశంపై చర్చలు జరుతున్నట్లు తెలిసింది. అయితే కంపెనీ అధీకృత మూలధనాన్ని పెంచితేనే రైట్స్ ఇష్యూ జరుగుతుందని, అందుకు అసాధారణ సర్వసభ్య సమావేశం(ఈజీఎమ్)లో వాటాదార్లు 51% మెజారిటీతో అంగీకారం తెలపాల్సి ఉంటుందని.. ఇవన్నీ ఇంకా జరగలేదని వాటాదార్లు వాదిస్తున్నారు.

కంపెనీ రైట్స్ ఇష్యూకు వెళ్లడం చట్టవ్యతిరేకమని.. అందుకే స్టే కోరుతున్నామని ఇన్వెస్టర్లు ఎన్‌సీఎల్‌టీ విచారణలో తెలిపినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కంపెనీకి ఇన్వెస్టర్లు అవాంతరాలు సృష్టిస్తున్నారని బైజూస్ యాజమాన్యం వాదించిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

లక్షల కోట్ల అప్పులు.. వొడాఫోన్ ఐడియా నిధుల బాట

న్యూఢిల్లీ: మొబైల్ టెలికం రంగ దిగ్గజం వొడాఫోన్ ఐడియా భారీ స్థాయిలో నిధుల సమీకరణ చేపట్టనుంది. ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత సెక్యూరిటీలు, ఇతర రుణ మార్గాల ద్వారా రూ. 45,000 కోట్లు సమీకరించేందుకు కంపెనీ బోర్డు తాజాగా ఆమోదముద్ర వేసింది. రూ. 2.1 లక్ష కోట్ల భారీ రుణ భారంతో కుదేలైన కంపెనీ మనుగడ కోసం పలు సమస్యలను ఎదుర్కొంటోంది. త్రైమాసికవారీగా నష్టాలు ప్రకటించడంతోపాటు.. వినియోగదారులను కోల్పోతోంది.

ఏప్రిల్‌లో బోర్డ్ భేటీ...

నిధుల సమీకరణ నిర్వహణ కోసం బ్యాంకర్లను ఎంపిక చేసేందుకు యాజమాన్యానికి అధికారాలనిస్తూ బోర్డు తీర్మానించింది. దీనిలో భాగంగా ఏప్రిల్ 24న వాటాదారుల సమావేశాన్ని నిర్వహించనుంది. వాటాదారుల అనుమతి తదుపరి త్రైమాసికంలో ఈక్విటీ నిధుల సమీకరణను పూర్తి చేయనున్నట్లు వొడాఫోన్ ఐడియా తెలియజేసింది.

జాతీయం అంతర్జాతీయం

పాక్ బీజేపీకి శత్రు దేశం.. మాకు పొరుగు దేశం

బెంగళూర్ : కర్నాటక కాంగ్రెస్ నేత బీకే హరిప్రసాద్ బుధవారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ బీజేపీకి శత్రుదేశం కావచ్చని, తమకు కాదని ఆయన స్పష్టం చేశారు. కాషాయ పార్టీకి పాక్ శత్రుదేశమైనా, కాంగ్రెస్ పార్టీ మాత్రం పాక్‌ను పొరుగు దేశంగానే పరిగణిస్తుందని హరిప్రసాద్ పేర్కొన్నారు. కర్నాటక రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం అనంతరం అసెంబ్లీలో పాక్ అనుకూల నినాదాలు చేశారని బీజేపీ ఆరోపించిన నేపథ్యంలో హరిప్రసాద్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ శత్రు దేశం అంటున్నారు. లాహోర్‌లోని జిన్నా సమాధిని సందర్శించి, ఆయన వంటి సెక్యులర్ నాయకుడు మరొకరు లేరని చెప్పిన ఎల్‌కె అద్వానీకి ఇటీవల వారు భారతరత్న ప్రదానం చేశారు. అప్పుడు పాకిస్తాన్ శత్రు దేశం కాదా? అని హరిప్రసాద్ శాసనమండలిలో మాట్లాడుతూ కాషాయ పార్టీని నిలదీశారు. కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

కేంద్రానికి లొంగిపోయిన జగన్

- రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు
- చంద్రబాబును తొంగదీసుకునే యత్నాలు
- దర్యాప్తు సంస్థలతో కేంద్రం దాడులు దారుణం
- సిపిఐ నేత నారాయణ ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :

ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఎప్పుడో కేంద్రానికి లొంగిపోయాడని, కేంద్రం ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను వాడి విపక్షాలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 17 ఏ కత్తి పెట్టి చంద్రబాబును లొంగదీసుకోవలనే ప్రయత్నం చేస్తోందన్నారు. పిరికిపంద రాజకీయాలు చేసేవారు రాజకీయా ల్లో ఉండటం సరికాదని, సొంత ప్రయోజనాలకోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టొద్దని ఆయన అన్నారు. జగన్ తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, జగన్ తన తండ్రి పేరు చెడగొట్టేందుకే పుట్టాడన్నారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాటం చేశారని, విభజన హామీలు అమలు చేయకపోయినా.. బీజేపీ కాళ్ళు పట్టుకోవడం దారుణమని నారాయణ అన్నారు.

స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టకండిని హితవు పలికారు. కేంద్ర బీజేపీ సర్కార్ అడ్మినిస్ట్రేషన్ ను ఉపయోగించుకొని ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేస్తుందని నారాయణ అన్నారు. లిక్కర్ స్కాం కేసులో అసలు నిందితులను వదిలి కేజీవ్రాల్ టీంను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. రాముడు, కృష్ణున్ని అడ్డంపెట్టుకుని ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలకు మేలు చేసి ఉంటే ఇన్ని జిమ్మిక్కులు చేయాల్సిన అవసరం వచ్చేదికాదన్నారు. 'మోదీ సర్కార్ ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను వాడి విపక్షాలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది. 17 ఏ కత్తి పెట్టి చంద్రబాబును లొంగదీసుకోవాలనే ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఎప్పుడో కేంద్రానికి లొంగిపోయాడు. రూ.45 వేల కోట్లు దోచి..11 కేసుల్లో నిందుతుడిగా ఉన్న ఆయనపై చర్యలు లేవు. పిరికిపందలు రాజకీయాల్లో ఉండటం సరికాదు, స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టొద్దు. జగన్ తన తండ్రి పేరు చెడగొట్టేందుకే పుట్టాడు. కాంగ్రెస్ సీపీఐ, సీపీఎం కలిసి బీజేపీ, చంద్రబాబు, జగన్ లకు వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. దేవుళ్లను కలిసే మోదీ సమస్యల్లో ఉన్న ప్రజలను ఎందుకు కలవరు? విగ్రహాలు తెచ్చానని గొప్పలు చెప్పుకునే ప్రధాని.. లక్షల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వాళ్లను ఎందుకు వెనక్కి తీసుకురాలేకపోతున్నాడో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కర్నాటక విధానసౌధలో పాక్ అనుకూల నినాదాలు

నిజమని తేలితే చర్య తీసుకుంటా : సిఎం సిద్దరామయ్య

బెంగళూరు, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : కర్ణాటక రాజ్యసభ ఎన్నికల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కొందరు పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేశారంటూ బీజేపీ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. బీజేపీ ఆరోపణలు నిజమని తేలితే ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి రిపోర్ట్ రావాల్సి ఉందని, దేశ వ్యతిరేక నినాదాలు చేయడం వాస్తవమని అందులో తేలితే ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. బెంగళూరు సిటీ పోలీసులు మంగళవారం రాత్రి సుమోటో కేసు కూడా నమోదు చేసిన నేపథ్యంలో సిద్ధ రామయ్య తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, విధానసౌధలో కాంగ్రెస్ మద్దతు దారులు పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు చేశారని ఆరోపిస్తూ కర్ణాటక అసెంబ్లీ వెలుపల బీజేపీ మద్దతుదారులు నిరసనకు దిగారు. పాక్ అనూకూల నినాదాల ఘటనపై విధాన సౌధ పోలీస్ స్టేషన్‌లో కూడా బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వర స్పందిస్తూ, టీవీ ఛానెల్స్ నుంచి వీడియో ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారని, తదుపరి విచారణ కోసం దానిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని చెప్పారు. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నాసిర్ హుసేన్ విజయం సాధించినట్టు అధికారులు ప్రకటించగానే విధానసౌధలో నాసిర్ వెనుకనే ఉన్న ఓ వ్యక్తి పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేసినట్టు బీజేపీ ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను హుసేన్ ఖండించారు. తన అనుచరులు నాసిర్ సాబ్ జిందాబాద్ అనే నినాదాలు మాత్రమే చేశారని చెప్పారు. పాక్ అనుకూల నినాదాల విషయంపై నేను ఇంటికి వెళ్తుండగా ఒక మీడియా సంస్థ నాకు ఫోన్ చేసి అడిగింది. జనం మధ్యలో నేను ఉన్నాను. అలాంటి నినాదాలు ఏవీ నేను వినలేదు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తారు' అని హుసేన్ తెలిపారు.

ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు మోడీ శంకుస్థాపన

శాస్త్రవేత్తలను డిఎంకె గౌరవించడం లేదని ఆగ్రహం

చెన్నై, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :

తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో ఇస్రో లాంచ్ ప్యాడ్ కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారంనాడు శంకుస్థాపన చేశారు. అయితే, అనూహ్యంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం కోసం డీఎంకే ప్రభుత్వం ఇచ్చిన 'ఇస్రో' యాడ్ తీవ్ర దుమారం రేపింది. ప్రధాని మోదీ సహా, బీజేపీ నేతలు డీఎంకేను తప్పుపట్టగా, తూత్తుకుడి ఎంపీ కనిమొళి సొంత పార్టీని సమర్థించారు. ఇస్రో సెకెండ్ ల్యాంచ్ ప్యాడ్ శంకుస్థాపన సందర్భంగా తమిళనాడు పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్థానిక పత్రికలకు ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి మోదీ, తమిళనాడు సీఎం స్టాలిన్, ఇతర డీఎంకే నేతలతో పాటు చైనా జాతీయ జెండాతో ఉన్న రాకెట్ కనిపించడంతో దుమారం రేగింది. దీనిపై బీజేపీ చీఫ్ అన్నామలై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే నిబద్ధత, దేశ సౌరభౌమత్వం విస్మరణను ఇది తలపిస్తోందని, గత తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు డీఎంకే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం అధికార డీఎంకేపై నిప్పులు చెరిగారు. డీఎంకే పనిచేయకపోవడమే కాకుండా తప్పుడు క్రెడిట్ ఆపాదించుకుంటోందని, కేంద్రం పథకాలపై వాళ్ల స్టిక్కర్లు అంటించుకున్నారని, ఇస్రో లాంచ్‌ప్యాడ్‌పై చైనా స్టిక్కర్ అంటించి క్రెడిట్ వారికి ఆపాదిస్తున్నారని విమర్శించారు. అంతరిక్ష రంగంలో భారతదేశ ప్రగతిని అంగీకరించేందుకు వాళ్లు (డీఎంకే) సిద్ధంగా లేదన్నారు. అంతరిక్ష రంగంలో భారత విజయాలను ప్రపంచానికి చాటేందుకు ఇష్టపడటం లేదని, మన శాస్త్రవేత్తలను, మన అంతరిక్ష కేంద్రాన్ని కూడా విమర్శిస్తున్నారని తప్పుపట్టారు. వాళ్లు చేసిన తప్పదాలకు శిక్ష విధించే సరైన సమయం ఇదేనని అన్నారు. చైనా రాకెట్ యాడ్‌పై మోదీ వ్యాఖ్యలను డీఎంకే ఎంపీ కె.కనిమొళి తిప్పికొట్టారు. యాడ్ ఫోటోలో ఆర్ట్ వర్క్ చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలిదని అన్నారు. చైనాను శత్రుదేశంగా భారత్ ప్రకటించినట్టు తాను అనుకోవడం లేదని చెప్పారు. 'మన ప్రధాని చైనా ప్రధానిని ఆహ్వానించాను. కలిసి మహాబలిపురం వెళ్లారు. నిజాన్ని ఒప్పుకోవడానికి మీరు (ప్రధాని) సిద్ధంగా లేనందునే సమస్యను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మీరు చేస్తున్నారు' అని కనిమొళి వ్యాఖ్యానించారు.

కెనడాలో మయామవుతున్న పాక్ ఎయిర్ హోస్టెస్

ఇస్లామాబాద్: పాకిస్థాన్ ఎయిర్ హోస్టెస్‌లు కెనడాలో మాయమవుతున్నారు. తాజాగా కెనడాలో విమానం ల్యాండ్ అయ్యిన తర్వాత ఒక ఎయిర్ హోస్టెస్ రూమ్ నుంచి అదృశ్యమైంది. పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ (పీఐఏ)కు ధన్యవాదాలు చెబుతూ ఒక నోట్ ఉంచింది. పీఐఏలో ఎయిర్ హోస్టెస్‌గా పని చేస్తున్న మరియమ్ రజా సోమవారం ఇస్లామాబాద్ నుంచి టొరంటో చేరుకున్న విమానంలో విధులు నిర్వహించింది. అయితే ఆ విమానం తిరుగు ప్రయాణంలో ఆమె డ్యూటీకి హాజరుకాలేదు. దీంతో పాక్ విమాన అధికారులు అప్రమత్తమయ్యారు. మరియమ్ బస చేసిన రూమ్‌లో వెతికారు. పీఐఏ యూనిఫామ్‌తోపాటు థ్యాంక్యూ పేరుతో ఉన్న నోట్‌ను ఆ రూమ్‌లో గుర్తించారు. ఆమె ఉద్దేశపూర్వకంగా మాయమైనట్లు పీఐఏ అధికారులు గ్రహించారు. కాగా, పాకిస్థాన్ ఎయిర్ హోస్టెస్‌లు కెనడాలో మాయం కావడం ఇదే తొలిసారి కాదు. చాలా కాలంగా ఈ ట్రెండ్ కొనసాగుతున్నది. 2022లో నలుగురు, 2023లో ఏడుగురు ఫ్లైట్ సిబ్బంది కెనడాలో మాయమయ్యారు. ఈ ఏడాది జనవరిలో పీఐఏ ఫ్లైట్ అటెండెంట్ ఫైజా ముఖ్తార్ కూడా కెనడాలో అదృశ్యమైంది. తాజాగా మరియమ్ రజా మాయమైంది. అదృశ్యమవుతున్న పీఐఏ ఎయిర్ హోస్టెస్‌లు కెనడాలో ఆశ్రయం పొంది అక్కడ స్థిరపడుతున్నట్లు తెలుస్తున్నది.

ప్రత్యేకహోదాతోనే ఎపికి మనుగడ

- తిరుపతిలో మార్చి1 కాంగ్రెస్ డిక్లరేషన్ సభ
- మీడియా సమావేశంలో వెల్లడించిన షర్మిల

విజయవాడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : అనంతపురం సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఒక అద్భుత పథకం ప్రకటించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అది రూ.5 వేల రూపాయలు అర్హులైన మహిళలకు అందే పథకమని చెప్పారు. ఆ ఇంటి మహిళ అకౌంట్ లోనే డబ్బు క్రెడిట్ అవుతుందని అన్నారు. ఇందిరమ్మ అభయం అనే ఈ పథకం ద్వారా డబ్బు ఇంటిని బాగా చూసుకునే మహిళలకే దక్కుతాయని చెప్పారు. అందుకే ఆ సొమ్మును వారి చేతుల్లోనే పెడుతున్నాం. రాజశేఖరరెడ్డి ఒక చేత్తో సంక్షేమం, ఒక చేత్తో అభివృద్ధి అందించారు కనుకనే అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. ఏపీ కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక హోదా డిక్లరేషన్ 1న జరిగే తిరుపతి సభలో ప్రకటించనున్నాం. ప్రత్యేక హోదా అంశాన్ని అందరూ అధికారం కోసమే వాడుకున్నారు. మోదీ పద

సందేశాత్మక సినిమా ప్రదర్శన

జమ్మికుంట(జనంసాక్షి): బుధవారం జమ్మికుంటలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేజీబీవీ 'నిల్‌బట్టేసనాట " అనే సందేశాత్మక సినిమాని ప్రదర్శించడం జరిగింది జమ్మికుంట మండల విద్యాధికారి మాట్లాడుతూ విడపు శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు నేడు కేజీబీవీలో ఈ సినిమాను ప్రదర్శించడం జరిగిందని తెలుపుతూ పనిమనిషి పిల్లలు పని మనుషులుగా కాకుండా కలెక్టర్ కావచ్చు అనే గొప్ప సందేశంతో కూడుకున్నదని తెలిపారు. అదేవిధంగా పరీక్షల సమయం లో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉన్నట్లయితే గొప్ప విజయాన్ని పొందవచ్చు అనేటువంటి సూచన కూడా ఈ చిత్రంలో ఇచ్చారని తెలిపారు. దీనిని పీపుల్ ఫర్ ఇండియా నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ నుండి జి.అరవింద్ వైస్ ప్రెసిడెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ,ఉపాధ్యాయినులు,210 మంది విద్యార్థినిలు తిలకించినారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జమ్మికుంట(జనంసాక్షి):జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జమ్మికుంట లోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ .వి.ఎస్. జనార్ధన రావు విచ్చేసి మాట్లాడుతూ పాఠశాలలో 100కు పైగా ఎగ్జిబి షన్ లో ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ టీచర్లను ప్రత్యేకించి అభినందించారు. సైన్స్ టీచర్స్ మాట్లాడుతూ విద్యార్థులం దరూ కూడా సైన్స్ లో నేర్చుకున్న విషయా లను ఈ విధంగా ప్రదర్శించినప్పుడు మండల విద్యాధి కారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలోఈ కార్యక్రమాన్ని నిర్వహించినం దుకు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, సైన్సు ఉపాధ్యాయులు వి. స్రవంతి, కే. ప్రతిభ పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీశైలం తరహాలో వేములవాడ శైవక్షేత్రం

అన్నివిధాలా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు • ఆధ్యాత్మిక శోభతో ఘనంగా మహా శివరాత్రి జాతర

ప్రత్యేక పాసుల విధానం రద్దు.. ప్రత్యేక దర్శనానికి రూ.300: రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/ వేములవాడ ఫిబ్రవరి 28(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆధ్యాత్మిక శోభతో ఘనంగా మహా శివరాత్రి జాతర నిర్వహించాలనీ, ప్రత్యేక పాసుల విధానం రద్దు చెసి,ప్రత్యేక దర్శనానికి రూ 300 టికెట్ల జారి చేయాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కట్టుది ట్టమైన ఏర్పాట్లు, జాతర అనంతరం శైవ క్షేత్రమైన వేములవాడను శ్రీశైలం తరహాలో అభివృద్ధి చేసేం దుకు ప్రణాళికలు రూపొందించాలనీ సూచించారు. దాతల సహాయంతో 500 అతిథి గృహంలు నిర్మిం చేలా కార్యాచరణ చేపట్టాలని, భవిష్యత్తులో భక్తులకు నిత్య అన్నదానం ఏర్పాటుకు కృషి చేయాలని చెప్పా రు. మార్చి 7 నుంచి మార్చి 9 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహిం చేందుకు చేస్తున్న ఏర్పాట్లను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి బుధవా రము రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి శాఖల వారీగా రివ్యూ నిర్వహిం చారు. పూజ లలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా స్వామి వారి పూజలు ఘనంగా జరగా లని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. మార్చి 7 నుంచి మార్చి 9 వరకు వేములవాడకు ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, మహాలక్ష్మి పథకం నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. ఆలయానికి సమీపంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలు, పొలాలను రైతుల సంపూర్ణ సహకారంతో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడకు వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని, రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని, రోడ్ల పక్కన ఉన్న బావులకు ఫెన్సింగ్ లు ఏర్పాటు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాభా రతం శివపు రాణం మొదలగు భక్తి పర్యంతమైన కార్యక్రమాలు జరిగేలా చూడాలని, జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వ యంతో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.

తిరుపతిలో అవలంబించే విధానాలు పాటించండి

దాతలకు కల్పించే సదుపాయాల అంశంలో వేముల వాడ ఆలయ కమిటీ శ్రీశైలం, తిరుపతిలో అవలం బించే విధానాలను ఇక్కడ అవలంబించాలని మంత్రి పొన్నం అన్నారు. వేములవాడలో ఉన్న అన్నదాన సత్రం, అక్కడ ఉన్న సిబ్బంది తదితర వివరాలతో నివేదిక తయారు చేయాలని, భవిష్యత్తులో భక్తుల సహాయంతో వేములవాడలో సైతం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేసి స్వామి దర్శించుకునే భక్తులకు ప్రతిరోజు అన్నదానం చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత దుర్వాసన ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. మంత్రి, ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహిం చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సమావేశం అనంతరం ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సమావేశంలో ఎస్పీ అఖీల్ మహాజన్, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, డిఎస్పి. నాగేంద్ర చారి, ఆలయ ఈఓ కృష్ణా ప్రసాద్, జిల్లా స్థాయి లోని అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వం..ఎఐటీయూసీ సంఘం గప్పాలు కొడుతున్నయ్..

గోదావరిఖని(జనంసాక్షి):సింగరేణి కార్మికులకు రూ.కోటి ఇన్సూరెన్స్ కల్పించా మని రాష్ట్ర ప్రభుత్వం,ఎఐటీయూసీ, కార్మిక సంఘం గప్పాలు కొడుతున్నాయని సీఐటీయూ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం గోదావ రిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజారెడ్డి మాట్లాడా రు.ఎస్ఆర్‌పీ గనిలో ప్రమాదం జరిగిన క్రమంలోనే అన్ని కార్మిక సంఘాలు సమ్మె చేస్తే 2022లోనే కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్‌పై అప్పటి డైరెక్టర్-పా, ఇప్పటి సీఅండ్ఎండీ బలరాంనాయక్ సమక్షంలో ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకుల మేనేజర్ల సమక్షంలో అగ్రిమెంటును చేసుకున్నారన్నారు.సింగరేణిలో గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరిగాయని, గెలిచిన సంఘాలకు సింగరేణి యాజమాన్యం ఎందుకు గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని రాజారెడ్డి నిలదీశారు.కార్మిక సంఘా లుగా గెలిచిన నాడే సీఎల్‌సీ నుంచి గుర్తింపు పత్రం వచ్చిందన్నారు.అయినా సిం గరేణి యాజమాన్యం ఇవ్వడానికి ఎందుకు సంకోచిస్తుందోనని రాజారెడ్డి పేర్కొన్నా రు.దీనికి వెనుక పెద్ద కుట్ర ఉన్నదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నా యన్నారు .రెండు సంవత్సరాల కాలానికి గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరిగాయని, నాలుగు సంవత్సరాలుగా ఉండేందుకు గెలిచిన సంఘాలు ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోందని రాజారెడ్డి ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థలో విచ్చలవిడిగా అవినీతి జరిగిందని ఆరోపణలున్న నేపథ్యంలో..ఈ ప్రభుత్వంలో మరింత అవినీతి పెరిగిందని తెలిపారు.గతంలో మెడికల్ అన్‌ఫిట్‌కు రూ.5లక్షలు వసూలు చేస్తే..ప్రస్తుతం రూ.7లక్షలకు పైగా దళారులు తీసుకుం టున్నారని రాజారెడ్డి తెలిపారు.గెలిచిన సంఘాలకు ఎలాగు గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వని సింగరేణి యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాధాన్యత కల్పించాలని రాజారెడ్డి డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థలో అవినీతి నిర్మూలించ డానికి ప్రభుత్వం, సింగరేణి సీఅండ్ఎండీ ప్రత్యేక చొరవతీసుకోవాలన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, విజయ్ కుమార్, దాసరి సురేష్, సానం రవి, ప్రసాద్, సిహెచ్ రవీందర్ రెడ్డి, రాంప్రసాద్, రాము, పాల్గొన్నారు.

సైన్స్ మనిషి జీవితంలో ఒక భాగం

విద్యార్థులు లక్ష్యం సాధనకు శ్రమించాలి

హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్

హుజూరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకై శ్రమించాలని, సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ముందుగా సివీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సైన్స్ ఎక్స్ పో (ఎగ్జిబిషన్) ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సైన్స్ మనిషి జీవితంలో ఒక భాగమని స్పష్టం చేశారు. విజ్ఞాన శాస్త్రానికి సీవీ రామన్ చేసిన సేవలను గుర్తు చేశారు. సైన్స్ ఎగ్జిబిషన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని అన్నారు. సివి రామన్, శ్రీనివాస రామానుజన్, అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ ఉపాధ్యాయులను తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య ,ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ మంద శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జీ తిరుమల, ప్రీ ప్రైమరీ ఇంచార్జీ స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి:ఎంఈఓ

విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి:కమిషనర్..

గోదావరిఖని, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :రామగుండం నగరపాలక సంస్థ పరిధి కళ్యాణ్‌నగర్ ఆపిల్ కిడ్స్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సైన్స్-డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ గాలి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రామగుండం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, విశిష్ట అతిథులుగా మండల విద్యాధికారి పి.సంపత్‌కుమార్, వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, కార్పొరేటర్ బాల్ రాజ్‌కుమార్,నాయకులు పెద్దల్లి ప్రకాష్ హాజరయ్యారు.విద్యార్థులు తయారుచేసిన సృజనాత్మకమైన వివిధ రకాల వైజ్ఞానిక ప్రదర్శన తిలకించారు.ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనిత,ఇంచార్జీలు అరుణ, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

బండి.. నోరు అదుపులో పెట్టుకో!

- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు.
- అయోధ్యలో ఉన్న రాముడే దేవుడా!
- కొండగట్టులో, వేములవాడ రాజన్న ఆలయంలో ఉన్నది దేవుళ్లు కాదా..
- కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్‌రావు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు బుధవారం రోజు నగరంలోని మైత్రి హోటల్ లో పత్రికా విలేక రుల సమావేశం లో మాట్లాడుతూ... రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లి ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ యం.పి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పొన్నం వైఖరిని తీవ్రంగా ఖండించడంతో పాటు బండి సంజయ్ ని ఉద్దేశించి ఓటమి భయంతో నీకు మతి భ్రమించినట్టుందని శ్రీరాముడు మీ ఒక్కరికే కాదని మాకూ, ఈ దేశ ప్రజలందరికీ దేవుడే అని వారి పుట్టుక గురించి గానీ, అక్షింతల గురించి గానీ మంత్రి పొన్నం ప్రభాకర్ అనని మాటలను అన్నట్టుగా చిత్రీకరించి, దేవుని చాటున దిగజారుడు రాజకీయాలు చేస్తున్నావని ఓటమి భయంతో, దుగ్ధతో అనని మాటలను అన్నట్టుగా చిత్రీకరించి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నావు ఇది కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు అత్యంత దురదృష్టకరమన్నారు. శ్రీరాముడు తన తల్లినే కాకుండా పినతల్లులను కూడా ఎంతో గౌరవించేవారని ఇంతకు నీవు నిజమైన శ్రీరాముని భక్తునివేనా? మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం చూసి నిజమైన రామభక్తులు నిన్ను అసహ్యించుకుంటున్నారని శ్రీరాముడు మర్యాద రామన్న అని ఎవరినీ బాధపెట్టేలా పల్లెత్తు మాట అనలేదని శ్రీరాముడి పేరు మీద ఓట్లు దండుకుందామనే ఏకైక ఆలోచన ఉన్న నీకు ఆయన మర్యాద లక్షణాల్లో ఒక్కటి కూడా ఎందుకు అబ్బలేదో నీ మనస్సాక్షిని ప్రశ్నించుకోమ్మని తెలిపారు. నేను నీకు బస్తీమే సవాల్ విసురుతున్నా.. నాకు కాంగ్రెస్ పార్టీ గనక అవకాశం ఇస్తే, నిన్ను మట్టి కరిపించి, కరీంనగర్ ను కోహినూర్ కరీంనగర్ గా చేయకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని పొన్నం ప్రభాకర్ గురించి మట్లాడే హక్కు నీకు ఏమాత్రం లేదని ఆయన బలహీనవర్గాల నుంచి ఎదిగొచ్చిన నాయకుడని నిత్యం ఆ వర్గాల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి, బీసీల కులగణను కూడా స్వాగతించలేని వ్యక్తివి నీవన్నారు. పొన్నం ప్రభాకర్ తెలంగాణ పోరాట యోధుడు, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర అమోఘం అని తెలంగాణ కోసం సొంత పార్టీని సైతం ధిక్కరించాడని పార్లమెంటులో తెలంగాణ వ్యతిరేకుల పెప్పర్ స్ప్రే దాడిని సైతం ఎదుర్కొన్నాడని ఒక్కసారి కూడా ఇప్పటికీ జై తెలంగాణ అనని వ్యక్తివి నీవని నీకు ఆయనకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. నీవా పొన్నం గురించి మాట్లాడేది? పార్లమెంటులో పొన్నం ప్రభాకర్ 850 ప్రశ్నలు వేస్తే.. నీవు ఎన్నేసినవయా? ఐదేళ్లలో పట్టుమని 57 ప్రశ్నలు వేసి కరీంనగర్ పార్లమెంటు పరువు తీశావని కరీంనగర్ అభివృద్ధి కోసం ఎంపీ ల్యాడ్స్ నిధులు అందరి కన్నా తక్కువ ఖర్చుపెట్టిన ఘనత నీకే దక్కుతుందని చేతిలో ఉన్న నిధులు కూడా సరిగా ఖర్చుపెట్టడానికి చేతగాని, మనసు రాని వ్యక్తివన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా నీకు ఇంకా బుద్ధి రాలేదని నీ సత్తా ఎంటో ఆ ఎన్నికల్లోనే తేలిపోయిందని ఇష్టం వచ్చిన ప్రేలాపనలు పేలితేనే స్టేట్ ప్రెసిడెంట్ పదవి కూడా ఊడబీకి నీ స్థానం ఏంటో నీ పార్టీ వాళ్లే చూపెట్టారని కబర్ధార్ ఇంకోసారి మా పొన్నం ప్రభాకర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. బీజేపీ పార్టీ జాతీయ జనరల్ సెక్రటరై ఉండి బాతకాలు కొడుతూ గాలిమోటార్లో తిరుగుతూ నీ స్వంత నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయిన నీవు తక్షణమే ఎంపీ టికెట్ త్యాగం చెయ్యి, ఎంతో మంది సీనియర్లైన రామకృష్ణారెడ్డి, సుగుణాకర్రావు, బాస సత్తన్న, ప్రతాప్, రామకృష్ణలాంటి సీనియర్లకు అవకాశం ఇవ్వకుండా ఏ మాత్రం నైతిక విలువలు పాటించకుండా సీటును పట్టుకుని వేలాడుతున్నావన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్, నాయకులు అబ్దుల్ రెహమాన్, ముద్దం తిరుపతి గౌడ్, రామిడి రాజీ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహమ్మద్ అమెర్, జీడి. రమేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కృష్ణవేణి'లో సైన్స్ ఎగ్జిబిషన్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి(జనంసాక్షి): వేములవాడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్లు కుమ్మరి శంకర్, ఇప్పపూల వినోద్, పాఠశాల కరస్పాం డెంట్ సన్నిది వెంకట కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో ఉన్న వైజ్ఞానిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించవచ్చన్నారు.పాఠశాల విద్యార్థు లు 180 వర్కింగ్ మాడల్స్ విద్యార్థులు తయారు చేయ డం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యా యుడు కళ్యాణ్ కుమార్,విద్యార్థుల తల్లితండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

'కృష్ణవేణి' విద్యా సంస్థలో సైన్స్-డే వేడుకలు

గోదావరిఖని, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) : స్థానిక 'కృష్ణవేణి' విద్యాసంస్థలో డాక్టర్ సి.వి.రామన్ జయంతి పురస్కరించుకొని సైన్స్-డే వేడుకలు నిర్వహిం చారు.బుధవారం జరిగిన కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు.ముందుగా సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం బర్త్-డే కేక్‌కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సి.వి.రామన్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సృజనాత్మకతకు సైన్స్ ఎగ్జిబిట్స్‌కు సంబంధించిన ప్రయోగాత్మకతమైన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మంజుల-శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇష్టంతో చదివితే ప్రతి సబ్జెక్టులో మంచి మార్కులతో ఉన్నత శిఖరాలను చేరవచ్చన్నారు.విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అభిరుచి చూపించి ఉన్నత స్థాయిలో నిలువాలని ఆకాంక్షిం చారు.ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారానే విద్యార్థుల సృజనాత్మకతను బయటికి తీయవచ్చని పేర్కొన్నారు.ఉపాధ్యాయ బృందాన్ని, విద్యా ర్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల యాజమాన్యం,విద్యార్థులు, పోషకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వార్షిక క్రీడాపోటీలు ప్రారంభం

గోదావరిఖని, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) : వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి సింగరేణి స్కూల్ వార్షిక క్రీడా పోటీలను 2023-24 జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌జీ-1 ఎస్ఓటు జియం ఎం.రామ్‌మోహన్ హాజరై పచ్చజెండా ఊపి పోటీలు ప్రారం భించారు.ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి రామ్‌మోహన్ మాట్లాడుతూ సింగరేణి స్థాయి వార్షిక క్రీడాపోటీల్లో 7వ తరగతి నుండి 10వ తరగతి 14 సంవత్సరాలలోపు బాలబాలికల 10 వ తరగతి చదివే బాలబాలికలకు 1500 మీటర్ల పరుగు పందెం, 800, 400, 200,100 పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్, జవాలిన్‌త్రో, డిస్క్ ఆర్చరి, త్రోబాల్, హైజంప్, లాంగ్ జంప్ తదితర ఆటల పోటీలను లాంచనంగా ప్రారంభించబడినవని ఇట్టి వాటిలో క్రీడాకారులు క్రీడా నైపుణ్యంలో ఎంతో ఆసక్తితో క్రీడాలయందు వివిధ మెలకువలతో ఆటలు ఆడాలని,క్రీడలు జీవితంలో ఎదుగుదలకు ఆత్మస్థైర్యానికి దోహదపడతాయన్నారు.ప్రతి ఒక్కరు క్రీడాస్ఫూర్తిని పొందాలని, ఓడిన వారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని లోటుపాట్లను సవరించుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, సియంఒఏఐ సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షులు మల్లేష్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, అధికారులు అభిలాష్, రాజాం, స్పోర్ట్స్ సూపర్ వైజర్స్ రమేష్, జాన్ వేస్లీ, నరేందర్ రెడ్డి,రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రినిటీ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్‌పై అవగాహన..

గోదావరిఖని, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :రామగుండం నగరపాలక సంస్థ పరిధి ఎన్టీపీసీలోని ట్రినిటీ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ఏఏస్ఐ, షీ-టీం ఇంచార్జీ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సదస్సును పెద్దపల్లి జిల్లా నెహ్రూ యువకేంద్ర (ఎన్‌వైకే) ఆధ్వర్యంలో చేపట్టారు.రోడ్డు సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా ఎన్టీపీసీ ట్రినిటీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సదస్సులో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఏస్ఐ మల్లారెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచిం చారు.వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి రోడ్డు భద్రతపై అన్ని విషయాలు తెలుసు కోవాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ గమనించాలన్నారు.అనంతరం విద్యార్థులకు పార్టిసిపెంట్ సర్టిఫికెట్స్ అందించారు.ఈ అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ యుగేందర్, షీ-టీం సభ్యులు స్నేహలత, సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తాజుద్దీన్, కార్యక్రమం ఆర్గనైజర్ సంకల్ప ప్రెసిడెంట్ సాయిశ్రీ, ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు కె.యాదవరాజు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే అర్హులందరికి రేషన్ కార్డులు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాఠశాల, వెంకటగిరిలో రూ.2.65 కోట్లతో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన ఆరు హామీల్లో ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. మరో రెండు హామీలు (ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్) కూడా అమల్లోకి తెచ్చార

చివరి టెస్టులో సీనియర్ ఆటగాళ్లకు రెస్ట్!

మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా భారత్, ఇంగ్లాండ్ మధ్య చివరి టెస్టు జరగనుంది. ఇక ఈ చివరి మ్యాచ్‌లో టీమిండియా పలు మార్పులతో బరిలోకి దిగనున్నట్టు తెలుస్తోంది. రాంచీ విజయం అనంతరం పలువురు సీనియర్ ఆటగాళ్లకు రెస్ట్ ఇవ్వాలని చూస్తోంది టీమ్ మేనేజ్‌మెంట్.రాంచీలో జరిగిన నాలుగో టెస్టుకు ఫాస్ట్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చింది టీమ్ మేనేజ్‌మెంట్. చివరి టెస్టుకు తిరిగి బరిలోకి దిగుతాడని తెలుస్తోంది. అలాగే ఆఖరి టెస్టులో బుమ్రా కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టగా.. రోహిత్ శర్మ రెస్ట్ తీసుకోనున్నాడని సమాచారం. అటు దేవదూత్ పడిక్కల్ టెస్టుల్లోకి అరంగేట్రం చేయనున్నాడు. అలాగే మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ కూడా దూరం కానున్నాడు. చివరి టెస్టుకు ఇంకా సమయం ఉండటంతో.. ప్రస్తుతం సెలవుల్లో ఉన్నారు టీమిండియా ప్లేయర్లు. వారంతా కూడా మార్చి 2న చండీగఢ్‌కు తిరిగి రానున్నారు. అలాగే టీమ్ ఇండియా, ఇంగ్లాండ్ జట్లు మార్చి 3న చార్టర్డ్ ఫ్లైట్‌లో ధర్మశాల చేరుకుంటాయి. ఇరు జట్లు ముమ్మరంగా ప్రాక్టీస్ మొదలుపెట్టనున్నాయి.

పాయింట్ల పట్టికలో ఆర్సీబీ అగ్రస్థానం

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్‌లో ఆడిన ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం రెండింట్లో మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. అయితే ఇప్పుడు రెండో సీజన్ లో మాత్రం స్మృతి మంధన్నా టీమ్ దూకుడు మంత్రం జపిస్తోంది. ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ఘన విజయాలు సాధించింది. లీగ్ లో యూపీ వారియర్స్ తో తొలి మ్యాచ్ ఆడిన ఆర్సీబీ జట్టు 2 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లో గుజరాత్‌ను ఓడించి లీగ్‌లో అజేయంగా కొనసాగింది. లీగ్‌లోని ఐదో మ్యాచ్‌లో ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై విజయం సాధించింది. గుజరాత్ నిర్దేశించిన 108 పరుగుల విజయ లక్ష్యాన్ని ఆర్సీబీ 45 బంతులు మిగిలి ఉండగానే 2 వికెట్లు కోల్పోయి సాధించింది. ఆర్‌సీబీ కెప్టెన్ స్మృతి మంధాన 43 పరుగులతో ఇన్నింగ్స్ ఆడగా, బౌలింగ్‌లో రేణుకా ఠాకూర్ 2, సోఫీ మోలినెక్స్ 3 వికెట్లు తీశారు. ఈ మ్యాచ్‌లో విజయంతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో ముంబై ఇండియన్స్‌ను అధిగమించింది. ఇప్పుడు ఆర్సీబీ టేబుల్ టాపర్‌గా నిలిచింది.ఆర్సీబీ జట్టు నెట్ రన్ రేట్ 1.665 కాగా మొత్తం 4 పాయింట్లు ఖాతాలో ఉన్నాయి. అదే సమయంలో, డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ కూడా ఆడిన రెండు మ్యాచ్‌లను గెలుచుకుంది. పాయింట్ల పట్టికలో 4 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది. ముంబై జట్టు నెట్ రన్ రేట్ 0.488. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రెండు మ్యాచ్‌లు ఆడింది, ఒకటి గెలిచింది, ఒకటి ఓడి 2 పాయింట్లు సాధించింది, ఆ జట్టు 1.222 నెట్ రన్ రేట్‌తో మూడో స్థానంలో ఉంది. మిగతా చోట్ల గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. ఈ రెండు జట్లూ ఇంకా ఖాతా తెరవకపోడంతో చివరి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి. మరి రాబోయే మ్యాచుల్లోనూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇదే జోరు కొనసాగిస్తుందో?లేదో? చూడాలి.



క్రికెటర్‌కు అభిమాని పెళ్లి ప్రపోజల్..

తమకు ఇష్టమైన ఆటగాళ్ల కోసం అభిమానులు ఏది చేయడానికైనా సిద్ధం అనే విధంగా ఉంటారు. క్రికెట్ మ్యాచ్ లు ఎక్కడ జరుగుతున్నా సరే.. అక్కడికి వెళ్లి సపోర్ట్ చేస్తుంటారు. ముఖ్యంగా.. భారతీయులు ఏ కంట్రీలో మ్యాచ్ జరిగినా వెళ్తుంటారు. ఇదిలా ఉంటే.. మ్యాచ్ మధ్యలో కొందరు అభిమానులు తమకు ఇష్టమైన ఆటగాళ్ల పేర్లను ప్లకార్డులపై రాసి చూపిస్తారు. వారి మనసులో ఏదనుకుంటారో దానిని ప్లకార్డుపై వ్యక్తపరుస్తారు. మహిళా ప్రీమియర్ లీగ్ మ్యాచ్ జరుగుతున్న క్రమంలో.. ఓ లేడీ క్రికెటర్ కు వీరాభిమాని పెళ్లి ప్రపోజల్ పెట్టాడు. అందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంతకీ ఆ లేడీ క్రికెటర్ ఎవరునుకుంటున్నారా.. ఆర్సీబీకి చెందిన ప్లేయర్ శ్రేయాంక పాటిల్. మంగళవారం(ఫిబ్రవరి 27)న గుజరాత్ జెయింట్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో ఓ ఇంట్రెస్టింగ్ సన్నివేశం కనిపించింది. ప్రేక్షకుల గ్యాలరీలో ఉన్న ఓ అభిమాని.. పెళ్లి ప్రపోజల్ చేశాడు. 'విల్ యూ మ్యారీ మీ శ్రేయాంక పాటిల్' అని ప్లకార్డుపై రాశాడు. అందులో రెడ్ హార్ట్ సింబల్ కూడా ఉంది.ఈ సీన్ బిగ్ స్క్రీన్ పై కనిపించగానే డగౌట్ లో కూర్చున్న ఆర్సీబీ ప్లేయర్లు నవ్వులు చిందించారు. శ్రేయాంక కూడా చిన్న స్మైల్ తో తన రిప్లైని ఇచ్చింది. ఈ ప్లకార్డులో అతని పేరు కన్నడలో ఉంది. దీన్ని బట్టి ప్రపోజ్ చేసిన యువకుడు స్థానికుడే అని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

సెంట్రల్ కాంట్రాక్టుల నుంచి ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ ఔట్

అనుకున్నట్టుగానే జరిగింది. ఆ ఇద్దరు స్టార్ బ్యాటర్లకు షాకిచ్చింది బీసీసీఐ. రంజీల్లో ఆడమని సూచించినా వినకపోవడంతో.. 2023-24 ఏడాదికి గానూ టీమిండియా సెంట్రల్ కాంట్రాక్టుల లిస్టు నుంచి ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్‌ను తొలగించింది.బీసీసీఐ ప్రకటించిన కాంట్రా క్టుల లిస్టులో ఎ గ్రేడ్‌లో నలుగురు ఆటగాళ్లు ఉండగా, ఎ గ్రేడ్‌లో ఆరుగురు ప్లేయర్స్.. బీ గ్రేడ్‌లో ఐదుగురు, సీ గ్రేడ్‌లో పదిహేను మంది క్రికెటర్లు ఉన్నారు. టీ20ల్లో దుమ్మురేపిన రింకూ సింగ్, తిలక్ వర్మలను సీ గ్రేడ్‌లో చేర్చింది బోర్డు.ఇక, ఎ గ్రేడ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఉన్నారు. వీరికి ప్రతీ ఏడాది రూ.7 కోట్లు చెల్లిస్తుంది బీసీసీఐ. వీటితో పాటు మ్యాచ్ ఫీజులు, బోనస్‌లు, ప్రైజ్‌మనీలు అదనంగా ఉంటాయి. అలాగే ప్లేయర్లకు సంబం ధించి ట్రైనింగ్ ఫెసిలిటీస్, మెడికల్ సపోర్ట్, ట్రావెల్ అలవెన్స్‌లను బోర్డు భరిస్తుంది. గ్రేడ్-ఏలో అశ్విన్, షమీ, సిరాజ్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా ఉండగా.. వీరికి బోర్డు సంవత్సరానికి రూ.5 కోట్లు చెల్లిస్తుంది. ఇక గ్రేడ్ బీలో ఉన్న సూర్యకుమార్ యాదవ్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్‌కు ఏడాదికి రూ.3 కోట్లు అందనున్నాయి.గ్రేడ్ సీలో ఉన్న రింకూ సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, జితేష్ శర్మ, వాషింగ్టన్ సుందర్, ముకేష్ కుమార్, సంజూ శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, కేఎస్ భరత్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేశ్ ఖాన్, రజత్ పటిదార్‌కు రూ.1 కోటి చొప్పున బీసీసీఐ చెల్లించనుంది.

ఈసారి ఆర్‌సీబీ ఐపీఎల్ టైటిల్ గెలవాలని కోరుకుంటున్నా

కలర్‌ఫుల్ క్రికెట్ టోర్నమెంట్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైంది. మార్చి 22న ప్రారంభమయ్యే ఐపీఎల్ సీజన్-17 తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్లు తలపడనున్నాయి. తాజాగా ఈ ధనా ధన్ లీగ్‌పై మిస్టర్ ఐపీఎల్ సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ షెడ్యూల్ ప్రకటించిన మాట్లాడిన రైనా ఈసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఈసారి కప్ గెలుస్తుందని ఎదురు చూస్తున్నానన్నాడు. 'విరాట్ కోహ్లీ ఆర్‌సీబీ ట్రోఫీ గెలవాలని కోరుకుంటున్నాను. ఈ వెయిటింగ్ టైమ్ అయిపోయిందని చెప్పొచ్చు. గత సీజన్‌లో విజయం సాధించింది. గత 16 ఏళ్లలో 3 సార్లు ఫైనల్లోకి అడుగు పెట్టిన ఆర్సీబీ.. చివరి దశలో తడబడుతోంది. 2009లో అనిల్ కుంబ్లే నాయకత్వంలో ఆర్‌సిబి జట్టు తొలిసారి ఫైనల్‌లోకి ప్రవేశించింది. కానీ ఫైనల్ మ్యాచ్‌లో డెక్కన్ ఛార్జర్స్‌పై 6 పరుగుల తేడాతో ఓడి ట్రోఫీని ముద్దాడే అవకాశాన్ని కోల్పోయింది. దీని తర్వాత 2011లో డేనియల్ వెట్టోరి నేతృత్వంలో ఆర్‌సీబీ ఫైనల్ ఆడింది. ఆ రోజు, CSKపై 58 పరుగుల తేడాతో ఓడిపోయిన ఆర్‌సీబీ తొలిసారి ఛాంపియన్‌గా నిలిచే అవకాశాన్ని కోల్పోయింది. 2016లో విరాట్ కోహ్లి నేతృత్వంలో ఆర్‌సీబీ ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. SRHతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ కేవలం 8 పరుగుల తేడాతో ఓడి తొలిసారి ట్రోఫీని గెలుచుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఇప్పుడు ఆర్‌సీబీ 17వ సీజన్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది.

మాథ్యూస్ హాఫ్ సెంచరీ

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్.. యూపీ వారియర్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడంలో విఫలమైంది. ముంబై ఓపెనర్ హేలీ మాథ్యూస్ (47 బంతుల్లో 55, 9 ఫోర్లు, 1 సిక్సర్) అర్ధ సెంచరీతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. యూపీ బౌలర్లు ఆరంభం నుంచే ముంబైని కట్టడిచేశారు. ఈ మ్యాచ్‌లో ముంబై రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ భుజం గాయం కారణంగా తప్పుకోవడంతో నటాలీ సీవర్ సారథిగా వ్యవహరిస్తోంది. పేసర్ షబ్నిమ్ ఇస్మాయిల్ స్థానంలో ఇస్సీ వాంగ్ ఆడుతోంది. 8 ఓవర్లలో 50 పరుగులు జోడించిన ఈ జోడీని గ్రేస్ హరీస్ ఔట్ చేసింది. ఆ తర్వాత వన్ డౌన్‌లో వచ్చిన స్టాండ్ ఇన్ కెప్టెన్ నటాలీ సీవర్ బ్రంట్ (14 బంతుల్లో 19, 2 ఫోర్లు) మాథ్యూస్‌తో సమన్వయ లోపం కారణంగా రనౌట్ అయింది. దీప్తి శర్మ వేసిన పదో ఓవర్లో మాథ్యూస్ మూడు బౌండరీలు బాది ముంబై స్కోరు వేగాన్ని పెంచింది. ఆమెనే వేసిన 14వ ఓవర్లో ఐదో బంతికి రెండు పరుగులు తీసి అర్ధ సెంచరీ పూర్తిచేసుకుంది. 14 ఓవర్లలో ముంబై స్కోరు వంద పరుగులు దాటింది.

ఐదో టెస్టుకు కేఎల్ రాహుల్ దూరం!

ఇంగ్లండ్‌తో జరిగే ఐదవ టెస్టుకు కూడా టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ దూరం కానున్నట్లు తెలు స్తోంది. రాహుల్ గాయం నుంచి పూర్తిగా కోలుకోక పోవడమే ఇందుకు కారణం. రాహుల్ సమస్య ఏమిటో బీసీసీఐ వైద్య బృందానికి అంతుచిక్కపోవడంతో అతడిని లండన్‌కు పంపింది. అక్కడి వైద్య నిపుణుల వద్ద రాహు ల్ చికిత్స పొందనున్నట్లు తెలుస్తోంది. రాహుల్ గాయంపై మార్చి 2 నాటికి బీసీసీఐకి ఓ క్లారిటీ రానుం దని ఓ జాతీయ మీడియా తమ కథనంలో పేర్కొంది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టు సిరీస్‌లో భాగంగా హైదరా బాద్‌లో జరిగిన టెస్టులో కేఎల్ రాహుల్ గాయపడ్డాడు. తొడకండరాలు పట్టేడయడంతో రెండు, మూడు, నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. ఇన్ని రోజులు బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షణలో చికిత్స పొందాడు. ధర్మశాల వేదికగా జరుగనున్న ఐదవ మ్యాచ్‌లోనైనా రాహుల్ మైదానంలో దిగుతాడని భావించగా.. గాయం మళ్లీ తిరగబెట్టినట్లు తెలుస్తోంది. రాహుల్ సమస్య ఏమిటో బీసీసీఐ వైద్య బృందానికి అంతుపట్టకపోవడం తో అతడిని లండన్‌కు పంపారు. అక్కడ స్కానింగ్ తీయనుండగా.. మరో రెండు రోజుల్లో అసలు సమస్య ఏంటో తెలియరానుంది. 'గత మూడు టెస్టులకు లోకేష్ రాహుల్ అందుబాటులో ఉంటాడనే అనుకున్నాం. అయితే తాను తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు రాహుల్ చెప్పాడు. ఇటీవల వికెట్ కీపింగ్ కారణంగా అతడిపై పనిభారం ఎక్కువైంది. రాహుల్ తొడ కండరాల నొప్పితో బాధపడుతున్నాడు. అతడి తాజా మెడికల్ రిపోర్టును ఇంగ్లండ్‌లో గతంలో ట్రీట్‌మెంట్ ఇచ్చిన డాక్టర్‌కు పంపించారు. నేరుగా చెకప్ చేసిన తర్వాతే సమస్య ఏమిటో తెలుస్తుందని డాక్టర్ చెప్పారు' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3-1తో గెలిచింది. మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా ఐదో టెస్టు ఆరంభం కానుంది.

గేమ్‌ఛేంజర్ మరింత ఆలస్యం

ట్రిపుల్ ఆర్ సినిమాతో ఇంటర్నేషనల్ వైడ్‌గా క్రేజ్ తెచ్చుకున్న హీరో రామ్ చరణ్ తన తరువాతి సినిమాని సెన్సేషనల్ డైరక్టర్ శంకర్ గేమ్ ఛేంజర్‌తో వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ నటిస్తున్నారు. చాలా కాలంగా షూటింగ్ జరపుకుంటున్న ఈ సినిమా ఒకనొక టైంలో 2024 సంక్రాంతికి రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూశారు. అంతేకాదు ఈ సినిమా గురించి అప్డేట్స్ ఇవ్వకుంటే..ఆత్మహత్య చేసుకుంటా అంటూ బెదిరింపు లేఖలు కూడా దర్శనం ఇచ్చాయి. అయితే డైరక్టర్ శంకర్‌కు ఉన్న డిమాండ్స్ మేరకు షూటింగ్ ఇబ్బందులు, ఇంకా కొన్నిటెక్నీకల్ కారణాల వల్ల సంక్రాంతికి రిలీజ్ కాకపోడంతో పాటు ఎలాంటి అప్డేట్ కూడా ఇవ్వలేదు. దీంతో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఎప్పుడనే విషయాన్ని మూవి టీమ్ సస్పెన్స్‌లో ఉంచుతూ.. షూటింగ్ మీద పోకస్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో మేకర్స్ అఫిసియల్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. అయితే,అక్టోబర్‌లో దసరా కనుకగా రిలీజ్ చేస్తారని చరణ్ ఫ్యాన్స్ ఆశపడ్డారు. కానీ, ఇప్పుడు అది కూడా కష్టంగా మారిందని తెలుస్తుంది. ఎందుకంటే దసరాకి ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా వస్తుండటంతో గేమ్ చేంజర్ మూవీని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేయాలనీ డిసైడ్ అయినట్లు సమాచారం. డైరెక్టర్ శంకర్..కమల్ హాసన్ ఇండియాన్ 2 కూడా తెరకెక్కిస్తుండటంతో..గేమ్ చేంజర్ లేట్ కు అసలైన కారణం అని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ వరల్డ్ వైడ్ గా ఫేమస్ అయిన చరణ్..తనదైన కోణంలో సినిమాలు తీసే శంకర్ కలిసొచ్చే ఈ సినిమా ఇండస్ట్రీ ఆల్ టైం హిట్ గా చూడాలనేది ఫ్యాన్స్ కోరిక. ఈ సినిమాను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తుండగా..బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో అంజలి, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.యస్ యస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

మార్చి 1న వస్తోన్న చారి 111

'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. టీజీ కీర్తికుమార్ దర్శకత్వంలో అదితీ సోనీ నిర్మించిన ఈ చిత్రం మార్చి 1న విడుదలవుతోంది. అదితీ సోనీ మాట్లాడుతూ? నిర్మాతగా 'చారి 111' నా తొలి సినిమా. వైవిధ్యమైన కథతో తీసిన మంచి వినోదాత్మక చిత్రమిది. వెన్నెల కిశోర్ కామెడీని ప్రతి ఒక్కరు ఎంజాయ్ చేస్తారు' అన్నారు. మళ్లీ మొదలైంది' సినిమా తర్వాత నేను చేసిన ద్వితీయ చిత్రం 'చారి 111'. ఇదొక స్పై యాక్షన్ కామెడీ జానర్ ఫిల్మ్ అన్నారు టీజీ కీర్తికుమార్. ఈ సినిమాలో ఒక్కటే పాట ఉంది. ఈ పాటని అద్భుతంగా రాయడానికి మూడు నెలల సమయం తీసుకున్నానని అన్నారు రామజోగయ్య శాస్త్రి. తెలుగులో నాకు తొలి చాన్స్ ఇచ్చిన యూనిట్‌కి థ్యాంక్స్ అన్నారు సంయుక్తా విశ్వనాథన్. ఈ సినిమాకు మ్యూజిక్ అందించడం హ్యాపీగా ఉందని అన్నారు సైమన్ కె. కింగ్.

పుష్ప-2కు భారీగా ఖర్చు

ప్రస్తుతం ఇండియాలో మోస్ట్ అవైటెడ్ మూవీ ఏదైనా ఉందా? అంటే అది పుష్ప-2 అనే చెప్పాలి. లెక్కల మాస్టార్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్‌లో 2022 డిసెంబర్‌లో వచ్చిన పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తగ్గేదేలే.. అంటూ బన్నీ చెప్పిన డైలాగ్ దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు తెగ నచ్చేసింది. ఈ సినిమా సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీలో ఇంటర్వెల్ సీన్ గంగమ్మ జాతర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఇంటర్వెల్ సీన్ కోసమే మేకర్స్ రూ.50 కోట్లు ఖర్చుపెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. గంగమ్మ జాతర సీక్వెన్స్ దాదాపు 25 నిమిషాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో మూవీ ఎంత గ్రాండ్‌గా ఉంటుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చిత్తూరు, తిరుపతిలోని ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుండగా.. తిరుపతిలోని స్థానిక గంగమ్మ జాతరలోని సంప్రదాయాన్ని సుక్కు ఈ సినిమాలో చూపించనున్నాడు.

ఖడ్గమృగం తెచ్చి... నన్ను సొంతం చేసుకోండి

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ బంపరాఫర్ ఇచ్చింది. తనకు ఒక ఖడ్గమృగాన్ని తెచ్చి బహుమతిగా ఇస్తే మీ సొంతం అయిపోతానని చెప్పేసింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎందుకంటే అనుపమ లాంటి అమ్మాయి ఆఫర్ ఇస్తే ఎవరు కాదంటారు చెప్పండి. కచ్చితంగా ఆ గిఫ్ట్ కొనిచ్చేస్తారుగా. ఇంతకీ అనుపమ ఏం చెప్పింది? అసలేం జరిగింది? మలయాళ 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన అనుపమ.. 'అఆ' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'కార్తికేయ 2' తదితర చిత్రాలు చేసింది. రీసెంట్‌గా రవితేజ 'ఈగల్'లో కీలక పాత్రలో కనిపించింది. ఈమె సూపర్ హాట్‌గా నటించిన 'టిల్లూ స్క్వేర్' త్వరలో థియేటర్లలోకి రానుంది. సినిమాల సంగతి పక్కనబెడితే సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటే అనుపమ.. అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఓ ఖడ్గమృగం పిల్లకి సంబంధించిన ఓ వీడియోని పోస్ట్ చేసి, దీన్ని ఎవరైనా తనకు బహుమతిగా ఇస్తే తను వాళ్ల సొంతమైపోతానని చెప్పింది. అంటే డేటింగ్ లేదా పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా చెప్పింది. ఇప్పుడీ క్యాప్షన్‌పై ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.

పోచర్ వెబ్‌సీరిస్ చూసి మహేశ్ బాబు ఎమోషనల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్'. ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఎవరైనా ఏనుగులను అలా ఎలా చంపగలరు. వారికి మానవత్వం లేదా? అలా చేస్తున్నప్పుడు వారి చేతులు వణకడం లేదా? ఈ క్రైమ్-థ్రిల్లర్ చూస్తున్నప్పుడు నా మైండ్ లో ఇవే ప్రశ్నలు తిరుగుతూ ఉన్నాయి. ఈ జెంటిల్ జెయింట్స్ ని కాపాడుకునేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు పోరాడాలి అంటూ మహేష్ రాసుకొచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మలయాళ నటులు నిమిషా సజయన్, రోషన్ మథ్యూ, దివ్యేంద్ర భట్టాచార్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు ఎమ్మీ అవార్డు విన్నర్ రిచీ మెహతా దర్శకత్వం వహించాడు. అమెజాన్ ప్రైమ్ లో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఏనుగు దంతాల స్మగ్లింగ్‌తో పాటు, అడవుల్లో వన్య ప్రాణులపై దాడుల చేసే వారిపై ఈ సిరీస్ వచ్చింది. ఇక వారిని పట్టుకునేందుకు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు, కార్మికులు, లోకల్ పోలీసులు ఎం చేశారు అనేది ఈ సిరీస్ కథ.

బండి సంజయ్.. నా తల్లిని రాజకీయాల్లోకి లాగుతావా?

- ఐదేండ్లలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?
- అసలు పుస్తెల విలువ నీకు తెలుసా..!
- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : బండి సంజయ్ తనను వ్యక్తిగతంగా, తన కుటుంబ సభ్యులు ఆవేదన చెందే విధంగా వ్యాఖ్యలు చేశాడని, తన తల్లిని రాజకీయాల్లోకి లాగడం సరికాదని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని ఆయన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాముని పేరు చెప్పి ఓట్లు ఆడుకుంటూ భాజపా మార్కెటింగ్ చేసుకుంటుదని మంత్రి విమర్శించారు. రాముడి గురించి ఎక్కడైనా నేను తప్పుగా మాట్లాడితే సజీవ దహనానికి సిద్ధంగా ఉంటానన్నారు. అమ్మకు పుట్టినవా అని అనలేదని బండి సంజయ్ అంటున్నాడు, అమ్మను రాజకీయాల్లోకి తీసుకువచ్చింది ఎవరనీ ప్రశ్నించారు. హుస్నాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద బతికున్న మా అమ్మను పట్టుకొని తప్పుగా బండి సంజయ్ మాట్లాడాడని, దీనితో తన తల్లి ఆత్మ ఘోషిస్తుందనీ బండి సంజయ్ అన్నారన్నారు. ఇన్నేళ్ల రాజకీయంలో వేములవాడ మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు తో విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా కుటుంబాలను ఏనాడు విమర్శించలేదన్నారు. తన తల్లి రోజుకు నాలుగు సార్లు నాకు ఫోన్ చేస్తుందనీ ఎక్కడికి వెళ్లినా ఆశీర్వదిస్తుందన్నారు. పేపర్ల ముందు మీడియా ముందు బండి సంజయ్ దొంగ జపాలు చేస్తు నటిస్తున్నాడననీ, ఐదేళ్ల లో ఎంపీగా చేసిన అభివృద్ధిపై చర్చకు రమ్మంటే సంజయ్ రావడం లేదన్నారు. ఉపాధి హామీ నిధులు, రోడ్లు అభివృద్ధి కాదన్నారు. హిందువుని చెప్పుకుంటున్న బండి సంజయ్ వేములవాడ దేవస్థానంకి ఏం చేసాడో చెప్పాలన్నారు. పెళ్ళాం పుస్తెలు అమ్ముకొని ఎన్నికల్లో పోటీ చేసిన అంటున్న బండి సంజయ్ కు పుస్తెల విలువ తెలుసా అని ప్రశ్నించారు. పుస్తెలు అమ్ముకున్న బండి సంజయ్ మూర్ఖుడన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన బండి సంజయ్ ఎంపీగా రాజీనామా చేయాలని, గంగుల కమలాకర్, బండి సంజయ్ ఎన్నికల్లో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ప్రజాహిత యాత్రలో వంద మంది కూడా లేరన్నారు. బండి సంజయ్ మాటాలతో తన తల్లి ఏడుస్తుందనీ మనసు బాధపడుతుందను ఆవేదనతో చెబుతున్నట్లు చెప్పారు. బండి సంజయ్ తల్లి మీద రాజకీయం చేస్తున్నాడు. మీ అమ్మకు పుట్టినవా అని నన్ను అడిగిన బండి సంజయ్ ..దీనికి బండి తల్లి సమాధానం చెప్పాలన్నారు.

వేణుగోపాల్ వెంట పౌరసమాజం నిలబడాలి

అక్రమ కేసును ఎత్తివేయాలి

- జర్నలిస్టుల రౌండ్‌టేబుల్ సమావేశంలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : వీక్షణం సంపాదకులు వేణుగోపాల్ వెంట పౌరసమాజం నిలబడాలని, ఎన్ఐఏ అక్రమ కేసును ఎత్తివేయాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వీక్షణం సంపాదకులు వేణుగోపాల్‌పై ఎన్ఐఏ దాడి నేపథ్యంలో 'జర్నలిస్టులపై ఎన్ఐఏ దాడులను ఖండించండి' శీర్షికతో వీక్షణం కలెక్టివ్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. పత్రికా సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టు ఉద్యమ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఎ.నరసింహా రెడ్డి కేసు, దాడి పూర్వాపరాలను వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షులు కె.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని వాగ్దానం చేశారు. ఎన్నో తెలుగు దినపత్రికలకు సంపాదకులుగా పనిచేసిన సీనియర్ జర్నలిస్టు కె రామచంద్రమూర్తిపై దాడిని ఖండించారు. రాష్ట్ర శాంతిభద్రతల్లోకి కేంద్ర ప్రభుత్వం చొరబడడం అనుచితమని, రాష్ట్ర ప్రభుత్వం నిజంగా సమాఖ్య స్ఫూర్తిని అగౌరవిస్తే ఈ జోక్యాన్ని అడ్డుకునే చర్యలు చేపట్టాలని అన్నారు.

ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఒకప్పుడు స్వేచ్ఛగా అభిప్రాయాలు ప్రకటించే వెసులుబాటు ఉన్న ఏకైక వృత్తిగా ఉండిన జర్నలిజమని, పది సంవత్సరాలలో ఆ స్థానాన్ని పోగొట్టుకున్నదని అన్నారు. కేవలం విలేఖరిగా బాధ్యతా నిర్వహణలో ఉండిన సిద్ధిఖీ కప్పన్‌ను తప్పుడు కేసులో ఏళ్ల తరబడి జైలులో నిర్బంధించిన పరిణామాన్ని గుర్తు చేశారు. పాలకులు జర్నలిస్టుల విశ్వసనీయత పోగొట్టాలని ప్రయత్నిస్తున్నారని, దాడులు, తప్పుడు ఆరోపణలూ అందుకేనని, అటువంటి సందర్భంలో ఆ జర్నలిస్టులకు అండగా నిలవాలని అన్నారు. సీనియర్ జర్నలిస్టు కల్లూరి భాస్కరం మాట్లాడుతూ ఎవరికైనా ఇళ్లే తమ సొంత, స్వేచ్ఛాయుత స్థలంగా ఉంటుందని, వీక్షణం సంపాదకుడి ఇంటిని నాలుగు గంటలపాటు తమ అదుపులో పెట్టుకుని ఎన్ఐఏ జరిపిన వేధింపును తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొన్ని వందల మంది మీద ఇటువంటి తప్పుడు కేసులు బనాయించిందని, కొత్త ప్రభుత్వం ఆ కేసులన్నిటినీ సమీక్షించి, ఉపసంహరించుకోవాలని కోరారు.

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం నాయకులు, జనంసాక్షి దినపత్రిక సంపాదకులు ఎంఎం.రహమాన్ మాట్లాడుతూ వీక్షణం పత్రిక, దాని సంపాదకుడు ఇవాళ దేశం ముందున్న ప్రధాన ప్రమాదమైన ఫాసిజానికి వ్యతిరేకంగా నిరంతర పోరాటం చేస్తున్నారని, అందువల్లనే ఈ దాడి అని అన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ అనుమతి లేకుండా రాష్ట్రాల్లోకి సీబీఐ చొరబడకుండా శాసనసభ తీర్మానాలు చేశాయని, తెలంగాణ శాసనసభ కూడా ఎన్ఐఏ దాడుల విషయంలో అటువంటి తీర్మానం చేయాలని సూచించారు.

తెలంగాణ మీడియా అకాడమీ పూర్వ అధ్యక్షులు అల్లం నారాయణ మాట్లాడుతూ వీక్షణం సంపాదకుడిపై కేసు, దాడుల వెనుక పాలకులందరిలోనూ పెరిగిపోతున్న అసహనం, భిన్నాభిప్రాయాలను అణచివేయాలనే తత్వం ఉన్నాయన్నారు. ఇటువంటి సమయంలో భిన్నాభిప్రాయాలను పరిరక్షించుకోవాలని అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు మారుతీ సాగర్ ఈ ఘటనను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదనీ, నిరసనగా జరిగే ఏ కార్యాచరణలోనైనా తాము పాల్గొంటామని, కలకత్తాలో వచ్చేనెల జరగనున్న తమ జాతీయ సమావేశాలలో కూడా ఈ అంశం చర్చిస్తామని అన్నారు.

పౌరహక్కుల నాయకులు ప్రొ. జి హరగోపాల్ మాట్లాడుతూ దేశంలోని, రాష్ట్రంలోని అన్నీ ప్రజా సంస్థలను, వ్యవస్థలను ధ్వంసం చేసిన పాలకులు జర్నలిస్టుల భావప్రకటనా స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నారని, జర్నలిస్టుల మీద దాడి వారికి సంబంధించినది మాత్రమే కాదని, అది మొత్తం సమాజం మీద దాడి అని గుర్తించి, ప్రతి ఒక్కరూ వారికి సంఘీభావం తెలపాలని అన్నారు. వీక్షణం సంపాదకుడితో పాటు అనేక మంది మీద గత ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని, యుఎపిఎ వంటి అక్రమ చట్టాలను ఉపయోగించగూడదని, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ స్ఫూర్తికీ, సమాఖ్య స్ఫూర్తికీ వ్యతిరేకమైన సంస్థ రాష్ట్రాలలోకి చొరబడకుండా అడ్డుకోవాలని పౌరసమాజం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయాలని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

నంగునూర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : కారు బైక్‌ను ఢీకొని కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బద్దిపడగ రాంపూర్ క్రాసింగ్ శ్రీనిధి రైస్ మిల్లు సమీపంలో కారు బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఘటనలో కారు పక్కన ఉన్న కాలువలో పడిపోయింది. మృతులు బద్దిపడగ, నాగరాజుపల్లి గ్రామానికి చెందిన వారు. ఇంకా ఇద్దరికి గాయాలైనట్టు తెలుస్తోంది. నాగరాజు పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముక్కర మల్లేశం పెద్ద అన్న ముక్కెర ఐలయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు.

సొంతూర్లకు వలసజీవులు

- కేటీఆర్ కృషితో క్షేమంగా ఇండ్లకు..
- పరామర్శించిన ఎమ్మెల్యే

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : సిరిసిల్ల పరిధిలోని పెద్దూర్ లో 18 సంవత్సరాల తర్వాత దుబాయ్ జైలు నుండి క్షమాభిక్షతో నలుగురు జిల్లావాసులు ఇంటికి చేరుకున్నారు. జైలు నుంచి విముక్తి పొందిన వారిని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. అష్టకష్టాలు పడి తిరిగొచ్చిన వారిని పలకరించారు. కేటీఆర్ కృషి వల్లే తమ కుటుంబాలను కలిసే అవకాశం దక్కిందని వారంతా ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు, పిల్లలతో కేటీఆర్ మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారిని మళ్లీ వారి సొంతకాళ్ల మీద నిలబడేలా ప్రోత్సహిస్తానని మాటిచ్చారు. ఈ సందర్భంగా గల్ఫ్ బాధితుల మీద సినిమా తీయాలని కేటీఆర్‌ను బాధితుడు మల్లేశం కోరారు. అత్యధికంగా మనవాళ్లు దుబాయ్‌లో పని చేస్తున్నారని, హైదరాబాద్‌లో కూడా పెద్ద పెద్ద బిల్డింఉగలు కడుతున్నారని, మన వాళ్లు మాత్రం అక్కడ పని చేయడం లేదని, స్థానికంగా ఉపాధిని చూసుకోవాలని సూచించారు. కేరళ మాదిరిగా ఎన్ఆర్ఐ పాలసీని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతానన్నారు.

మాట తప్పని పార్టీ కాంగ్రెస్

- త్వరలోనే ఇందిరమ్మ నూతన కమిటీల ఏర్పాటు
- మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం
- హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్

హుజూరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లోనే ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని, మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ అని హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వొడితల ప్రణవ్ మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దళితబంధు లబ్దిదారులను రెచ్చగొడుతూ అనవసరపు రాద్ధాంతం చేయిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. గత ఉప ఎన్నిక సమయంలో ఓట్ల కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టారని, పథకం ప్రకటించిన తరువాత రెండు సంవత్సరాలుగా రెండో విడుత ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో దళిత బంధు డబ్బులను ఇవ్వకుండా మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో దళిత బంధు లబ్దిదారులకు డబ్బులు ఇవ్వడానికి ఎవరు అడ్డుకున్నారో, ఏం అడ్డం వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మి లబ్దిదారులెవరు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని తెలిపారు. మీ అకౌంట్లలో వేసిన డబ్బులు ఎటు పోవని, డబ్బులు వాపస్ తీసుకోవడం జరగదని, ప్రభుత్వం మారినా మీ డబ్బులు మీకే వస్తాయని తెలిపారు. హుజూరాబాద్‌లో భూ దందాల విషయంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అన్యాక్రాంతం చేసే భూ కబ్జాదారుల పట్ల ఊరుకునే ప్రసక్తి లేదని, ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. హుజురాబాద్ లో భూ దందాల విషయంలో ఇప్పటికే ఫిర్యాదు చేశామని తెలిపారు.

ఎన్నికలు సమీపిస్తున్నప్పుడే ఇక్కడున్న ఎంపీ బండి సంజయ్‌కి దేవుళ్ళు గుర్తుకు వస్తారని, దేవుళ్ళను రాజకీయాల్లోకి లాగడం సరికాదని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరుతుగా వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత రాజకీయాలు మంచివి కాదని, రాజకీయాల్లో హుందాగా ఉండాలని ప్రజల సమస్యల పై సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. హుజురాబాద్ ప్రజలకు ఎంపీగా బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని, కనీసం ఎంపీ పరిధిలో ఉన్న పనులు కూడా పూర్తి చేయించలేని స్థితిలో ఉండటం ఉన్నారని దుయ్యబ ట్టారు. రైల్వే అధికారులతో మాట్లాడి కమాలపూర్ ఉప్పల్ రైల్వే వంతెన ఎందుకు పూర్తి చేయించలేదో చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, కాంగ్రెస్ నాయ కులు కృష్ణారెడ్డి, పొనగంటి మల్లయ్య, తిప్పారపు సంపత్, సొల్లు బాబు, మ్యాకల తిరుపతి, కుడికాల శ్రీనివాస్, మిడిదొడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలకు పరిష్కారం చూపండి

- ప్రధాని చొరవ కల్పించుకోవాలి
- తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : తమ పంటలకు కనీస మద్దతు ధరపై చట్ట బద్ధత కల్పించడంతో పాటు ఇతర ప్రధాన డిమాండ్లను నేరవేర్చాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులతో ప్రధాని నరేంద్ర మోడీ నేరుగా చర్చలు జరిపి వారి డిమాండ్లకు పరిష్కారం చూపాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై చర్చలు జరపకుండా ఆందోళన చేస్తున్న అన్నదాతలపై కేంద్ర ప్రభుత్వం నియంతృత్వధోరణిని అవలంభిస్తోందనీ విమర్శించారు. రైతులను అణచివేసేందుకు హర్యానా, ఢిల్లీ సరిహద్దుల్లో కేంద్ర సర్కార్ వేలాది మంది భద్రతా దళాలను మోహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతుల సహేతుకమైన డిమాండ్లను కేంద్ర సర్కార్ పట్టించుకోకుండా ఆందోళనల్ని అణచివేయడానికి బలప్రయోగం చేస్తోందని విమర్శించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ చేపట్టిన రైతుల ఆందోళనపై భాష్పవాయు గోళాలను,జల ఫిరాంగులను ప్రయోగించడాన్ని ఖండించారు . వ్యవసాయ రంగానికి జీవితాన్ని అంకితం చేసిన ఎమ్.ఎస్. స్వామినాథన్ కు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కల్పించాలని ఆయన చేసిన సిఫార్సుల అమలుకు మాత్రం ముందుకు రావడం లేదని ఆరోపించారు.రైతుల ఉద్యమాన్ని అణిచివేసే బదులు రైతులతో ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే స్వయంగా చర్చలు జరిపి డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎంపీ బండి సంజయ్ కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి

- పోలీసుల భద్రత అక్కర్లేదు వెళ్లిపోండి
- ఆగ్రహించిన ఎంపీ బండి సంజయ్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) : బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాహిత యాత్ర మంగళవారం మూడోరోజుకు చేరుకుంది. బండి సంజీవ్ చేపట్టిన ప్రజాహిత యాత్రపై వంగర గ్రామంలోకి రాగానే కాంగ్రెస్ కార్యకర్తలు కోడిగుడ్లతో బండి సంజీవ్ కాన్వాయ్ పై కోడిగుడ్ల తో దాడి చేశారు. బిజెపి కార్యకర్తలు అప్రమత్తం కావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు పరారయ్యారు. ఈ దాడిపై బండి సంజీవ్ త్రీవ స్థాయిలో మండిపడ్డారు. శాంతియుతంగా ప్రజాహిత యాత్ర చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు రెచ్చగొడుతున్నారయ్యారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు గ్రామాలలో తిరగలేరని వారికి వారిని హెచ్చరించారు. తమ సహనాన్ని చేతగాతనంగా భావించొద్దని హెచ్చరించారు. తనపై దాడి చేస్తుంటే పోలీసులు చూస్తూ ఊరుకున్నారని మండిపడ్డారు. పోలీసుల సమక్షంలో దాడి చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దాడి చేస్తున్న వ్యక్తులను నిలువరించకపోవడమేంటని నిలదీశారు. అలాంటప్పుడు పోలీసుల భద్రత తనకు అవసరం లేదని, ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన రక్షణ తన కార్యకర్తలే చూసుకుంటారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకే కాంగ్రెస్ కార్యకర్తలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని బిజెపి శ్రేణులు ఆరోపిస్తున్నారు.

బండి సంజయ్‌పై దాడి అయిన నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. బండి సంజీవ్ పై కోడిగుడ్లు విసిరిన వ్యక్తిని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. అనంతరం ముల్కనూర్ గ్రామంలో ప్రజాహిత యాత్ర ఃలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఇవాళ అర్పించారు. ప్రజాహిత యాత్రలో కార్యక్రమంలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి,హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావుల పద్మ, మండల అధ్యక్షులు పృథ్వీరాజు,బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మాచర్ల కుమారస్వామి, నోముల బిక్షపతి,బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కొత్తకొండ వీరభద్ర స్వామికి బండి పూజలు

కొత్తకొండ గ్రామంలో యాత్ర ప్రారంభానికి ముందు బండి సంజయ్ కొత్తకొండ వీరభద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నరేంద్రమోడీని తిరిగి దేశ ప్రధానిగా గెలిపించాలని, మోడీ చేసిన అభివృద్ధిని, ఇచ్చిన గ్రామగ్రామాన, గడప హామీలను గడపకు తెలియజేస్తున్నానన్నారు. అటు దేశానికి, ఇటు రాష్ట్రానికి మోడీ చేసిన పనులను వివరిస్తూ, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా తాను చేసిన పనులను అందరికీ చెబుతూ ప్రజాహిత యాత్రను ప్రాంభించామని ఆయన పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని పివి స్వ గ్రామమైన వంగర లో బండి సంజయ్ యాత్ర కొనసాగింది ఈ భాగంగా బండి పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు కు బిజెపి ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన కనీసం సంతోషం కూడా వ్యక్తం చేయని పార్టీ కాంగ్రెస్ అని బండి సంజీవ్ ధ్యజమెత్తారు. పీవీ లాంటి గొప్ప వ్యక్తి చనిపోతే కనీసం ఢిల్లీలో అంత్యక్రియలు కూడా జరపకుండా పీవీ ఆత్మను ఆయన కుటుంబ సభ్యులను అడుగడుగునా అవమానించిన పార్టీ

కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. పీవీని కాంగ్రెస్ పార్టీ ఎందుకు అవమానించిందో ఇప్పటికీ వివరణ ఇవ్వలేదన్నారు. కెసిఆర్ అందరిని వాడుకొని వదిలేసే రకం అని బండి విమర్శలు గుప్పించారు. ఎన్నికలప్పుడే పీవీ గుర్తుకొస్తారని ఎన్నికలైపోగానే మర్చిపోతరని ఎద్దేవా చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105